www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 41 శుక్రవారం, నవంబర్ 07, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400





## జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

**గెలిచి చేసేదేమీ లేదన్నది ప్రజలకూ తెలుసు**

**గెలవడం కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకే అవసరం**

**ఓడినా గెలిచినా బిజెపికి వచ్చే నష్టం లేదు**

**హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం హోరాహోరీ పోరు సాగుతోంది. అతిరథ మహారథులంతా ప్రచారంలో దిగారు. కాంగ్రెస్ తరఫున సిఎం రేవంత్, మంత్రులు గల్లీగల్లీ ప్రచారం చేస్తున్నారు. కార్నర్ మీటింగ్‌ల్తో సవాళ్లు విసురుతున్నారు. బిఆర్ఎస్ తరఫున కెటిఆర్ ముందు వరసలో ఉన్నారు. అనేకమంది బిఆర్ఎస్ నేతలు ఉన్నా ఆయనే ముందుండి నడుపుతున్నారు. ఇక బిజెపి నుంచి ఇద్దరు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఎంపిలు తదితరులు ప్రచారంలో పాల్గొంటున్నారు. ఎవరికి వారు విమర్శలు, ప్రతి విమర్శలతో ఈ ఉప ఎన్నిక వేడెక్కింది. గెలిస్తే కాంగ్రెస్‌కు పరువు ఉంటుంది. తమ పథకాలకు ప్రజలు ఆమోదిస్తున్నారని, పాలనను మెచ్చుకుంటున్నారని చెప్పుకోవచ్చు. బిఆర్ఎస్ గెలిస్తే ప్రభుత్వంపై దుమ్మెత్తి పోసే అవకాశం మరింత పెరుగుతుంది. ఎంతమంది వచ్చినా ప్రజలు తమ వెన్నంటే ఉన్నారని చెప్పుకోవచ్చు. ఇక బిజెపి గెలిస్తే నరేంద్రమోడీ ఛరిష్మా అని ప్రచారం చేసుకుంటారు. కాంగ్రెస్, బిఆర్ఎస్‌లపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అంటారు. ఎన్నికల తరవాత ఇవే ప్రకటనలు కొంచెం అటుఇటుగా ఉంటాయి. పదేండ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ఓటరు మహాశయుడు మరిచిపోలేదు. రెండేండ్ల కాంగ్రెస్ మిగతా2లో...

## వందేమాతరానికి 150 ఏళ్లు



**ఏడాదిపాటు దేశ వ్యాప్తంగా ఉత్సవాలు**

**నేడు ఢిల్లీలో వేడుకలను ప్రారంభించనున్న ప్రధాని**

**న్యూఢిల్లీ, నవంబర్ 06:** జాతీయ గీతం 'వందేమాతరానికి' 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సాంస్కృతిక మంత్రిత్వ శాఖ ప్రత్యేక ఉత్సవాలు నిర్వహించనుంది. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి ఇప్పటికీ జాతీయ గౌరవాన్ని, మిగతా2లో...

## 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**తిరుమల, నవంబర్ 06:** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 21 తిరుమలలో శ్రీవెంకటేశ్వర స్వామివారిని దర్శించుకోనున్నారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి 20న తిరుచానూరులో పద్మావతి అమ్మవారిని దర్శించు కుని అనంతరం తిరుమలకు చేరుకుంటారు. ఆలయ సంప్రదాయం ప్రకారం నవంబరు 21న రాష్ట్రపతి ముందుగా శ్రీ వరాహస్వామి మిగతా2లో...

## కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

**ఓడించడానికి జూబ్లీహిల్స్ ఎన్నికను ఒక అవకాశంగా వారు భావిస్తున్నారు**

**ఓటమి భయంతోనే రేవంత్ కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీలో ప్రచారం**

**కాంగ్రెస్ నేతలు ఎన్టీఆర్ విగ్రహాలను పెడితే ఆయన ఆత్మ క్షోభిస్తుంది**

**హోంశాఖకు కాదు.. రేవంత్‌రెడ్డికి సహాయ మంత్రిగా బండి సంజయ్**

**ఓ టీవీ చానల్‌తో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్,నవంబర్6:** వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలుచేస్తామని అధికారంలోకి వచ్చి విస్మరించిన కాంగ్రెస్ సర్కారుపై తెలంగాణ ప్రజలు తీవ్ర కోపంతో ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు చెప్పారు. జూబ్లీహిల్స్ మిగతా2లో...

## బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

- ప్రశాంతంగా ముగిసిన పోలింగ్
- డిప్యూటీ సిఎం సిన్హా కారుపై దాడి



**పాట్నా,నవంబర్ 06:** దేశమంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూసిన బీహార్ ఎన్నికల్లో తొలి విడత పోలింగ్ పూర్తయింది. సాయంత్రం 5 గంటల సమయం వరకు 60.13 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. బీహార్ రాష్ట్రంలోని మొత్తం 243 అసెంబ్లీ స్థానాలకు గానూ ఈ రోజు తొలిదశ పోలింగ్‌లో మిగతా2లో...



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**మూడ్రోజుల పాటు మందు బంద్**

**హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్‌లో మూడు రోజుల పాటు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. నవంబర్ 9 సాయంత్రం 6 గంటల నుంచి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు, బార్లు మిగతా2లో...

## గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

- **మీకు పదివేల లోపే ఓట్లు రాలుతాయి**
- **కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం సవాల్**



**హైదరాబాద్,నవంబర్6:** కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ మరోసారి సవాల్ విసిరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ తరఫున పోటీ చేసిన అభ్యర్థికి 25 వేల ఓట్లు వచ్చాయని, ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో 25 వేలకు ఒక్క ఓటు తగ్గకుండా తీసుకువస్తే.. మీరేం చెబితే అందుకు తాను సిద్ధం అని చెప్పారు. 25 వేల ఓట్లు బీజేపీ అభ్యర్థికి రాకపోతే.. తాను చెప్పింది చేయడానికి కిషన్ రెడ్డి సిద్ధమా? అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పదివేల లోపే బీజేపీకి ఓట్లు వస్తాయని పొన్నం ప్రభాకర్ జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా యూసఫ్ గూడలో ప్రచారంలో హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మిగతా2లో...

## జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

**ఇందులో గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాత్రా ఉంది**

**ప్రచారంలో గత హామీలపై స్పష్టత ఇవ్వని కాంగ్రెస్**

**సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదే**

**ముస్లింలు కాంగ్రెస్‌కు ఇజ్జత్ అయితే..మరి హిందువులో**

**మీట్‌ద ప్రెస్ కార్యక్రమంలో కిషన్ రెడ్డి**



**హైదరాబాద్,నవంబర్6:** గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో లేదని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. ఉప ఎన్నిక అంశంలో ఇంకా సర్వేలలో స్పష్టత లేదని చెప్పారు. సోమాజీగూడలోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్' కార్యక్రమంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో భారత రాష్ట్రసమితికి మూడో స్థానం వచ్చిందన్న ఆయన.. ఓటర్లలో ఏ పార్టీకి ఓటు వేయాలో ఇంకా స్పష్టత లేదని చెప్పారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారం లో 6 గ్యారంటీలను గానీ, 400 పైచిలుకు హామీల గురించి గానీ ఎక్కడా ప్రస్తావించడం లేదని, వ్యక్తిగత విమర్శలు చేయడంపైనే దృష్టి పెడుతోందని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామస్థాయిలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని ఆయన వ్యాఖ్యానించారు. ఏ పార్టీకి ఓటు వేయాలనే దానిపై ఓటర్లు ఇంకా నిర్ణయానికి రాలేదని.. అందుకే సర్వేల్లో కూడా స్పష్టత లేదని కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుకు గతంలో పాలించిన బిఆర్ఎస్ కూడా బాధ్యత వహించాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మిగతా2లో...

## మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**- ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో 11.12 కోట్ల ఆస్తులు అటాచ్**


2లో

# బీహార్ తొలి విడతలో 60.13శాతం పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

భాగంగా 121 స్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. మిగిలిన అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 11వ తేదీన ఎన్నికలు జరుగుతాయి. నవంబర్ 14వ తేదీన కౌంటింగ్ ఉంటుంది. మొత్తం 121 నియోజకవర్గాల్లో పోలింగ్ దాదాపు ప్రశాంతంగానే జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో మాత్రం కాస్త ఆందోళన నెలకొంది. బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు . విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు.బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్ హింసాత్మకంగా మారింది. గురువారం ఉదయం 7 గంటలకు తొలి దశ పోలింగ్ ప్రారంభమైంది. పోలింగ్ సమయంలో బీహార్ డిప్యూటీ సీఎం, లఖిసరాయ్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి విజయ్ కుమార్ సిన్హా కారుపై దాడి జరిగింది. లఖిసరాయ్ నియోజకవర్గంలో ఈ ఘటన చోటుచేసుకుంది. తన కాన్వాయ్‌పై ఆర్జేడీ కార్యకర్తలు దాడి చేశారని, ఆ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రంలో మళ్లీ ఆటవిక పాలన తప్పదని విజయ్ కుమార్ సిన్హా హెచ్చరించారు. లఖిసరాయ్ నియోజకవర్గంలోని పోలింగ్ కేంద్రాలను విజయ్ కుమార్ సందర్శిస్తున్న సమయంలో ఆయన కారును కొందరు వ్యక్తులు అడ్డుకునే యత్నం చేశారు. విజయ్ కుమార్ వాహనంపై చెప్పులు, పేడ విసరడంతో పాటు, ముర్దాబాద్ అంటూ నినాదాలు చేశారు. విజయ్ కుమార్ సిన్హా వాహనం ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారు. ఇందుకు సంబంధించి వీడియో వైరల్‌గా మారింది. తన నియోజకవర్గంలో ఓ పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునేందుకు ఆర్జేడీ కార్యకర్తలు ప్రయత్నించారని, దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం చర్యలు తీసుకోలేదని విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం పోలీసులు, భద్రతా సిబ్బంది వెంటనే స్పందించి జనసమూహాన్ని వెనక్కి నెట్టి, విజయ్ కుమార్ సిన్హా కాన్వాయ్‌ను సురక్షితంగా అక్కడి నుంచి పంపించారు. ఈ ఘటనపై ఎలక్షన్ కమిషన్ స్పందించింది. ఈ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని బీహార్ రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్టు ఈసీ తెలిపింది.

# జూబ్లీహిల్స్‌లో ఎవరి ధీమా వారిది

(మొదటి పేజీ తరువాయి)

పాలనలో జరిగిన దురాగాతాలను కూడా గమనిస్తూనే ఉన్నాడు. ఇక, సమయం వచ్చింది. రేవంత్ బుల్డోజర్ పాలనకు తమ సిరా చుక్కతో బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లను బిఆర్ఎస్ కోరుతోంది. మరో నాలుగు రోజుల్లో జరుగనున్న ఉప ఎన్నికలో హస్తం పార్టీ 30వేల ఓట్ల మెజార్టీతో గెలుస్తుందని సిఎం రేవంత్ ప్రచారం చేసుకుంటున్నారు. బీఆర్ఎస్ పార్టీకి కంచుకోటలా పిలిచే జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ హ్యాట్రిక్ విజయాలు సాధించారు. దురదృష్టవశాత్తు ఆయన అనారోగ్యంతో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో హైదరాబాద్‌లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఆసక్తి రేకెత్తిస్తున్నది. ఇక మైనార్టీలు ఎక్కువగా ఉన్న జూబ్లీహిల్స్‌లో ఆ వర్గం ఓటర్లను ఆకట్టుకోవడానికి అజారుద్దీన్‌కుఅ త్యవసరంగా మంత్రి పదవి కట్టబెట్టారు. దీంతో వారి మద్దతు కొంత కాంగ్రెస్ సాధించిందనే చెప్పాలి. ఎంఐఎం కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వడం కలిసివచ్చే అంశం. ఓటర్లు ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ఓటేసే అవకాశాలు ఉన్నాయని బిజెపి, బిఆర్ఎస్ ఆశగా ఉన్నాయి. ఇదే సందర్భంలో బిఆర్ఎస్ సొంత సర్వేలతో హడలెత్తించే ప్రయత్నంలో ఉంది. ప్రతి సర్వేలోనూ కారు దూసుకుపోయినట్టు ఉందని చెబుతోంది. . జూబ్లీహిల్స్ ఓటర్లలో 48 శాతం మంది కేసీఆర్ పార్టీకి మద్దతు ప్రకటించగా.. కాంగ్రెస్‌కు 42శాతం, బీజేపీకి 9శాతం మంది ఓటేస్తారని ముందే చెప్పుకుంటున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురనున్నట్టు సర్వే తేల్చిందని ప్రచారం చేసుకుంటున్నారు. రేవంత్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా?, కేసీఆర్ పాలనలో పరిపాలన, సంక్షేమం, అభివృద్ధి బాగుందా? అనే ప్రశ్న ఇప్పుడు ఇక్కడ ఉత్పన్నం కానేకాదు. ఎందుకంటే ఇక్కడ ప్రభుత్వ అజమాయి షీయే ఉంటుంది. అధికారంలో ఉన్న పార్టీకి మాత్రమే ఉప ఎన్నికల్లో అనుకూలత ఉంటుంది. కాబట్టి కొంత అటుఇటుగా మాత్రమే మెజార్టీ ఉన్నా గెలుపు అవకాశాలు ఎక్కువగా అధికార పార్టీకి ఉంటుంది. ఇకపోతే ఇక్కడ ఎవరు గెలిచినా ప్రజలకు ఒరిగేదేమీ లేదు. ఇది ప్రజలకు కూడా బాగా తెలుసు.

# జూబ్లీహిల్స్ అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ నెరవేర్చలేదని, గ్యారెంటీలపై కాంగ్రెస్ స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యంలో మెజార్టీ వాటా కేంద్రానిదేనని కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. దీనికి సంబంధించి ఒక పోస్ట్ ను కూడా కిషన్ రెడ్డి తన సోషల్ మీడియా అకౌంట్లో పెట్టారు. 'ముస్లింలు కాంగ్రెస్ పార్టీకి 'ఇజ్జత్' అంటావు, మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డి? మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో హిందువులకు గౌరవం లేదా? ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కానీ, బంజారాహిల్స్‌లో పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు స్థలం ఇవ్వడం ఎందుకు కుదరలేదు. హిందువులపై దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్‌ను భుజాన ఎక్కించుకోని తిరుగుతావో తిరుగు. ప్రజలే నీకు గట్టి బుద్ధి చెబుతారని అంటూ కిషన్ రెడ్డి విమర్శలు గుప్పించారు. ఓటు వేయక పోతే సన్న బియ్యం, ఫ్రీ బస్ ఆగిపోతుంది అని సీఎం అన్నారు.. సన్నబియ్యం లో కేంద్ర ప్రభుత్వానిదే సింహభాగం.. ఏ విధంగా సీఎం ఆపుతారో చెప్పాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. సకల సమస్యలకు పరిష్కారం ఫ్రీ బస్సు అనే విధంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వచ్చిన నిధులను, వచ్చిన సంస్థల వివరాలు కిషన్‌రెడ్డి వివరించారు. వచ్చే ఏడాది మొదటి త్రైమాసికంలో బీబీనగర్ ఎయిమ్స్ భవనాలు ప్రధానమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతాయని వెల్లడించారు. 2 వందల బస్తీ దవాఖానలు కేంద్రం సహకారంతో నడుస్తున్నాయి. కేసీఆర్ పేరు మార్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి 101 అభివృద్ధి కార్యక్రమాలు హైద్రాబాద్ పరిధిలో జరుగుతున్నాయన్నారు. రేవంత్ రెడ్డి స్థాయికు దిగజారి నేను అడ్డుకుంటున్నాను అని మాట్లాడుతున్నారు. మెట్రో గురుంచి కూడా మాట్లాడుతున్నారు.. ఎల్ అండ్ టి మేము చేయలేము అంటుంది? ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవాలి? కొత్త డిపిఆర్ కేంద్రానికి ఇవ్వాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. 'తెలంగాణ బిడ్డగా నా నియోజక వర్గం అభివృద్ధి కోరుకుంటా.. బాధ్యత రహితంగా మాట్లాడుతున్నారు రేవంత్ రెడ్డి.. తెలంగాణ కోసం మా కేంద్ర నాయకత్వాన్ని ఒప్పించాను.. వివిధ అంశాల పై కేసీఆర్‌కు 40 లెటర్లు రాశాను.. స్పందించలేదు.. అలాంటి వాళ్లు కూడా విమర్శలు చేస్తున్నారని కిషన్ రెడ్డి అన్నారు.. హైద్రాబాద్ లో డిఫెన్స్ మీద లక్ష 40 వేల కోట్లు ఖర్చు పెట్టింది కేంద్రం.. అని వెల్లడించారు. పత్తి రైతులు ఆందోళన చెందొద్దు? మార్చి వరకు పత్తి కొంటాం.. కాంగ్రెస్ పార్టీ వి కూడా చాలా సార్లు డిపాజిట్ రాలేదు.. జూబ్లీహిల్స్ నాకు తెలుసు? అక్కడి ప్రజలు ఓటు వేసేది.. కౌంటింగ్ రోజు తెలుస్తుంది ఎవరికి ఎన్ని ఓట్లు వస్తాయి.. రేవంత్ రెడ్డి మాటలను సిరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు.. ఆయన మాట్లాడుతూ పోతుంటారు మనం వింటూ పోవాలి.. కాళేశ్వరం మొత్తం ప్రాజెక్ట్ మీద సిబిఐ దర్యాప్తు జరపాలి అని మేము అడుగుతున్నాం.. హై కోర్టులో కేసు నడుస్తుంది.. నేను కూడా ఢిల్లితో మాట్లాడతా.. ఢిల్లి స్థాయిలో ఒప్పందం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు జరిగింది. రేవంత్‌ను సీఎంగా కొనసాగించాలని రాహుల్‌కు ఇష్టం లేదని కేటీఆర్ అంటున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# గతంలో వచ్చిన 25వేల ఓట్లు తెచ్చుకోగలరా..?

(మొదటి పేజీ తరువాయి)

'మా అభ్యర్థి యువకుడు, స్థానికుడు, ఉత్సాహవంతుడు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి అవకాశం ఉంటుందని ప్రజలు విశ్వసిస్తున్నారు. గతంలో అధికారంలో ఉండి కూడా అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు మావైపు ఉన్నారు. మేము అధికారంలోకి వచ్చి అందించిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ తరఫున సానుకూలంగా ఉన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలు ఏ విధంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకొని అభివృద్ధి చేయించు కుంటున్నారో.. ఇక్కడి ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీని గెలిపించి అభివృద్ధి చేయించుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. బీఆర్ఎస్ పెన్షన్లు ఇచ్చిన నిధులను కూడా లెక్క చెబితే.. అది అభివృద్ధి అవుతుందా?. అభివృద్ధి చేయడం అంటే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా డెవలప్ చేయడం. ఈ రెండు నెలల్లోనే ఇన్ఫ్రాస్ట్రక్చర్ పరంగా 2500 కోట్ల అభివృద్ధి పనులను చేశామని అన్నారు. 'దివంగత మాజీ ఎమ్మెల్యే గోపీనాథ్ తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేదు. ఇక మా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఇక్కడ సమస్యలను రిప్రెంటేషన్ చేయడంలో విఫలమయ్యాడు. భవిష్యత్తులో జూబ్లీహిల్స్ సంబంధించిన ప్రతి ఒక్క సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్, కిషన్ రెడ్డికి సహకరించింది. అందుకే ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గురుదక్షిణగా బీజేపీ అభ్యర్థిని బీఆర్ఎస్కు తాకట్టు పెట్టాడు. మీ ప్రచారం సరళి చూసిన ప్రజలు మీ సొంత ఎమ్మెల్యే రాజాసింగ్ బీఆర్ఎస్ పార్టీకి లొంగిపోయారని అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీలో మీ ఓటు ఎటు వేసిన సరే అనే ప్రవర్తన కనిపిస్తుందని ప్రజలే అంటున్నారు. మీరు కేంద్ర మంత్రిగా ఉన్నారు.. పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్నారు. ఈ శాసనసభ నియోజకవర్గంలో కూడా మీ పార్లమెంట్ పరిధిలోకే వస్తది. మరి నా చాలెంజ్ కు కిషన్ రెడ్డి సిద్ధమా?. ప్రజల స్పందన చూస్తే కచ్చితంగా మెజారిటీతోనే జూబ్లీహిల్స్ గెలవబోతున్నాం' అని మంత్రి పొన్నం ధీమా వ్యక్తం చేశారు.

# డిస్పీలకు శిక్షణ కార్యక్రమం

**• ప్రారంభించిన డిజిపి శివధర్ రెడ్డి**

**హైదరాబాద్,నవంబర్ 6:** గ్రూప్ 1లో ఎంపికైన 115 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. గురువారం ఉదయం డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. టీజీపీఏకు చేరుకున్న డీజీపీకి టీజీపీఏ డైరెక్టర్ అభిలాష బిస్త్ గౌరవ వందనంతో స్వాగతం పలికారు. రాజేంద్రనగర్‌లోని టీజీపీఏలో ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)లకు ట్రైనింగ్ ఇవ్వనున్నారు. డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ.. 115 మందితో ఇదే అతిపెద్ద డీఎస్పీ బ్యాచ్ అని అన్నారు.ఈ 10 నెలలు చాలా కష్టంగా ఉంటుందని.. అన్నింటినీ ఎదుర్కొని సమర్థవంతంగా నిలుస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పోలీస్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ప్రజల హృదయాలు గెలవగలగాలని నిర్దేశించారు. కొత్తగా రిక్రెట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకం గా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు.




# వందేమాతరానికి 150 ఏళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ఐక్యతను పెంపొందిస్తున్న వందేమాతర గీతం 150 సంవత్సరాల వేడుకలు నవంబర్ 7 నుంచి వచ్చే ఏడాది నవంబర్ 7 వరకు ఏడాది పొడవునా దేశవ్యాప్తంగా జరగనున్నాయి. శుక్రవారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో ప్రారంభోత్సవ వేడుకలు జరగనున్నాయి. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన జాతీయ గేయం 'వందేమాతరం' 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. 1875 నవంబర్ 7వ తేదీన అక్షయ నవమి పర్వదినం సందర్భంగా దీనిని రచించినట్లు చెబుతారు. ఆయన నవల 'ఆనందమఠ్'లో మొదటగా ఈ గేయం వెలుగు చూసింది. ఈ నవల అప్పట్లో 'బంగదర్శన్' అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలువడింది. ఆ తర్వాత 1882లో ఒక ప్రత్యేక పుస్తకంగా వచ్చింది. భారత్ భారీ సామాజిక, సాంస్కృతిక, రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలమది. జాతీయ గుర్తింపు భావన, వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న ఆ కాలంలో వందేమాతరం.. మాతృభూమిని బలం, శ్రేయస్సు, దైవత్వానికి ప్రతీకగా మార్చింది. జాతీయ సమైక్యత, ఆత్మగౌరవాన్ని పెంపొందించింది. తర్వాత కొద్ది కాలంలో ఇది దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారింది. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్.. వందేమాతరం స్వాతంత్ర్య పోరాటంలో చారిత్రక పాత్ర పోషించిందని ప్రకటిస్తూ, జాతీయ గీతం జనగణమనతో సమానంగా వందేమాతరానికి గౌరవం ఇచ్చారు.

# 21న తిరుమలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

(మొదటి పేజీ తరువాయి)

ఆలయాన్ని, తరువాత శ్రీవెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని దర్శించుకోనున్నారు. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై గురువారం తిరుమలలోని పద్మావతి విశ్రాంతి భవనం సమావేశ మందిరంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయనతో పాటు సీవీఎస్వో మురళీకృష్ణ, ఇతర విభాగాధిపతులు పాల్గొన్నారు.

# మాజీ క్రికెటర్ల ఆస్తులపై ఇడి సోదాలు

**• ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల కేసులో11.12 కోట్ల ఆస్తులు అటాచ్**

**న్యూఢిల్లీ,నవంబర్ 06:** టీమ్ఇండియా మాజీ క్రికెటర్లు సురేశ్ రైనా, శిఖర్ ధావన్ ఆస్తులపై ఎన్ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేపట్టింది. వీరిద్దరూ అక్రమంగా 1లీబెట్ అనే ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ ను ఆమోదించారనే ఆరోపణల నేపథ్యంలో.. సంబంధిత మనీలాండరింగ్ దర్యాప్తులో భాగంగా జరిపిన సోదాల్లో రూ.11.14కోట్ల విలువైన ఆస్తులను ఈడీ తాత్కాలికంగా జప్తుచేసింది. ఈడీ జప్తు చేసిన ఆస్తుల్లో భారత మాజీ ఓపెనర్ శిఖర్ ధావన్ కు సంబంధించి రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్థులు ఉండగా, మాజీ స్టార్ బ్యాట్స్‌మెన్ సురేశ్ రైనాకు చెందిన రూ.6.64 కోట్ల విలువైన మ్యూచ్‌వల్ ఫండ్స్ పెట్టుబడులు ఉన్నట్టు సమాచారం. వీరిరువురూ 1లీబెట్, దాని అనుబంధ బ్రాండ్‌లతో ప్రత్యక్షంగా/పరోక్షంగా సంబంధమున్న విదేశీ సంస్థలతో ఉద్దేశపూర్వకంగా ఎండార్స్‌మెంట్ ఒప్పందం కుదుర్చుకున్నట్టు సంబంధిత అధికారులు ఆరోపించారు. ఈ ప్రమోషనల్ ఒప్పందాలే భారతీయ వినియోగదారులలో అక్రమ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్ విస్తరణకు సాయపడి ఉండొచ్చని, ఫలితంగానే ఈడీ అధికారులు దర్యాప్తు చేపట్టినట్టు తెలుస్తోంది. అయితే.. ఈ ఘటనపై ఇప్పటివరకూ రైనా, ధావన్‌లెవరూ స్పందించలేదు.రైనా, ధావన్‌లతో పాటు మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఉతప్ప, నటులు సోనూసూద్, ఊర్వశి రౌతేలా, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమి చక్రవర్తి , బెంగాలీ నటుడు అంకుష్ హజ్రా వంటి పలువురు ప్రముఖులనూ ఈడీ ప్రశ్నించింది. బెట్టింగ్ ఎలాట్‌ఫామ్ దాని అనుబంధ సంస్థలతో వీరికి సంబంధమున్నట్టు వస్తున్న వార్తల నేపథ్యంలో వీరిని విచారించినట్టు తెలుస్తోంది. ఇక్కడి చట్టాల ఉల్లంఘనలకు పాల్పడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈడీ దర్యాప్తులు చేపట్టింది. భారతదేశంలో బెట్టింగ్ వంటి వాటిపై నిషేధం ఉన్నప్పటికీ ఈ ప్లాట్‌ఫామ్ మాత్రం ఆన్‌లైన్ ప్రమోషన్లు, ప్రముఖుల ఆమోదంతో యువతను ఆకర్షిస్తోందని సమాచారం.

# కాంగ్రెస్ పాపాలపై ప్రజల్లో కోపం!.. కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉప ఎన్నికలను తమకు వచ్చిన గొప్ప అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. అందుకే ఓటమి భయంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, 14 మంది మం త్రులు కాలికి బలపం కట్టుకొని గల్లీగల్లీ తిరుగుతున్నారని విమర్శించారు. ఒక ఉప ఎన్నిక కోసం కుల సంఘాలతో మీటింగ్‌లు పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో చెప్పడానికి ఇదే నిదర్శనమని అన్నారు. హైదరాబాద్‌లో గురువారం ఓ టీవీ చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో కేటీఆర్ పలు విషయాలను వెల్లడించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

మూసివేయనున్నారు. అలాగే ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు నవంబర్ 14న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు, అవసరమైతే రిపోల్ రోజు కూడా వైన్ షాప్స్ బంద్ కానున్నాయి. ఈ మేరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ ఎక్సైజ్ చట్టం 1968లోని సెక్షన్ 20 ప్రకారం అవినాష్ మోహంతీ ఆదేశాలు జారీ చేశారు. ఉత్తర్వుల ప్రకారం.. సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రాంతాల్లో ఉన్న అన్ని వైన్ షాపులు, టాడీ దుకాణాలు సహా రెస్టారెంట్లకు అనుబంధంగా ఉన్న బార్లు, స్టార్ హోటల్స్, రిజిస్టర్డ్ క్లబ్‌లలోని బార్లు మూసివేయనున్నారు. ఈ ఆదేశాలు 9 సాయంత్రం 6 గంటల నుండి నవంబర్ 11 సాయంత్రం 6 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఎన్నికల ఓట్ల లెక్కింపు రోజు, అవసరమైతే రిపోల్ రోజు కూడా ఆంక్షలు కొనసాగుతాయి. ఈ ఆదేశాలు ప్రజాప్రతినిధుల చట్టం 1951 లోని సెక్షన్ 135-ప్రకారం జారీ చేయబడ్డాయని కమిషనర్ అవినాష్ మోహంతీ తెలిపారు.

# సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు

**హైదరాబాద్,నవంబర్ 6:** హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. పలు ఫిర్యాదులు రావడంతో ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. ఎపిలో ఇప్పటికే పెద్ద ఎత్తున సోదాలు సాగాయి. ఈ క్రమంలో నగరంలోని మూసాపేట్, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో డాక్యుమెంట్స్ రైటర్స్ లేనిదే రిజిస్ట్రేషన్ పక్రియ జరగట్లదవే వరుస ఫిర్యాదుల నేపథ్యంలోనే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తనీఖీలు నిర్వహించినట్టు తెలిపారు హైదరాబాద్ ఏసిబి డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి.. ప్రజల నుంచి వచ్చిన కంప్లైంట్ లకు బలం చేకూరే విధంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తనీఖీలు చేసే సమయంలో 15మందికి పైగా డాక్యుమెంట్ రైటర్స్ ఆఫీస్ లోనే స్లాట్ బుకింగ్ కన్నా పదుల లంఖ్యలో ఎక్కువ డాక్యుమెంట్స్ తో ఉండడంపై అధికారులు దృష్టి పెట్టారు.


# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (పీపుల్స్ న్యూస్):**గురువారం వెంకటాపూర్ మండలములోని లక్ష్మీదేవిపేట గ్రామము నందు గల ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా నడుపుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు నాణ్యత ప్రమాణాల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని, దళారులు తెచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయవద్దని, ఎప్పటికప్పుడు ట్యాబ్ నందు రైతుల వివరాలు నమోదు చేసి మద్దతు ధర మరియు బోనస్ ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాప్యం చేసినచో తక్షణమే చర్య తీసుకోకపోవడం జరుగుతోందని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ పౌరసరఫరాలు బి.రాంపతి, తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# బుగులోని వెంకన్నను దర్శించుకున్న ఉమ్మడి జిల్లా మాజీ చైర్మన్ సాంబారి



**రేగొండ,నవంబర్6( పీపుల్స్ న్యూస్):**రేగొండ మండలం లోని తిరుమలగిరి శివారు ఎత్తైన గుట్టల్లో వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ని ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ సాంబారి సమ్మరావు స్వామివారిని దర్శించుకున్నారు. రెండు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ఉత్సవాల సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ సమ్మారావు తమ కుమారులు బిఆర్ఎస్ నాయకులు సాంబారి సాయికుమార్, సాయి కిరణ్ లతో కలిసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. తిరుమలగిరి శివారులో వెలసిన కలియుగ ప్రత్యేక దైవం బుగులోని వెంకన్న ను ఈ ప్రాంత వాసులు కాకుండా ఇతర జిల్లాల నుంచి అనేకమంది భక్తులు భక్తిశ్రద్ధలతో వచ్చి దర్శించుకోవడం ఆ కలియుగ తిరుపతి వెంకన్న స్వామిని దర్శించు కున్న భాగ్యం దక్కుతుందని సమ్మరావు సంతోషం వ్యక్తం చేశారు. వెంకన్న ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ఆ దేవుని స్వామిని కోరుకున్నట్లు మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీ చైర్మన్ ను జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి, ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్ ఘనంగా శాలువాతో సన్మానించారు. పూజారి కురుమాచలం వెంకటేశ్వర్లు సాంబారి కుటుంబ సభ్యులకు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతర మాజీ చైర్మన్ రొంటల వెంకటస్వామి,మాజీఎంపీటీసీ,సుంకరిశ్రీధర్, తిరుపతి తదితరులున్నారు.

# బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒకరి బాధ్యత

**ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి.**



**రేగొండ,నవంబర్ 6(పీపుల్స్ న్యూస్):** సమాజంలో జరుగుతున్న బాల్యవివాహాలను అరికట్టేందుకు బాల్యవివాహాల నిర్మూలన కోసం ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి పేర్కొన్నారు." బేటీ బచావో- బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా రేగొండ మండల కేంద్రంలోని కేజీబీవి గురుకుల పాఠశాల, రంగయ్య పల్లె జడ్పిఎస్ఎస్ పాఠశాలలో గురువారం జిల్లా సంక్షేమ అధికారి మల్లీశ్వరి ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. రేగొండ మండలం లోని కేజీబీవి రేగొండ, రంగయ్యపల్లి జెడ్ పి ఎస్ హెచ్ పాఠశాలలో డి హెచ్ డబ్ల్యు,డిసిపియూ, సిహెచ్ఎల్,సఖి సమన్వయంతో బాల్యవివాహాల నిర్మూలన గురించి విద్యార్థిని విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాల్యవివాహాలు,బాల కార్మికులు, బేటీ బచావో బేటీ పడావో, ఆడపిల్లల చదువు,రక్షణ,బాలల హక్కులు, సోషల్ మీడియా ప్రతికూలత, మహిళల సమస్యలపై విపులంగా అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్యారాణి, కేజీబీవీ ఎస్ ఓ మనోరమ, రంగయ్య పల్లె పాఠశాల హెచ్ఎం రవీందర్, డి హెచ్ ఇ డబ్ల్యు మమతా, డి సి పి సి సోషల్ కుమార్, చైల్డ్ హెల్ప్ లైన్ కళావతి, రాంచరణ్,సఖి మాధవి, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు బాల, బాలికలు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల పట్ల, డిజిటల్ అరెస్ట్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**గుర్తుతెలియని అనుమానిత వ్యక్తుల నుండి బెదిరింపు కాల్స్ వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించండి**

**ములుగు జిల్లా ఎస్పీ డా.శబరీష్.పి., ఐపిఎస్**



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( పీపుల్స్ న్యూస్):**సైబర్ మోసగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్.శబరిష్.పి ఐపిఎస్ ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ ప్రకటన సందర్భంగా జిల్లా ఎస్పీ ఇటీవల జరిగిన ఒక ఉదంతాన్ని ప్రస్తావిస్తూ ములుగు జిల్లాలోని ఒక మెడికల్ షాప్ యజమానికి సైబర్ మోసగాళ్లు కాల్ చేసి తమని తాము డ్రగ్ ఇన్స్పెక్టర్ గా పరిచయం చేసుకొని అట్టి మెడికల్ షాపులో అవకతవకలు ఉన్నట్లు గుర్తించామని సదరు మెడికల్ షాప్ యజమానిని బెదిరించినట్లు తమ దృష్టికి వచ్చిందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వ్యాపార సముదాయాలు, ప్రైవేట్ ఆస్పత్రులు, మెడికల్ షాపులు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థలు ఎవరైనా సరే గుర్తుతెలియని అనుమానిత వ్యక్తుల నుండి ఎటువంటి బెదిరింపు కాల్ వచ్చినా భయభ్రాంతులకు గురి కావొద్దని, మోసపోకూడదని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు

# రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ ను కలిసిన ములుగు జర్నలిస్టులు



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ రాష్ట్ర అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని హైదరాబాదులో గురువారం ములుగు జర్నలిస్టులు, ఐ. జె. యూ ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ హమ్మద్, ఉపాధ్యక్షులు బేతి సతీష్ యాదవ్, కార్యదర్శి చిదిరాల వాసు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు ములుగు జిల్లా జర్నలిస్టుల స్థితిగతులు, పరిస్థితులను ప్రెస్ అకాడమీ చైర్మన్ కు వివరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లాలోని పొద్దుటూరులో గల ప్రగతి రిసార్ట్ లో జరిగిన తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐ. జె. యూ) రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో వారు పాల్గొని ములుగు జిల్లాలో ఐజేయూ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలను వారు ఈ సమావేశంలో వివరించారు. అదేవిధంగా ఐ జే యూ ఆధ్వర్యంలో ములుగు జిల్లాలో చేపట్టిన సభ్యత నమోదు పుస్తకాలను రాష్ట్రస్థాయి బాధ్యులకు ఈ సమావేశంలో అందించడం జరిగింది. రాష్ట్రంలోనే మొట్టమొదటిగా సభ్యత్వాలు పూర్తి చేసినందుకు గాను రాష్ట్ర నాయకత్వం ములుగు జిల్లా ఐ జే యూ నాయకులను అభినందించారు. అంతేకాకుండా ములుగు జిల్లా ఐ జే యూ నాయకులు షఫీ,సతీష్,వాసు లు ఇటీవల హైదరాబాద్ ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా గెలుపొందిన రాజేష్ యాదవ్ ను సైతం కలిసి శుభాకాంక్షలు తెలియడంతో పాటు శాలువాలతో సన్మానించి అభినందించారు. అదేవిధంగా ఐ జే యూ జాతీయ నాయకులు,సీనియర్ జర్నలిస్టు దేవులపల్లి అమర్ ని సైతం మర్యాదపూర్వకంగా కలిశారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమైన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం సాయంత్రం వరకు కొనసాగింది.

# జిల్లాలో చేపల ఉత్పత్తి పెంపుతో పాటు మత్స్యకారుల ఆర్థిక స్థితి మెరుగుపరచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**






**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 (పీపుల్స్ న్యూస్)** :గురువారం గురువారం వెంకటపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామము లోని మారేడుగొండ చెరువులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ %ఎ% స్పెషల్ ఆఫీసర్ హనుమంతరావు, జిల్లా మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడు సాదు రఘు, జిల్లా మత్స్య శాఖ అధికారి టి.సల్మాన్ రాజు, లక్ష్మీదేవిపేట సొసైటీ అధ్యక్షుడు సాదు శంకర్ లతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-2026 సం నకు (478) సీజనల్ చెరువులు,(02) రిజర్వాయర్ లు (08) పెరినియల్ చెరువులలో 1,57,55,224 లక్షలచేప పిల్లల విడుదల/పంపిణీ కొరకు అన్నిఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. చేప పిల్లల పంపిణీ ద్వారా చేపల ఉత్పత్తి మరియు దిగుబడులు పెరగడం, మత్స్యకారుల ఆదాయం గణనీయంగా పెరగడం, దళారుల ప్రమేయం తగ్గడం, మత్స్య కారులు స్వేచ్ఛగా అమ్ముకోవడం వలన గ్రామీణ ప్రాంతాలలోని వినియోగదారులకు తాజా చేపలు అందుబాటు ధరలకు దొరకడం, ఇతర ప్రాంతాలకు ఎగుమతులు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఫిషరీస్ టెక్నికల్ ఆఫీసర్ పి.రమేష్, ఎఫ్.ఎ.ఎస్. హానిక, ప్రజా ప్రతినిధులు, మత్స్య కారులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించడం కూడా ముఖ్యమే

**అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ**

**జాకారంలో ప్రారంభమైన జోనల్ లెవెల్ క్రీడలు**





**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( పీపుల్స్ న్యూస్):** చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ అన్నారు. ములుగు జిల్లాలోని జాకారం గురుకులంలో పదకొండవ జోనల్ మీట్స్ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి , గ్రంథాలయ చైర్మన్ భానోతు రవిచందర్ , క్రికెట్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, మంత్రి సీతక్క తనయుడు సూర్య, ములుగు జిల్లా విద్యాధికారి సిద్ధార్థ రెడ్డి ములుగు ఎంపిడిఓ సందీప్ భూపాల్ పల్లి జిల్లా డిసిఓ బిక్షపతి వివిధ పాఠశాల కళాశాల ప్రధాన ఆచార్యులు హాజరయ్యారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మహేందర్ జి మాట్లాడుతూ విద్యార్థులు మానసిక వికాసానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయని అందరూ క్రమశిక్షణతో పెంపొందించడానికి ఆటలు ఎంత ఉపయోగపడతాయని అన్నారు. దనసరి సూర్యం మాట్లాడుతూ ఆటల పోటీలు అనేవి మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని చదువుతోపాటు క్రీడలు కూడా రాణించాలన్నారు. రవిచందర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు. డిసిఓ డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జోనల్ లెవెల్ సంబంధించిన క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. వివిధ గురుకుల చంద్ర విద్యార్థులు క్రీడల్లో పోటీపడుతున్నారు. జాకారం గురుకులం డాక్టర్ రాముల ఆధ్వర్యంలో వైద్య శిబిర ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిడి వెంకట్రెడ్డి ప్రభాకర్ సురేష్ బాబు పిచ్చిరెడ్డి శ్రీను సుధాకర్ పిడి వెంకటరెడ్డి పి ఈ టి చంద్రమౌళి యాదగిరి రామచంద్రం రజిని బ్రహ్మాచారి సంపత్ ఆనంద్ మమత పుల్లయ్య దయానంద్ ముఖేష్ శ్రీనివాస్ డాక్టర్ రాములు సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణలతో పులకరించిపోతున్న బుగులోని వెంకన్న గుట్టలు



**రెండవ తిరుపతిగా విరజల్లుతున్న బుగులోని జాతర.**



**రేగొండ,నవంబర్ 6(పీపుల్స్ న్యూస్)**భక్తుల గోవింద నామస్మరణతో శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి క్షేత్రం గుట్టల ప్రాంతం పులకరించిపోతుంది. ఎత్తయిన గుట్ట కొండ గుహల్లో వెలిసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతరను ఈ ప్రాంత వాసులు రెండవ తిరుపతిగా కొలుస్తూ మొక్కులు తీర్చుకుంటారు. ఉమ్మడి రేగొండ మండలంలో తిరుమలగిరి శివారు ఎత్తైన గుట్టలో వెలిసిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి 4 నుంచి జాతర ప్రారంభం కాగా మూడవ రోజు కూడా భక్తుల సందడితో జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు భక్తులు భారీ సంఖ్యలో ఉదయం నుంచి గుట్టకు భక్తులు భక్తిశ్రద్ధలతో క్యూ లైన్ లో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తుల భక్తి గీతాలు కోలాటాలు నిత్యాలతో ఆ ప్రాంతం అంతా మార్మోగింది. బుగులోని వెంకన్న స్వామి జాతరకు వచ్చే భక్తులు ఇంటి వద్ద కార్తీక మాస పూజలు పూర్తిచేసుకుని కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. మూడవరోజు (గురువారం) ఇతర జిల్లాలో నుంచి భక్తులు వేలాదిగా కుటుంబ సభ్యులు తరలిరావడంతో జాతర ప్రాంగణం కిక్కిరిసిపోయాయి. స్వామివారికి మొక్కులు చెల్లించుకున్న భక్తులు జాతర ప్రాంతంలో విడిదిచేస్తూ వంటలు చేసుకుని తిని వెళ్లడం ఆనవాయితీగా వస్తుంది. ప్రారంభం నుంచి భక్తుల సంఖ్య పెరగడంతో జాతర విజయవంతం కోసం ఈవో బిల్లా శ్రీనివాస్, జాతర చైర్మన్ గంగుల రమణారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు నిరంతరం జాతర పర్యవేక్షిస్తున్నారు. వాలంటీర్లు, స్వచ్ఛంద సేవ యువకులు ఎప్పటికప్పుడు భక్తులకు సూచనలు చేస్తూ జాతర విజయవంతానికి సహకరిస్తున్నారు. జాతర ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేందుకు తిరుమలగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి మమతారెడ్డి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేస్తున్నారు. ఇప్పటికే స్వామి వారికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో పాటు శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తమ తమ నాయకులతో చేరుచేరుగా మొక్కులు చెల్లించుకున్నారిలో ఉన్నారు. జాతరలో భారీగా పోలీసుల బందోబస్తు నిర్వహిస్తూ జాతరకు పోటెత్తిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు పర్యవేక్షణలో ఘనపురం చిట్యాల సిఐలు కర్ణాకర్ రావు, మల్లేష్ యాదవ్, స్థానిక ఎస్సైలు రాజేష్, శ్రీ లోక్ నాథ్ రెడ్డి, గోరి కొత్తపల్లి ఎస్ఐ దివ్య,సెకండ్ ఎస్ఐ షా ఖాన్, పోలీస్ స్టేషన్లో ఎస్సైలు 150 మంది పోలీస్ సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన డి ఎం ఎం హెచ్ ఓ. బుగులోని జాతరకు వచ్చేటువంటి భక్తులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని భూపాలపల్లి జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్. మధుసూదన్ వైద్యాధికారులు, సిబ్బందికి సూచించారు. బుగులోని వెంకటేశ్వరస్వామి జాతర సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య అధికారి డా. హిమబిందు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని జాతరలో సందర్శించి అక్కడ అందిస్తున్నటువంటి సేవలను ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతోమంది భక్తులకు వైద్య సేవలు అందించాలని సిబ్బందికి అదేశాలు జారీ చేశారు. ఈ శిబిరంలో ప్రాథమిక వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు...డా.దీప్తి ,డా.సుభాష్ చారి, సూపర్వైజర్ వినోదాలక్ష్మి, ఏఎన్ఎం లు దీన, మంజుల, ఆశలు కవిత జ్యోతి, శైలజ, సునీత తదితరులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

శుక్రవారం, నవంబర్ 07, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ములుగు జిల్లాలో 184 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( పీపుల్స్ న్యూస్):** ములుగు జిల్లాలోని ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణకు 184 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ దివాకర్ టిఎస్ తెలిపారు మహిళా సంఘాలకు 59 ప్రాథమిక సహకార సంఘాలు 99 రైతు ఉత్పాదక సంస్థ 8 గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో 18 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు పేర్కొన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాఫీగా కొనుగోలు చేసి మద్దతు ధర అందించనున్నట్లు తెలిపారు

# ఇంజినీరింగ్ కళాశాలల బకాయిలు వెంటనే విడుదల చేయాలి.

### టి.ఎస్.ఎస్.ఎ. వర్కింగ్ ప్రెసిడెంట్-దామాల సత్యం,



**ఖమ్మం : నవంబర్ 6(పీపుల్స్ న్యూస్ ):** రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలలకు ప్రభుత్వం విడుదల చేయని బకాయిలను తక్షణం చెల్లించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ (TSSA) డిమాండ్ చేసింది. గత కొన్ని సంవత్సరాలుగా రీయింబర్స్ మెంట్ బకాయిలు పేరుతో సుమారు ?5 వేల కోట్లు నిల్వలో ఉన్నాయని, దీని వలన కాలేజీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాయని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామల్ల సత్యనారాయణ తెలిపారు.ప్రభుత్వం వాయిదా వేస్తూ వస్తున్న రీయింబర్స్మెంట్ బకాయిలు కారణంగా, అనేక కాలేజీల్లో ల్యాబ్ ఫెసిలిటీస్, బస్సులు, హాస్టల్ సదుపాయాలు సరిగ్గా నిర్వహించలేక విద్యార్థులు కష్టాలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.వెంటనే బకాయిలను విడుదల చేయకపోతే విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వం సానుభూతితో వ్యవహరించి, ఇంజినీరింగ్ కళాశాలలకు రూ.5 వేల కోట్లు తక్షణం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే మీ ఊపిరితిత్తులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాయి..!



మన శరీర కణాలకు ఆక్సిజన్ను అందించడంతోపాటు శరీర భాగాల్లో పేరుకుపోయిన విష, వ్యర్థ వాయులను బయటకు పంపించడంలో ఊపిరితిత్తులు ఎంతో సహాయం చేస్తాయి. వీటి వల్ల శరీరంలోని క్రిములు బయటకు వెళ్లిపోతాయి. దీని వల్ల అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రస్తుతం చాలా మంది ఊపిరితిత్తుల సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా కాలుష్యం వల్ల చాలా మందికి ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. అలాగే పొగ తాగడం లేదా పొగ తాగేవారి పక్కన ఉండడం, దీర్ఘకాలికంగా మందులను వాడడం, మరీ చల్లగా ఉండే ఆహారాలను తీసుకోవడం, జంక్ ఫుడ్ అధికంగా తినడం వల్ల కూడా ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. అయితే మనం రోజూ తీసుకునే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే దాంతో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.బెర్రీ పండ్లు, సిట్రస్ ఫలాలు..మనం రోజువారి ఆహారంలో వివిధ రకాల బెర్రీ పండ్లను తింటుంటే ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీలు బెర్రీ పండ్ల జాబితాకు చెందుతాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో దోహదం చేస్తాయి. అలాగే సిట్రస్ ఫలాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ ఈ జాబితాకు చెందుతాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల్లో ఉండే కణాల వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడుతుంది.క్యాప్సికం, యాపిల్..ఎరుపు, పసుపు లేదా నారింజ రంగులో ఉండే క్యాప్సికంలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరుస్తుంది. సీవోపీడీ అనే ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి ఇవి ఎంతగానో ఉపశమనాన్ని అందిస్తాయి. అలాగే రోజూ ఒక యాపిల్ను తింటున్నా కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఊపిరితిత్తుల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడేలా చేస్తాయి. కనుక ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఒక యాపిల్ను తప్పనిసరిగా తినాలి.చేపలు, పసుపు..వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా కూడా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరచడంలో సహాయం చేస్తాయి. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త పసుపు కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇక అల్లం లేదా వెల్లుల్లిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది. ఈ రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ తగ్గుతుంది. ఇలా ఆయా ఆహారాలను తరచూ తీసుకుంటుంటే ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.

# హాలోకల్లు గీత కార్మిక చలో 8 న ములుగు కల్లుగీత కార్మిక సంఘం జిల్లా 2.వ మహాసభను జయప్రదం చేయండి

### కలుగీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్



**ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 06 ( పీపుల్స్ న్యూస్):** కల్లుగీత కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్య గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘం ముఖ్యుల సమావేశం జరిగింది ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ వృత్తి చేస్తున్న గీత కార్మికులందరికీ ఏజెన్సీ నాన్ ఏజెన్సీ అనే తేడా లేకుండా అందరికి సేఫ్టీమోకులు అందించాలని. 50 సంవత్సరాలు నిండిన ప్రతి గీత కార్మికునికి ఎటువంటి షరతులు లేకుండా కల్లుగీత వృత్తి పింఛను తక్షణమే ఇవ్వాలని అలాగే టూ వీలర్ బైక్ లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీలో రద్దు చేసిన గీత సొసైటీల విషయంలో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని ములుగు జిల్లా కేంద్రంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పాలని కల్లుగీత కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని తదితర సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ అమలు కోసం భవిష్యత్తు పోరాటాల కోసం ఈ నెల 8న శనివారం నాడు జిల్లా కేంద్రంలో జరుగు జిల్లా సదస్సును జిల్లాలోని అన్ని గ్రామాల కల్లుగీత కార్మికులు హాజరై జయప్రదం చేయాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ పైడిమల్ల రంజిత్ గౌడ్ గుండెబోయిన రాజు గౌడ్. కుదురు వీరస్వామి గౌడ్ పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలి: జవహర్ నగర్ లో బీసీ ఐక్యవేదిక మౌనదీక్ష



**జవహర్ నగర్, నవంబర్ 06 పీపుల్స్ న్యూస్ :** రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మౌనదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేకల అయ్యప్ప ప్రధాన హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “రాబోయే శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ప్రభుత్వం కర్తవ్యమని, ఈ డిమాండ్ను విస్మరించే ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం” అని హెచ్చరించారు.ఇందులో భాగంగా ముదిరాజ్, యాదవ, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, కురుమ, రజక వంటి వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై బీసీల ఐక్యతను చాటారు. నిర్వాహకులు మాట్లాడుతూ, “బీసీల న్యాయ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది. రిజర్వేషన్ల అమలు వరకు ఈ ఉద్యమం ఆగదు” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు శ్రీకాంత్ యాదవ్,రాజు గౌడ్, శ్రీరాములు,కన్వీనర్లు మారోజు సోమాచారి, వెంకటాచారి, పాక దేవేందర్ బెస్త, రేగోటి సురేష్, పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్లు కేటాయించాలి: జవహర్ నగర్ లో బీసీ ఐక్యవేదిక మౌనదీక్ష


జవహర్ నగర్, నవంబర్ 06 పీపుల్స్ న్యూస్ : రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మౌనదీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీసీ కుల సంఘాల చైర్మన్ కుందారం గణేష్ చారి, జవహర్ నగర్ మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మేకల అయ్యప్ప ప్రధాన హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, “రాబోయే శీతాకాల సమావేశాల్లో బీసీ బిల్లును ఆమోదించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం ప్రభుత్వం కర్తవ్యమని, ఈ డిమాండ్ను విస్మరించే ప్రజాప్రతినిధుల ఇళ్ల ముందు పెద్ద ఎత్తున నిరసనలు చేపడతాం” అని హెచ్చరించారు. ఇందులో భాగంగా ముదిరాజ్, యాదవ, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, కురుమ, రజక వంటి వివిధ బీసీ కుల సంఘాల అధ్యక్షులు, ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై బీసీల ఐక్యతను చాటారు. నిర్వాహకులు మాట్లాడుతూ, “బీసీల న్యాయ హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగుతుంది. రిజర్వేషన్ల అమలు వరకు ఈ ఉద్యమం ఆగదు” అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సలహాదారులు శ్రీకాంత్ యాదవ్, రాజు గౌడ్, శ్రీరాములు, కన్వీనర్లు మారోజు సోమాచారి, వెంకటాచారి, పాక దేవేందర్ బెస్త, రేగోటి సురేష్, పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు

# వ్యక్తిని కత్తితో పొడిచిన నింధితుడు రిమాండ్



**సైబరాబాద్ : క్రైమ్ బ్యూరో, నవంబర్ 06, (పీపుల్స్ న్యూస్ )** పాతకక్షల కారణంగా ఓ వ్యక్తిని కత్తితో పోడిచి హత్య చేసిన నింధితుడిని జగద్గిరిగుట్ట పోలీసులు అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. గురువారం షాపూర్ నగర్ లోని బాలనగర్ జోన్ డిసిపి కార్యాలయంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి,ఎస్ఓటి డిసిపి.శోభన్ కుమార్,బాలానగర్ జోన్ ఏసీపీ.పి. నరేష్ రెడ్డి,తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. జగద్గిరిగుట్ట ప్రాంతం జగద్గిరినగర్ కు చెందిన టి.బాలశౌ రెడ్డి అలియాస్ బాద్ షా(21),. పాత నేరస్థుడు.షరీఫ్ అనే వ్యక్తితో గత కొంతకాలంగా వీరిద్దరికి పాత కక్షలు నడుస్తున్నాయి.ఈ గొడవతో షరీఫ్ సన్నిహితుడైన రంగారెడ్డినగర్,పంచశీల కాలనీకి చెందిన రోషన్ కుమార్ సింగ్(26)పాత నేరస్తుడు.ఇతను జోక్యం చేసుకొని తన స్నేహితుడు షరీఫ్ విషయంలో తలదూర్చితే అంతుచూస్తానని బాలశౌరెడ్డిని పలుమార్లు బెదిరింపులకు గురిచేసాడని పోలీసులు తెలిపారు.ఈ విషయాన్ని మనసులో పెట్టుకున్న బాలశౌరెడ్డి తనకు ప్రమాదం ఉందని తెలిసి ముందస్తుగా రోషన్ ను చంపాలని పన్నాగం వేసాడు.అందుకు అమెజాన్ లో కత్తిని బుక్ చేసిన కొనుగోలు చేసాడు.అనంతరం జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన తన స్నేహితులైన సయ్యద్ మహమూద్ (28)ఆదిల్ (26) ల సహకారంతో రోషన్ ను హత్య చేసేందుకు బుధవారం పక్క స్కెచ్ వేశాడు.జగద్గిరిగుట్ట బస్ స్టాప్ కు మాట్లాడుకుందామని రా పిలిపించాడు. అక్కడికి చేరుకున్న రోషన్ తో బాలశౌ రెడ్డికి మాటమాట పెరగడంతో మహమూద్ రోషన్ ను వెనుక నుండి పట్టుకోగా బాలశౌరెడ్డి తాను తెచ్చుకున్న కత్తితో ఛాతి,పొత్తి కడుపు,వీపు పలుచోట్ల విచక్షణ రహితంగా పొడిచాడు.అందరూ చూస్తుండగానే ఈ దారుణ ఘటన చోటు చేసుకోవడంతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు..తీవ్ర రక్తస్రావంతో వారిద్దరి నుండి రోషన్ వారి నుండి కాలర్ వదిలించుకొని పరుగులు తీశాడు.సమీపంలోనే నిందితుడు బాలశౌరెడ్డి మరో స్నేహితుడు ఆదిల్ బుల్లెట్ వాహనం పై ముగ్గురు కలిసి అక్కడికి నుండి పరారయ్యారు.దీంతో తీవ్ర గాయాల పాలైన రోషన్ ను స్థానికులు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.స్థానికంగా ఉన్న మెడిటెక్ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో గాంధీ తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి రోషన్ మృతి చెందాడు.ఈ సంఘటనతో రంగంలోకి దిగిన ఎస్ఓటి విభాగం డిసిపి.శోభన్ కుమార్ పర్యవేక్షణలో బాలనగర్ ఏసిపి.పి.నరేష్ రెడ్డి జగద్గిరిగుట్ట సిఐ.బి.వెంకటేశం,ఎస్ఓటి సిఐ.శివకుమార్ పలు బృందాలుగా ఏర్పడి నిందితులు ముగ్గురిని రాత్రి వరకు పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.పాతకక్షలే ఈ హత్యకు దారి తీసాయని డీసీపీ.కోటిరెడ్డి వెల్లడించారు. గంటల వ్యవధిలోనే ఈ హత్య కేసుకు సంబంధించిన నిందితులను గంటల వ్యవధి లోనే పట్టుకోవడంలో తమ పోలీసు అధికారులు,సిబ్బంది ప్రదర్శించిన తీరును డీసీపీ అభినందించారు.ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట, ఎస్ఓటి ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరికి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి




బాలానగర్ ఏసిపి పి. నరేష్ రెడ్డి.






**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, నవంబర్ 06, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి ఒక్కరికి సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని బాలానగర్ ఏసిపి పి. నరేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించినటువంటి సైబర్ సేఫ్టీ డే లో భాగంగా గురువారం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి శ్రీ విద్య జూనియర్ కళాశాల విద్యార్థులు దాదాపు 500 మంది ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించే ప్లకార్లను చూపుతూ సైబర్ నేరాల నుంచి అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీఆర్ కన్వెన్షన్ లో 500 మంది విద్యార్థులకు నిర్వహించినటువంటి అవగాహన సదస్సుకు బాలానగర్ ఏసిపి పింగళి నరేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులకు , ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కలిగించడానికి కొన్ని సూచనలు చేశారు.ఈ సమావేశంలో విద్యార్థులు అలాగే కళాశాల సిబ్బంది అడిగిన ప్రశ్నలను సరైన రీతిలో వివరించి సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన కలిగించే విధంగా పవర్ ప్లాంట్ ప్రజెంటేషన్ అందించారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ గడ్డం మల్లేష్ , డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ ధనుంజయ , ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పత్తి రైతుల సమస్యలపై కేంద్రమంత్రికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, నవంబర్ 6:** రాష్ట్రంలో పత్తి రైతుల సమస్యలపై కేంద్ర టెక్స్టైల్స్ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుఫాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరలకు పత్తి అమ్ముకోవాల్సి వస్తోందని లేఖలో వెల్లడించారు. రాష్ట్రంలో 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో 4.56 లక్షల హెక్టార్లలో పత్తి సాగు, 8 లక్ష మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే సీఎం ఏపీపీ ఆధార్ ఆధారిత -పంట వ్యవస్థ ద్వారా పత్తి కొనుగోళ్లు డిజిటల్ విధానంలో నిర్వహిస్తోందని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన కపాస్ కిసాన్ యాప్ ను రాష్ట్ర తో అనుసంధానం చేసిన తర్వాత సాంకేతిక సమస్యలు తలెత్తి రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. రైతుల వివరాలు రియల్ టైమ్‌లో సమన్వయం అయ్యేలా చేయాలని కోరారు. రైతులు సమీప జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి విక్రయించుకునేలా మ్యాపింగ్ చేయాలని అన్నారు. రైతులు దూరప్రాంతాలకు వెళ్లకుండా ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 జిన్నింగ్ మిల్లులను ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని వినతి చేశారు.కోసం గుంటూరులో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని నియమించాలని కోరారు. వర్షానికి తడిసిన లేదా రంగు మారిన పత్తిని తగిన ధరకు కొనుగోలు చేయాలన్నారు. సహజ విపత్తుతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో కేంద్రం తక్షణ సహకారం అందించాలని మంత్రి అచ్చెన్నాయుడు లేఖలో విజ్ఞప్తి చేశారు.

# ఎస్వీయూ పీఎస్ వద్ద హైటెన్షన్ భారీగా చేరుకుంటున్న విద్యార్థులు

**తిరుపతి, నవంబర్ 6:** తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్దకు విద్యార్థులు భారీగా చేరుకుంటున్నారు. దీంతో పీఎస్ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. యూనివర్సిటీ అధికారులపై విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలు ఫిర్యాదు చేయనున్నారు. కాగా.. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలోర్యాగింగ్ కలకలం రేపుతోంది. యూనివర్సిటీలో విద్యార్థులను ప్రొఫెసర్ విశ్వనాథ్ రెడ్డి ర్యాగింగ్‌కు ప్రోత్సహించారంటూ బాధిత విద్యార్థులు ఆరోపించారు. ఈ క్రమంలో ప్రొఫెసర్‌పై ఫిర్యాదు ఇవ్వడానికి యూనివర్సిటీ అధికారులను మూడు రోజులు ముందు విద్యార్థి సంఘాలు కలిశాయి. అయితే ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలపై యూనివర్సిటీ అధికారులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ర్యాగింగ్‌పై యూనివర్సిటీ అధికారులు ఓ కమిటీని వేసి చేతులు దులుపుకున్నారు.అయితే.. ఇప్పటి వరకు ర్యాగింగ్‌పై ఎలాంటి చర్యలు లేకపోగా.. తిరిగి తమపైనే కేసులు నమోదు చేయటాన్ని నిరసిస్తూ ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్దకు విద్యార్థులు, బాధిత విద్యార్థినిలు చేరుకున్నారు. యూనివర్సిటీ అధికారులపై విద్యార్థినిలు, విద్యార్థి సంఘ నేతలు ఫిర్యాదు చేయనున్నారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ వద్ద ఉత్కంఠ భరిత వాతావరణం నెలకొంది.కాగా.. ఎస్వీ యూనివర్సిటీ సైకాలజీ విభాగంలో జూనియర్ విద్యార్థులను సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్‌కు గురిచేయగా.. ఈ విషయాన్ని బాధిత విద్యార్థులు హెచ్‌వోడీ దృష్టికి తీసుకెళ్లారు. ర్యాగింగ్‌ను వ్యతిరేకించాల్సిన సదరు హెచ్‌వోడీ.. ఫిర్యాదు చేయడానికి వచ్చిన విద్యార్థుల పట్ల అనుచితంగా మాట్లాడారని విద్యార్థి సంఘాలు ఆరోపించాయి. ఈ క్రమంలో విభాగాధిపతిపై చర్యలు తీసుకోవాలని, అలాగే ర్యాగింగ్ పాల్పడిన సీనియర్ విద్యార్థులను సస్పెండ్ చేయాలని బాధిత విద్యార్థులు, విద్యార్థి సంఘం నేతలు డిమాండ్ చేశారు.




# ఏపీలో మరో బస్సు దగ్ధం ప్రయాణికులు సురక్షితం



**అమరావతి :** కర్నూలు జిల్లా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు దగ్ధం ఘటనను మరచిపోక ముందే ఆంధ్రప్రదేశ్‌లో మరో బస్సు దహనం ఘటన సంచలనంగా మారింది. అయితే ప్రయాణికులు సురక్షితంగా ఉండడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.గురువారం విశాఖపట్నం నుంచి పార్వతీపురం జయపురకు వెళ్తున్న ఒడిశా ఆర్టీసీ బస్సు మన్యం జిల్లా పాచిపెంట మండలం రొడ్డవలస వద్ద ఆంధ్ర -ఒడిస్సా ఘాట్ రోడ్డులో ఆకస్మత్తుగా బస్సులో నుంచి పొగలు ప్రారంభమయ్యాయి. గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును నిలిపివేసి ప్రయాణికులను దించివేశారు. దీంతో ప్రయాణికులకు ప్రాణనష్టం తప్పింది. అగ్నిమాపక సిబ్బంది ప్రమాదస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు.బస్సు ప్రమాదంపై మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి జిల్లా అధికారులను అడిగి తెలుసుఉన్నారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని మంత్రులకు అధికారులు వివరించారు. ఘటనపై విచారణకు ఆదేశించారు. ఆర్టీసీ డ్రైవర్లకు ప్రత్యేకంగా అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు.

# ద్రోణి ప్రభావం ఈ జిల్లాల్లో వర్షాలు

**అమరావతి :** ద్రోణి ప్రభావంతో (శుక్రవారం) ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కోనసీమ, పశ్చిమ గోదావరి, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ప్రస్తుతం నైరుతి బంగాళాఖాతం నుండి ఉత్తర కేరళ వరకు తమిళనాడు మీదుగా ద్రోణి కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.కోస్తా తీరానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఓ ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, దాని కారణంగా ఏపీ లోని పలు జిల్లాల్లో ఈ రోజు(గురువారం) వర్షాలు పడతాయని వెల్లడించింది. ఈ రోజు కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని విపత్తు నిర్వహణ సంస్థ ప్రకటించింది.



# ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేశారో పట్టాభి వార్నింగ్

**విశాఖపట్నం, నవంబర్ 6:** వైసీపీపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జగన్ హయాంలో విశాఖను డ్రగ్స్ అడ్డాగా మార్చారని ఆరోపించారు. వైసీపీ హయాంలో గంజాయి కంటైనర్ , పెద్ద ఎత్తున గంజాయి దొరికేవన్నారు. వైసీపీ నేతల అరాచకాలు ఆగడం లేదని... విశాఖలో వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి డ్రగ్స్‌తో పట్టుపట్టారని అన్నారు. వైసీపీ యువజన విభాగం డ్రగ్స్ ముఠాగా మారిందని.. రెడ్ హ్యాండెడ్‌గా కొండా రెడ్డి దొరికారంటూ వ్యాఖ్యలు చేశారు. కొండారెడ్డి దొరకగానే వైసీపీ నేతలు ఏవేవో మాట్లాడుతున్నారని విమర్శించారు.ఇప్పటి వరకు కొండారెడ్డిపై జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. ఈ విషయంలో గుడివాడ అమర్నాథ్ కూడా స్పందించాలని డిమాండ్ చేశారు. వైసీపీ నేతలు రేవ్ పార్టీ చేసుకున్నట్లు సమాచారం వచ్చిందని... విచారణ జరిపిస్తామని అన్నారు. వైసీపీ నేతలు యువతకు డ్రగ్స్ సరఫరా చేసి.. రప్పా రప్పా రాజకీయాలు చేయాలని అనుకుంటారా అంటూ ఫైర్ అయ్యారు. డ్రగ్స్‌పై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని.. ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. విశాఖలో కానీ, ఎక్కడైనా సరే.. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తే కఠిన చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. విశాఖకు గూగుల్ డేటా సెంటర్ వచ్చిందంటే అంతా చంద్రబాబు కృషి వలనే అని అన్నారు. డేటాకి మైండ్ అప్లై చేస్తే... ఏఐ అని జగన్ అంటారా ? ఆయన ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియట్లేదు అంటూ ఎద్దేవా చేశారు. మొదట గూగుల్ సెంటర్‌ను వైసీపీ నేతలు వ్యతిరేకిం చారని.. అందరూ ఉమ్ము వేస్తే ఇప్పుడు సమర్థిస్తు న్నారని పట్టాభి వ్యాఖ్యలు చేశారు.పెట్టుబడుల సదస్సుపై. పెట్టుబడులు పెట్టడా నికి పారిశ్రామిక వేత్తలు విశాఖకు వస్తున్నారని పట్టాభి అన్నారు. విశాఖలో 14, 15 తేదీల్లో సీఐఐ భాగస్వామ్య సదస్సు ఏర్పాట్లను సమీక్షించామని తెలిపారు. ఈ సమ్మిట్‌ను విజయవంతం చేయడానికి జీవీఎంసీ అద్భుతంగా పనిచేస్తోందని.. మేయర్ పీలా శ్రీనివాసరావును అభినందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ స్థాయిలో ఈ సదస్సును నిర్వహిస్తున్నామని.. మూడు వేల మందికిపైగా ప్రతినిధులు వస్తారని చెప్పారు. పది లక్షల కోట్ల ఒప్పందాలు జరుగుతాయని.. ఏడున్నర లక్షల ఉద్యోగాలు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ సదస్సు ద్వారా జోరో వెస్ట్ కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సులో ఎక్కడా ప్లాస్టిక్ లేకుండా చూస్తున్నామని.. క్లే ఉపయోగిస్తున్నామని కొమ్మారెడ్డి పట్టాభి వెల్లడించారు.



# దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా బయటకు వస్తాయ్

**విజయవాడ, నవంబర్ 6:** బీజేపీ దొంగ ఓట్లకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ సంతకాల సేకరణ చేపట్టింది. ప్రజల నుంచి సేకరించిన సంతకాలను హస్తం నేతలు ట్రక్కులో ఢిల్లీకి పంపించారు. (గురువారం) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యాలయం వద్ద ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి ట్రక్కును జెండా ఊపి ప్రారంభించారు. ఓట్ చోర్. గద్దీ చోర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ నిన్న హైడ్రోజన్ బాంబ్ పేల్చారని.. దొంగ ఓట్లపై ఒక్కొక్కటిగా రాహుల్ గాంధీ బయటకు తీస్తున్నారని తెలిపారు. హర్యానాలో రెండు కోట్ల ఓట్లు ఉంటే.. 25 లక్షల దొంగ ఓట్లు ఉన్నాయని.. ఎనిమిది మందికి ఒక దొంగ ఓటు చేర్చారని అన్నారు. లక్షా 18 వేల ఓట్ల తేడాతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని షర్మిల అన్నారు.అయితే 25 లక్షల దొంగ ఓట్లు చేర్చారు కాబట్టే బీజేపీ అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. అంటే దొంగ ఓట్లు లేకుంటే బీజేపీకి అధికారంలేదన్నారు. హర్యానాలో కాంగ్రెస్‌కే ప్రజలు పట్టం కట్టారని తేలిందని షర్మిల తెలిపారు. సర్వేలు కూడా కాంగ్రెస్‌కు అనుకూలంగా ఇచ్చాయని గుర్తుచేశారు. అయినా బీజేపీ ఎలా గెలిచిందో ఇప్పుడు రాహుల్ గాంధి బయట పెట్టారన్నారు. ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఆర్ఎస్ఎస్‌గా పని చేస్తోందని ఆరోపించారు. బీజేపీ అన్ని వ్యవస్థలను ఇప్పటికే భ్రష్టు పట్టించిందని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని కూడా భ్రష్టు పట్టేలా చేసిందని మండిపడ్డారు. దేశంలో రాజ్యాంగ వ్యవస్థలను నాశనం చేశారని విరుచుకుపడ్డారు.రాహుల్ గాంధీ రాజ్యా ంగం కాపాడటానికి పోరాటం చేశారన్నారు. దేశ వ్యాప్తంగా ఆయన పోరాటం చేస్తున్నారని అన్నారు. ఓటర్ల జాబి తా డిజిటర్ రూపంలో ఇవ్వాలని కోరినా స్పందన లేదన్నారు. కాంగ్రెస్‌కు బలం ఉన్న ప్రాంతాల్లో దొంగ ఓట్లు ఎక్కించారని ఆరోపించారు. ఇలా అనేక రాష్ట్రాల్లో దొంగ ఓట్లతో బీజేపీ అధికారంలోకి వచ్చిందని వ్యాఖ్యలు చేశా రు. దొంగ ఓట్లకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా సంతకాల సేకరణ మొదలు పెట్టామని.. అన్ని రాష్ట్రాల సంతకాలను లీలా మైదానానికి తెస్తామన్నారు. అక్కడ నుంచి రాష్ట్రపతికి అందజేయనున్నట్లు వైఎస్ షర్మిలా రెడ్డి పేర్కొన్నారు.




# తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తప్పవు: హోంమంత్రి

**అమరావతి, నవంబర్ 6:** వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండా రెడ్డి.. ఇటీవల డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు పట్టుబడ్డారు. ఈ క్రమంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొండారెడ్డి కలిసి ఉన్న ఫోటోలను హోంమంత్రి వంగలపూడి అనిత (గురువారం) మీడియాకు విడుదల చేశారు. ఈ క్రమంలో వైసీపీ నేతలపై హోంమంత్రి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వైసీపీ నేతలు డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నారంటూ మండిపడ్డారు. డ్రగ్స్, గంజాయి ఏపీలో లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. డ్రగ్స్ వద్దు బ్రో అని కూటమి ప్రభుత్వం అంటుంటే... వైసీపీ నేతలు డ్రగ్స్ కావాలి బ్రో అంటున్నారంటూ కామెంట్స్ చేశారు.ఈగల్ వ్యవస్థను ప్రారంభించాక యువత డ్రగ్స్ వాడకం తగ్గించిందన్నారు. విశాఖ వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు కొండారెడ్డి డ్రగ్స్ వాడుతూ ఈగల్ టీంకు దొరికిపోయారని తెలిపారు. కొండారెడ్డి యువతకు డ్రగ్స్ ఇచ్చి పాడు చేస్తుంటే జగన్ ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. కొండారెడ్డిని పార్టీ నుంచి జగన్ ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. డ్రగ్స్ వాడే వాళ్లకి పార్టీలతో సంబంధం లేదన్నారు. యూనివర్సిటీ విద్యార్థులకు కొండారెడ్డి డ్రగ్స్ ఇస్తున్నాడని తెలిపారు. తప్పు చేస్తే ఏ పార్టీ వ్యక్తి అయినా చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.




# ప్రభుత్వ విద్యాలయాల్లో పరిపాలనపై మంత్రి ఆదేశాలు

**అమరావతి, నవంబర్ 6:** గవర్నమెంట్ యూనివర్సిటీల్లో పరిపాలనకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్ రూపొందించాలని సంబంధిత అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఉన్నత విద్య, ఇంటర్మీడియట్ విద్యపై అధికారులతో గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసంలో మంత్రి సమీక్ష నిర్వహించి మాట్లాడారు. కళాశాలల్లో నాలుగేళ్ల పాటు ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగాలు లభించడం లేదన్నారు. అమీర్ పేటలో నాలుగు నెలల కోచింగ్ తో విద్యార్థులు ఉద్యోగాలు సాధిస్తున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో ఉన్నత విద్య పాఠ్యప్రణాళికను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఐటిఐలు, యూనివర్సిటీలను నవంబర్ లోగా పరిశ్రమలతో అనుసంధానానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రైవేటు కాలేజీలను కూడా నైపుణ్యం పోర్టల్ తో అనుసంధానం చేసి ప్రాంగణ నియామకాలకు గ్యారంటీ ఇవ్వాలని, కళాశాలల్లో తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని, ఎన్ఐఆర్ఎఫ్ ర్యాకింగ్స్ మెరుగుదలకు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీపైనా సమావేశంలో చర్చించారు. యూనివర్సిటీలు, ఐటిఐ, ట్రిపుల్ ఐటీల్లో ప్రాంగణ నియామకాలపై ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. విద్యార్థుల వందశాతం ప్రాంగణ నియా మకాలకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అన్ని యూనివర్సిటీల్లో స్టూటెండ్ ఫీడ్ బ్యాక్ మెకానిజం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంటర్మీడి యట్ లో ఉత్తీర్ణతా శాతం పెంపునకు చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. ఇంటర్ విద్యపై ఉన్నతాధి కారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఇంటర్ లో చేపట్టిన సంస్కరణలను ఈ సందర్భంగా అధికా రులు మంత్రికి వివరించారు. వృత్తి విద్య కోర్సుల ను అభ్యసిస్తున్న విద్యార్థులను ట్రాకింగ్ చేయాలని లోకేష్ ఆదేశించారు. అనుమతులపై కాలపరిమితి ఉండాలన్నారు.



# ఏపీలో మరోసారి వైఎస్ జగన్ పాదయాత్ర

**అమరావతి :** వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రంలో పాదయాత్ర చేయనున్నారని ఆ పార్టీకి చెందిన కీలక నాయకుడు, మాజీ మంత్రి పేర్నినాని వెల్లడించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి పాలనను ప్రజలకు వివరించేందుకు 2027లో మరోసారి ప్రజా సంకల్ప పేరిట పాదయాత్ర చేస్తారని తెలిపారు.వైఎస్ జగన్ పాదయాత్ర మొదలు పెట్టి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి లేళ్ల అప్పిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. పేర్ని నాని మాట్లాడుతూ తొలి పాదయాత్రలో వైఎస్ జగన్ 341 రోజులపాటు 3,648 కిలోమీటర్లు పాదయాత్ర చేసి లక్షలాది మందితో బాధలు పంచుకున్నారని పేర్కొన్నారు.పాదయాత్రలో ప్రజల బాధలు తెలుసుకుని ప్రభుత్వంలోకి రాగానే పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. ప్రజలకు ఉచితంగా విద్య , వైద్యం ,రైతన్నకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. చంద్రబాబు మరోసారి అధికారంలోకి వచ్చిన తరువాత విధ్వంస పాలనను కొనసాగిస్తున్నా రని వివరించారు.ప్రజలకు ఉచితంగా విద్య , వైద్యం ,రైతన్నకు అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. పేదవాడికి వైద్యం మరింత చేరువ చేసేందుకు ఐదేళ్ల వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల ను ప్రారంభించి 7 కాలేజీలను పూర్తి చేశారని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంగ్లిష్ మీడియం రద్దు చేశారని, మెడికల్ కాలేజీలను ప్రైవేట్‌పరం చేస్తున్నాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పేర్నినానితో పాటు మేరుగ నాగార్జున, శైలజానాథ్, మాజీ ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్ బాబు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీలు అరుణ్‌కుమార్, వరుదు కళ్యాణి, హనుమంతరావు, రుహుల్లా పాల్గొన్నారు.



# పోలింగ్ వేళ బిహార్‌లో ఉద్రిక్తత డిప్యూటీ సీఎం సిన్హా కాన్వాయ్‌పై రాళ్లదాడి



**బిహార్ :** బిహార్‌లో అసెంబ్లీ మొదటి దశ పోలింగ్ జరుగుతున్న వేళ లఖిసరాయ్‌లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ నేత, ఉప ముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. ఆయన కాన్వాయ్‌పై కొందరు గుర్తుతెలియని వ్యకు లు రాళ్లు రువ్వారు. కారుపై మట్టి, ఆవు పేడ, చెప్పులను విసిరారు. విజయ్ సిన్హాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే తనపై ఆర్‌జేడీ మద్దతుదారులే దాడి చేసినట్లు అని విజయ్ కుమార్ సిన్హా ఆరోపించారు. దీనిపై భారత ఎన్నికల సంఘం స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.గురువారం విజయ్ కుమార్ సిన్హా లఖిసరాయ్ నియోజకవర్గంలోని ఖోరియారీ గ్రామంలో పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేయడానికి వచ్చారు.నా కాన్వాయ్‌పై చెప్పులు, ఆవు పేడ విసిరారు. రాళ్లతో కూడా దాడి చేశారు. ఆర్‌జేడీ కార్యక౯ర్తలు పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకోవడానికి ప్రయ త్నించారు. దీనిపై ఫిర్యాదు చేసినప్పటికీ స్థానిక యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీనిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం. వీరు ఆర్‌జేడీ గూండాలు. ఎన్‌డీఏ అధికారంలోకి వస్తోంది. అందుకే వారు గూండాయిజానికి పాల్పడుతున్నారు. వారు పోలింగ్ ఏజెంట్?ను తరిమికొట్టి, ఓటు వేయడానికి అనుమతించలేదు. పోలింగ్ బూత్‌ను స్వాధీనం చేసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఈ గూండాలు అధికారం లోకి రాకముందే బిహార్? ఉప ముఖ్యమంత్రిని గ్రామంలోకి ప్రవేశించనివ్వడం లేదు. ఇక్కడి పోలీసు సూపరింటెండెంట్ పిరికివారు. ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతుందని చెబుతు న్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరిగితే మేం ఇక్కడ నిరసన తెలుపుతాం. ఇలాంటి పరిపా లన సిగ్గుచేటు' అని విజయ్ సిన్హా చెప్పారు.తక్షణ చర్యలకు ఆదేశించిన ఈసీమరోవైపు ఈ ఘటనపై భారత ఎన్నికల సంఘం స్పందించింది. దీనిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర డీజీపీని భారత ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదేశించినట్లు ఈసీ అధికారి తెలిపారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవడానికి ఎవరూ అనుమతించరని పేర్కొన్నారు. దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.'ఘటనపై దర్యాప్తు చేస్తున్నాం'ఈ ఘటనపై లఖిసరాయ్ ఎస్?పీ అజయ్? కుమార్ స్పందించారు. ఉదయం అంతా పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, కానీ విజయ్ కుమార్ సిన్హా వచ్చినప్పుడే అకస్మాత్తుగా నిరసనలు ప్రారంభమయ్యాయని అన్నారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# బిహార్ అసెంబ్లీ పోలింగ్: ఓటేసిన సీఎం నీతీశ్, తేజస్వీ యాదవ్, ప్రముఖ నేతలు



**బిహార్:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్‌లో జేడీయూ అధినేత, సీఎం నీతీశ్ కుమార్, విపక్ష సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వీ యాదవ్ సహా పలు పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు ఓట్లు వేశారు. తన సొంత జిల్లా బఖ్తియ ార్‌పుర్‌లోని మంజు సిన్హా ప్రాజెక్ట్ గర్ల్స్ హైస్కూల్‌లో ఉదయం 10:05 గంటలకు ముఖ్యమంత్రి నీతీశ్ ఓటు వేశారు. అనంతరం తన పూర్వీకుల ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి పట్నాకు తిరిగి వెళ్లారు. ఓటు వేయడం అనేది హక్కు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యంలోని పౌరుడి బాధ్యత కూడా అని పేర్కొంటూ సీఎం నీతీశ్ ట్వీట్ చేశారు.14న కొత్త ప్రభుత్వం ఏర్పడుతుంది : తేజస్వీపట్నా వెటర్నరీ కళాశాలలోని పోలింగ్ బూత్‌లో విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్, ఆర్‌జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, లాలూ సతీమణి రబ్రీ దేవి, రోహిణి ఆచార్య, మీసా భారతి, తేజస్వి యాదవ్ సతీమణి రాజశ్రీ ఓట్లు వేశారు. ఈ సందర్భంగా తేజస్వి యాదవ్ మీడియాతో మాట్లాడుతూ, ఈనెల 14న మహా కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. లాలూ ప్రసాద్ కుమార్తె రోహిణి ఆచార్య తన తండ్రి పక్కనే నిలబడి, ఆయన నీడలా వ్యవహరించారు. ఓటింగ్ తర్వాత మీడియాతో మాట్లాడకుండానే లాలూ ప్రసాద్ యాదవ్ వెళ్లిపోయారు. విపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ భార్య రాజశ్రీ యాదవ్ తొలిసారిగా బిహార్‌లో ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో ఏమీ మాట్లాడలేదు.ఇద్దరు కొడు కులకు నా ఆశీర్వాదాలు ఉంటాయ్: రబ్రీ దేవి"ఇద్దరు కుమారుల(తేజస్వీ, తేజ్ ప్రతాప్)కు నా ఆశీర్వాదాలు ఉంటాయి. తేజ్ ప్రతాప్ యాదవ్ సొంతంగా పోటీ చేస్తున్నాడు. నేను వాళ్లిద్దరి అమ్మను. ఇద్దరికీ మంచే జరగాలని కోరుకుంటాను. నా కొడుకులు ఇద్దరు కూడా విజయం సాధించాలి. మహిళలు సహా ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల నుంచి బయటకు వచ్చి ఓటు వేయాలని నేను కోరుతు న్నాను. ఓటుహక్కును అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఈ సారి మార్పు వస్తుంది. ప్రజలు మార్పు తెస్తారు" అని లాలూ ప్రసాద్ యాదవ్ సతీమణి రబ్రీ దేవి అన్నారు.తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుంది : తేజ్ ప్రతాప్తల్లి రబ్రీ దేవి వ్యాఖ్యలపై జనశక్తి జనతాదళ్ పార్టీ జాతీయ అధ్యక్షుడు తేజ్ ప్రతాప్ యాదవ్ స్పందించారు. తనకు తల్లిదండ్రుల ఆశీర్వాదాలు సదా ఉంటాయన్నారు. తల్లిదండ్రుల దీవెనలకు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రజల దీవెనలకు సైతం ప్రత్యేకమైన స్థానం ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. బిహార్ ప్రజలంతా తప్పకుండా ఓట్లు వేయా లని పిలుపునిచ్చారు. ప్రతీ ఓటూ ముఖ్యమైందే అని తెలిపారు.

# సిద్ధరామయ్య సర్కారుకు ఎదురుదెబ్బ అప్పీల్‌ను తోసిపుచ్చిన హైకోర్టు



**కర్నాటక:** కర్నాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కారుకు మరో సారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యాకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జీ పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని. నిర్వహించే ముందు ప్రైవేటు సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది.నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు భారత జాతీయ చట్టం నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది. ఈ ఉత్తర్వులు ఆర్‌ఎస్‌ఎస్ లక్ష్యంగా చేసుకున్నట్లుగా ఆరోపణలు వచ్చాయి. ప్రభుత్వం ఉత్తర్వుల్లో ఆర్‌ఎస్‌ఎస్ పేరును నేరుగా ప్రస్తావించనప్పటికీ.. ఉత్తర్వుల్లోని నిబంధనలు ఆర్‌ఎస్‌ఎస్ కార్యకలాపాలు, మార్చ్‌లపై ప్రభావం చూపే ఉద్దేశంతో ఉన్నాయని విమర్శలు వచ్చాయి. ఈ ఉత్తర్వులను పునస్చైతన్య సేవా సమస్త అనే సంస్థ ధార్వాడ్ హైకోర్టు బెంచ్‌లో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను విచారించిన సింగిల్ బెంచ్ జడ్జి ప్రభుత్వ ఉత్తర్వులపై మధ్యంతర స్టే ఇచ్చింది. అయితే, ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ సందర్భంగా.. ప్రజలంతా కలిసి కవాతు చేయాలనుకుంటే.. దాన్ని ఆపొచ్చా? అంటూ బెంచ్ ప్రశ్నించింది. ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై దిసభ్య ధర్మాసనం అప్పీల్ దాఖలు చేసేందుకు సింగిల్ జడ్జి న్యాయమూర్తిని ఆశ్రయించాలని సూచించింది. ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ శశి కిరణ్ శెట్టి వాదనలు వినిపిస్తూ. ఈ ఉత్తర్వు ర్యాలీలు, ఊరేగింపులు వంటి వ్యవస్థీకృత కార్యక్రమా లకు వర్తిస్తుందని, అనధికారిక సమావేశాలకు కాదన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నిరసనలను ఫ్రీడమ్ పార్క్‌కు, క్రీడా కార్యక్రమాలను కంఠీరవ స్టేడియానికి పరిమితం చేసిందని పేర్కొన్నారు. పునశ్చేతన సేవా సంస్థ, వీ కేర్ ఫౌం డేషన్ తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది అశోక్ హర్నహళ్లి వాదనలు వినిపిస్తూ.. క్రికెట్ ఆడే జట్టు సైతం ప్రతిరోజూ అనుమతి తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఇరువర్గాల వాదనలు విన్ని సింగిల్ ధర్మాసనం ప్రభుత్వం అప్పీల్‌ను తోసిపుచ్చింది. ఈ అంశంపై మరోసారి ఈ నెల 17న ధార్వాడ్ బెంచ్ విచారణ జరుపనున్నది.

# ముఖ్యమంత్రి మార్పు వార్తలపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేసిన డీకే శివకుమార్



**కర్నాటక:** కర్నాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డీకే శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్ద ఎత్తున వార్తలు వచ్చాయి. నవంబర్‌లో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్‌లో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సీఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు. ఇటీవల సీఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబర్ విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు. ఇది ముఖ్యమంత్రి హక్కని.. పార్టీ ఏది నిర్ణయించినా అదే జరుగుతుందన్నారు.పార్టీ ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉంటారని చెబితే.. ఆయన అలాగే ఉంటారని.. ఆయన పదేళ్లు, పదిహేనేళ్లు ఉండాలనుకుంటే అన్ని సంవత్సరాలు కొనసాగుతారన్నారు. మీడియాలో వస్తున్న ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు. నవంబర్, డిసెంబర్, జనవరిలో విప్లవం రాదని.. 2028లో కాంగ్రెస్ తిరిగి వచ్చినప్పుడు ఆ విప్లవం జరుగుతుందన్నారు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ప్రశ్నించగా.. ఢిల్లీ హైకమాండ్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని శివకుమార్ వ్యాఖ్యనించారు. ఇదిలా ఉండగా.. ఇటీవల సిద్ధరామయ్య ఇటీవల తన ఐదేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేస్తానని, అయితే తుది నిర్ణయం పార్టీదేనని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత.. సీఎం పదవి కోసం సిద్ధరామయ్య, డీకే శివకుమార్ పోటీపడ్డ విషయం తెలిసిందే. సిద్ధరామయ్య, డీకే శివకుమార్ చెరో రెండున్నరేళ్లు సీఎంగా కొనసాగే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి.

# న్యూయార్కర్స్ అంతా ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే



భారత సంతతికి చెందిన 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ న్యూయార్క్ మేయర్ గా విజయం సాధించారు. దీనిపై తాజాగా ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు.న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజాఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు.

# బిహార్ ఎన్నికలు ఉదయం 9 గంటలకు పోలింగ్ ఎంతంటే




**బిహార్, నవంబర్ 6:** బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. ఉదయం 9 గంటల వరకు13.13 శాతం పోలింగ్ నమోదైంది. మహాఘట్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. తమ రాష్ట్ర మార్పు కోసం, అభివృద్ధి కోసం, ఉద్యోగాల కొరకు ఓటు వేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమైన బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ప్రశాంతంగా కొనసాగుతుంది. రాష్ట్రంలోని 18 జిల్లాల పరిధిలోని 121 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ ఎన్నికల బరిలో మొత్తం 1,314 మంది అభ్యర్థులు ఎన్నికల్లో నిలిచారు. రాష్ట్రంలోని 3.75 కోట్ల మంది ఓటు వేయనున్నారు.ఈసీ వెల్లడించిన వివరాల ప్రకారం. ఈ విడతలో 1,314 మంది అభ్యర్థులలో 1,192 మంది పురుషులు, 122 మంది మహిళలు ఉన్నారు. మొత్తం 3,75,13,302 మంది ఓటర్లలో 1,98,35,325 మంది పురుషులు, 1,76, 77,219 మంది మహిళలు, 758 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. వీరి కోసం మొత్తం 45,341 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 36,733 గ్రామీణ ప్రాంతాల్లో, 8,608 పట్టణ ప్రాంతాల్లో ఉన్నాయి. పోలింగ్‌ను పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ సౌకర్యం కల్పించారు. వీటితో పాటు 320 మోడల్ పోలింగ్ కేంద్రాలు, 926 మహిళా నిర్వాహక కేంద్రాలు, 107 దివ్యాంగుల కోసం ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేశారు. సాధారణ నియోజకవర్గాల్లో పోలింగ్ సాయంత్రం 6 గంటల వరకు . నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లోని 6 నియోజకవర్గాల్లో సాయంత్రం 5 గంటలకే ముగియనుంది.

# బుల్డోజర్లతో తొక్కిస్తాం ఎన్నికల వేళ బీహార్ ఉపముఖ్యమంత్రి కీలక వ్యాఖ్యలు



**బీహార్ :** అసెంబ్లీ ఎన్నికలకు తొలి విడత పోలింగ్ జరుగుతోన్న విషయం తెలిసిందే. ఈ ఎన్నికల వేళ ఆ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి విజయ్ కుమార్ సిన్హాకు చేదు అనుభవం ఎదురైంది. తన సొంత నియోజకవర్గం లఖిసరైలో ఆయన కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగింది. ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లను ఉపము ఓఖ్యమంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా కొందరు ఆయన కాన్వాయ్‌పై రాళ్లతో దాడి చేశారు. ఈ దాడిపై విజయ్ కుమార్ సిన్హా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆర్జేడీ నేతలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు మేము వారి ఛాతీపై బుల్డోజర్ల తో తొక్కిస్తామని హెచ్చరి ంచారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం వివాదాస్పదమవుతున్నాయి. అంతేకాదు తమ ఏజెంట్లను పోలింగ్ బూత్‌ల వద్ద బెదిరిస్తున్నారని, బయటకు తోసేస్తున్నారంటూ ఆయన ఆరోపించారు. ప్రజలను ఓటేయకుండా అడ్డుకుంటున్నారన్నారు.అయితే, పరిస్థితి అదుపులోనే ఉందని, జిల్లాలో ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతోందని పోలీసులు తెలిపారు. పోలింగ్ బూత్‌ల వద్ద బీజేపీ ఏజెంట్లను బెదిరించారంటూ వస్తున్న ఆరోపణలను జిల్లా పోలీసు చీఫ్ అజయ్ కుమార్ తోసిపుచ్చారు. అలాంటిది ఏమీ లేదన్నారు. అలా జరిగి ఉంటే ఫిర్యాదు చేస్తే చర్యలు చెప్పారు. జిల్లాలో ఓటింగ్ ప్రశాంతంగా జరుగుతోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.

# పాక్, చైనాను వణికించిన భూకంపం అఫ్ఘాన్‌లోనూ ప్రకంపనలు




**పాకిస్థాన్ - చైనా :** దాయాది పాకిస్థాన్ చైనా దేశాలను భూకంపంవణికించింది. గురువారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో పాక్‌లో భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీవెల్లడించింది. భూమికి 240 కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించారు. అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. పాక్‌లో ఇటీవలే వరుస భూ ప్రకంపనలు చోటు చేసుకుంటున్న విషయం తెలిసిందే.మరోవైపు చైనాలోనూ భూకంపం సంభవించింది. వాయువ్య చైనాలోని జిన్జియాంగ్‌లో ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.7గా నమోదైనట్లు ఎన్‌సీఎస్ తెలిపింది. 220 కి.మీ లోతులో భూకంపం సంభవించినట్లు పేర్కొంది. తాలిబన్ల ఆధీనంలోని అఫ్ఘానిస్థాన్ లో మరోసారి భూకంపం సంభవించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 4.4గా నమోదైంది. భూమికి 10 కిలోమీటర్ల లోతులో భూప్రకంపనలు నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.అయితే, ప్రకంపనలు స్వల్ప స్థాయిలోనే ఉండటంతో ఎలాంటి ప్రాణ నష్టం సంభవించలేదు. కాగా, అఫ్ఘాన్‌లో భూకంపం సంభవించడం మూడు రోజుల్లో ఇది రెండోసారి. నవంబర్ 3వ తేదీన 6.3 తీవ్రతతో భారీ భూకంపం సంభవించిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 20 మందికిపైగా మృతి చెందగా, 300 మందికిపైగా గాయాలపాలయ్యారు. దాన్నుంచి కోలుకోకముందే మరోసారి ప్రకంపనలు రావడంతో అఫ్ఘాన్ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

# చర్చలు ఫలించకపోతే యుద్ధమే



**పాకిస్థాన్** :ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్-అఫ్ఘానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల () తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు.శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టార్గెట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు.అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య నేడు మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి.

# అమెరికాలో ట్రంప్ వ్యతిరేక పవనాలు !




ట్రంప్ అధ్యక్షుడు అయ్యాక ఏడాదిలోనే వపరీతమైన వ్యతిరేకతను మూటగట్టుకున్నారు. తమ దేశంలోనే గాకుండా ప్రపంచం యావత్తు ఇప్పుడు ట్రంప్ తీరుపై మండిపడుతోంది. పెద్దన్న పాత్రలో ప్రపంచానికి మేలు చేయడం, దేశీయంగా ఆదరణ పొందడంలో ట్రంప్ విఫలమ్యారు. అంతేకాదు ప్రతి ఒక్కరూ ట్రంప్ దిగిపోవాలనే కోరుకుంటున్నారు. ముఖ్యంగా స్థానికంగా అమెరికా ప్రజలు కూడా ట్రంప్ తీరుపై ఆగ్రహంతో రగిలిపోతున్నారు. అందుకు తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం. ప్రపంచాన్ని పలు రకాలుగా బెదిరిస్తూ, వీరంగాలు వేస్తున్న డోనాల్డ్ ట్రంప్‌కు జోహ్రాన్ మమ్దానీ విజయం నైతికంగా పెద్ద ఎదురుదెబ్బ. అంతేగాకుండా రాజకీయంగా ఘాటైన హెచ్చరికగా కూడా చూడాలి. జాత్యహంకార హుంకరింపులను, వర్ణ వివక్షలను అధిగమించి ఆసియా, ఆఫ్రికా సంతతికి చెందిన అమెరికా పౌరులు ప్రతిష్ఠాత్మక స్థానిక ఎన్నికల్లో ఓటర్ల హృదయాలను చూరగొనడం అపూర్వమే గాకుండా, అద్వితీయంగానూ గుర్తించాలి. న్యూయార్క్, వర్జీనియా, న్యూజెర్సీల్లో డెమాక్రట్లు గెలవడం ట్రంప్ చాపకింద నీరు చేరించదనే చెప్పలి. వివిధ కీలక పదవులను గెలుచుకొని వీరుచరిత్రను సృష్టించడం కన్నా ట్రంప్‌కు సవాల్ విసిరారని చెప్పాలి. న్యూయార్క్ మహానగర మేయర్ పదవికి హోరాహోరీగా జరిగిన పోరులో జోహ్రాన్ మమ్దానీ అద్వితీయ విజయం సాధించారు. వర్జీనియా లెప్టినెంట్ గవర్నర్ పదవికి గజాలా హష్మీ ఎన్నికయ్యారు. సిన్ సినాటీ మేయర్ పదవికి ఆఫ్తాబ్ పురేవాల్ రెండోసారి ఎన్నికై రికార్డు సాధించారు. అందులోనూ దేశ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సవతి తమ్ముడు కోరీ బౌమాన్‌ను ఆయన చిత్తుగా ఓడించడం మరో విశేషం. వీరందరూ డెమొక్రాట్ అభ్యర్థులు కావడం ఇంకో విశేషం. అమెరికా స్థానిక ఎన్నికల్లో డెమాక్రట్ల విజయం ట్రంప్ పాలనాతీరుపై ప్రజల్లో పెల్లుబుకుతున్న ఆగ్రహానికి నిదర్శనగంఆ చూడాలి. ఈ విజయ పరంపరలో న్యూయార్క్ ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచ మహా నగరాల్లో అగ్రస్థానంలో నిలిచే న్యూయార్క్ మేయర్ పదవిని పిన్నవయస్కుడైన ముమ్దానీ చేజిక్కించుకోవడం ఓ చరిత్ర అయితే..అతను ట్రంప్‌కు సవాల్ విసరడం మరో చరిత్రగా గుర్తించాలి. దేశాధ్యక్షుడయిన ట్రంప్ వ్యతిరేక ప్రచారం చేసినా అతడు ధిక్కరించి నిలిచాడు. మాజీ గవర్నర్ ఆండ్రూ కూమో, రిపబ్లికన్ కర్టిస్ స్లీవాలను మట్టి కరిపించారు. బహుళజాతులతో కూడిన సుమారు 90 లక్షల జనాభా, 254 బిలియన్ డాలర్ల భారీ బడ్జెట్‌తో కూడిన న్యూయార్క్ నగర మేయర్ పదవి అమెరికా రాజకీయాల్లో కీలక స్థానం ఆక్రమిస్తుంది. ఆ నగర మేయర్లు దేశ రాజకీయాలను ప్రభావితం చేసే స్థాయిలో ఉంటారు. అలాంటి కీలక పదవిని దక్కించుకునేందుకు మమ్దానీ విలక్షణ పోరాటాన్ని వీరోచితంగా నడిపారు. డెమొక్రాటిక్ సోషలిజం తన సిద్దాంతం అని బాహాటంగా చాటుకున్న మమ్దానీ దేశానికి కుబేరులు అవసరం లేదని ఢంకా బజాయించి మరీ చెప్పడం విశేషం. దాంతో సంపన్నులు వందల వేల కోట్ల డబ్బు గుమ్మరించి అతడిని ఓడించాలని చూశారు. కొందరు కార్పొరేట్లు నామమాత్రంగా మద్దతు తెలిపినా ఎన్నికల నిధులు మాత్రం విదల్చకపోవడం గమనార్హం. పేదల కొద్దిపాటి చందాలతో పోటీచేసి పెద్దలకు చుక్కలు చూపించారు మమ్దానీ. మేక్ అమెరికా గ్రేట్ అగైన్ వంటి జాతీయవాద నినాదాలతో రెండోసారి అధ్యక్ష పదవి చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ న్యూయార్క్‌లో మమ్దానీని ఓడించేందుకు గట్టిగా కృషిచేశారు. వివక్షాపూరిత ప్రచారాన్ని మమ్దానీ ప్రజా సంక్షేమ నినాదాలతో ఢీకొట్టారు. అమెరికా గొప్పదేశం కావాలంటే సామాన్యుల సమస్యలు నెరవేరడం తక్షణ అవసరమని సంక్షేమ హామీలతో సవాల్ విసిరారు. అణ్వస్త్రాల కన్నా ప్రజలకు అన్నవస్త్రాలు ముఖ్యమని చాటిచెప్పారు. కూడూ, గూడూ, గుడ్డ కావాలని దేశ నాయకత్వానికి గడ్డిపెట్టారు. శుష్క జాతీయవాద నినాదాలను ప్రజావాణితో ఎదుర్కొన్నారు. సంపన్న అమెరికాకు మరోసారి పేదల బాగోగులను గుర్తుచేసి గుణపాఠం చెప్పారు. ట్రంప్ విధానాలకు ఈ విజయ పరంపర చెంపపెట్టు లాంటిది. రిపబ్లికన్ ఉడుం పట్టులో బిగుసుకుపోయిన అమెరికాలో మారుతున్న ఆలోచనా ధోరణికి ఈ విజయాలు అద్దం పట్టాయి. ముఖ్యంగా అధ్యక్షుడు ట్రంప్ అనుసరిస్తున్న వలస వ్యతిరేక విధానాలపై నిరసనగా కూడా ఈ విజయాలను చూడాల్సి ఉంటుంది. ట్రంప్ రెండోసారి అధజకారం చేపట్టాక జరిగిన ఈ అతిపెద్ద ఎన్నికల ఫలితాలు డెమెక్రాట్లకు మంచి ఉత్సాహాన్ని ఇచ్చాయి. న్యూయార్క్‌ను మమ్దానీ గెలుచుకోవడంతో పాటు, న్యూజెర్సీ, వర్జీనియా గవర్నర్లుగా డెమోక్రటిక్ పార్టీకి చెందినవారే గెలవడం విశేషం. ట్రంప్ పార్టీ, ఆయన బృందం, మతవాదులూ మితవాదులు కలసికట్టుగా ముస్లిం వ్యతిరేకతను ఎంతగా రేపినప్పటికీ మమ్దానీ, హష్మీల విజయం ఆపలేకపోయారు. డెమోక్రాటిక్ పార్టీ తరఫున నగర మేయర్ అభ్యర్థిత్వానికి పోటీపడిన పదకొండుమందిని వెనక్కునెట్టి మమ్దానీ ఎన్నికకావడం మిగతా ప్రపంచాన్ని ఆకర్షించింది, ట్రంప్‌ను భయపెట్టింది. అతని విజయం ఖాయమని అర్థం అవుతున్నకొద్దీ ట్రంప్ దాడిహెచ్చింది, దూకుడు పెరిగింది. ఓటర్లకు మమ్దానీ మత, సైద్దాంతిక మూలాలను ట్రంప్ పదేపదే గుర్తుచేస్తూ, ఈ కమ్యూనిస్టు ఏలుబడిలో నగరం నాశనమైపోతుందని హెచ్చరించారు. వెయ్యేళ్ళ విఫలకమ్యూనిస్టు సిద్ధాంతాన్ని ఆచరణలోకితెచ్చి ఆర్థికంగా, సామాజికంగా నగరాన్ని భ్రష్టు పట్టిస్తాడన్నారు. మమ్దానీని ఎన్నుకుంటే నిధులివ్వకుండా నగరాన్ని నిలువునా మాడ్చేస్తానని కూడా పౌరులను ట్రంప్ బెదిరించారు. మమ్దానీ కనుక గెలిస్తే తమ పెట్టుబడిదారీ సమాజం మీద ఆ ప్రభావం అధికంగా ఉంటుందని ట్రంప్ భయం. పునాదిలోనే దానిని చిదిమేయడానికి తన పార్టీని ఈ ఎన్నికల్లో పోటీచేయనివ్వకుండా, డెమోక్రాటిక్ పార్టీ తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆండ్రూ కుమోకు మద్దతు ప్రకటించారు. డెమోక్రాటిక్ పార్టీ భవిష్యత్తును నిర్ణయించేది దాని నాయకత్వం కాదు, కార్మికవర్గమేనని బెర్నీశాండర్స్ మరోమారు గుర్తుచేస్తున్నారు. తన విజయాన్ని కారు చీకటిలో కాంతిరేఖగా మమ్దానీ అభివర్ణించడం సముచితం. రెండుపార్టీల మధ్యా పెద్ద తేడాలేకుండా ఘనీభవించిపోయిన అమెరికాలో సామాన్యుల సంక్షేమానికీ, శ్రేయస్సుకూ హామీపడుతున్న ఎజెండాతో కొత్త రాజకీయానికి మమ్దానీ తెరదీశారని చెప్పవచ్చు. వలసదారులను తరిమేస్తున్న రాజ్యంలో ఓ వలసదారుల సంతానం విజయం

---

# 38వరోజుకు చేరుకున్న అమెరికా షట్‌డౌన్

- సంక్షోభంలో లక్షలాది అమెరికలన్ జీవితాలు
- 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాల రద్దు




**వాషింగ్టన్,నవంబర్6:** అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఈ షట్‌డౌన్ దేశంలోని పలు విమానాశ్రయాలపై తీవ్ర ప్రభావం పడిన విషయం తెలిసిందే. షట్‌డౌన్ సమయంలో ఎలాంటి జీతం లేకుండా పనిచేస్తున్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, టీఎస్‌ఏ సిబ్బంది అనారోగ్య కారణాలతో విధులకు గైర్హాజర్ కావడంతో దేశవ్యాప్తంగా పలు విమానాశ్రయాలలో విమానాల రాకపోకలు ఆలస్యంగా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. విమాన సేవల్లో కోత విధించేందుకు సిద్ధమైంది. రద్దీ అత్యధికంగా ఉన్న 40 విమానాశ్రయాల్లో 10 శాతం విమానాలను రద్దు చేయనుంది. ఈ మేరకు ఆ దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. ఈ మార్పులు శుక్రవారం నుంచి అమల్లోకి రానున్నట్లు తెలిపారు. పరిమిత సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. పరిస్థితి మరింత దిగజారితే అదనపు ఆంక్షలు ఉంటాయని మంత్రి వెల్లడించారు. సేనేట్‌లో రిపబ్లికన్లు ప్రవేశపెట్టిన ఫెడరల్ నిధులకు చెందిన బిల్లుకు ఆమోదం దక్కక పోవడంతో అక్టోబర్ 1న అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ షట్‌డౌన్ నేటితో 38వ రోజుకు చేరుకుంది. దేశ చరిత్రలోనే అత్యధిక కాలం కొనసాగుతున్న షట్‌డౌన్‌గా ఇది చరిత్ర సృష్టించింది. ఈ షట్‌డౌన్‌తో లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ షట్‌డౌన్ కారణంగా అగ్రరాజ్యంలో ఆర్థిక సంక్షోభం తలెత్తింది. అక్టోబర్ 1 నుంచి ఇప్పటి వరకూ దాదాపు 7 బిలియన్ డాలర్లకుపైనే అంటే రూ. 62,195 కోట్లు నష్టం వాటిల్లింది. షట్‌డౌన్ ఎత్తివేసి పూర్వ పరిస్థితులు ఏర్పడినా అది తిరిగి పొందలేని నష్టమని నిష్పక్షపాతంగా పనిచేసే కాంగ్రెస్ బ్జడెట్ ఆఫీస్ కొత్త నివేదిక తెలిపింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే రాబోయే కాలానికి మరింత నష్టం ఏర్పడుతుందని పేర్కొంది. ఆహార సహాయంతోపాటు సామాన్య ప్రజల నిత్య జీవితంలోని కీలక అంశాలకు సంబంధించిన కార్యక్రమాలకు ప్రభుత్వ నిధులు కోతపడగా విమాన ప్రయాణాలలో ఆలస్యాలు, జీతం లేకుండా వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగులు, కార్మికులు పనిచేస్తుండడంతో ప్రజల జీవితాలపై ఈ షట్‌డౌన్ తీవ్ర ప్రభావాన్ని చూపిస్తోంది. ఇప్పటికీ ఇది ముగిసే అవకాశాలు కనిపించడం లేదు. సెప్టెంబర్ 30 తర్వాత ప్రభుత్వ బడ్జెట్‌కు అమెరికన్ పార్లమెంట్ ఆమోదం తెలియచేయకపోవడంతో ప్రభుత్వ వ్యవస్థలన్నీ స్తంభించిపోయాయి. సంక్షేమ కార్యక్రమాలకు తీవ్ర నిధుల కొరత ఏర్పడింది.

# అఫ్ఘాన్‌తో చర్చలకు ముందే పాక్ బెదిరింపులు

- చర్చలు ఫలించకుంటే యుద్ధం తప్పదన్న ఖవాజా ఆసిఫ్



**ఇస్లామాబాద్,నవంబర్6:** ఉద్రిక్తతలను పరిష్కరించుకునేందుకు గురువారం పాకిస్థాన్- అఫ్గానిస్థాన్ దేశాల మధ్య కీలకమైన శాంతి చర్చలు ప్రారంభం కానున్ననేపథ్యంలో చర్చల ప్రారంభానికి ముందే పాకిస్థాన్ రక్షణమంత్రి ఖవాజా ఆసిఫ్ కీలక వ్యాఖ్యలు చేశారు. నేటి చర్చలు ఫలించకపోతే తాలిబన్ల తో యుద్ధానికి వెళ్లాల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. శాంతిచర్చలు విఫలమైతే ఇరుదేశాల మధ్య పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారుతాయన్నారు. 'మా వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయి. శత్రువులు మమ్మల్ని ఎలా టా÷-గ్గ÷ట్ చేస్తారన్న దాన్ని బట్టి మా ప్రతిస్పందన కూడా తీవ్రస్థాయిలో ఉంటుంది. చర్చలు ఫలించకపోతే యుద్ధం జరిగి తీరుతుంది' అని ఖవాజా వ్యాఖ్యానించారు. మిలిటెంట్లకు కాబూల్ ఆశ్రయం కల్పిస్తోందని, సీమాంతర దాడులను ప్రోత్సహిస్తోందని పాక్ మంత్రి దుయ్యబట్టారు. అయితే ఖవాజా వ్యాఖ్యలను అఫ్గాన్ తీవ్రంగా ఖండించింది. సామాన్యులను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్ డ్రోన్ దాడులకు పాల్పడుతోందని మండిపడింది. కాగా టర్కీలోని ఇస్తాంబుల్ వేదికగా అఫ్గాన్-పాక్ మధ్య మూడోవిడత శాంతి చర్చలు జరగనున్నాయి. దీనికి ఖతార్, టర్కీ మధ్యవర్తిత్వం వహిస్తున్నాయి. అంతకుముందు దోహా, ఇస్తాంబుల్‌లో రెండు విడతల్లో జరిగిన శాంతి చర్చల్లో ఎలాంటి ఒప్పందాలు జరగలేదు. అఎ÷-గాన్ భూభాగాన్ని ఉపయోగించుకుంటున్న తెహ్రీక్-ఇ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ) ఉగ్రవాదులు.. పాక్ ఖైబర్ పఖ్తుంఖ్వాలోని ఓరక్‌జాయ్ జిల్లాలో ఇటీవల దాడులు చేశారు. ఈ దాడుల్లో లెఫ్టినెంట్ కల్నల్, మేజర్ సహా 11 మంది సైనికులు మరణించారు. ఈ నేపథ్యంలోనే అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో పేలుళ్లు చోటుచేసుకున్నాయి. ఈ పేలుళ్లకు పాకిస్థాన్ కారణమని తాలిబన్ ప్రభుత్వం ఆరోపించింది. ఈ క్రమంలోనే తాలిబన్ సైన్యం పాకిస్థాన్‌పై దాడులకు దిగింది. దాంతో పాకిస్థాన్ ఎదురుదాడులు జరిపింది. ఈ ఘర్షణల్లో ఇరువైపులా భారీ ప్రాణనష్టం జరిగింది.

---



# నాకే ఈ పరిస్థితి ఎదురయితే..

- సామాన్యుల గతేం కాను: మెక్సికో అధ్యక్షురాలు

**న్యూఢిల్లీ,నవంబర్6:** మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా సీన్‌బామ్ నడిరోడ్డుపై లైంగిక వేధింపులకు గురైన విషయం తెలిసిందే. మిచొకాన్‌లో ప్రజలతో మాట్లాడుతుండగా.. వెనుక నుంచి వచ్చిన ఓ వ్యక్తి బహిరంగంగా తాకుతూ ఆమెను ముద్దుపెట్టుకోవడానికి ప్రయత్నించాడు. దేశ అధ్యక్షురాలు నడిరోడ్డుపై లైంగిక వేధింపులు ఎదుర్కోవడం కలకలం సృష్టించింది. ఈ ఘటనపై క్లాడియా తాజాగా స్పందించారు. ఈ మేరకు తనపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు పెట్టారు. ఈ ఘటన మెక్సికోలో మహిళలు ఎదుర్కొంటున్న వేధింపులను ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. 'పురుషాధిక్యత, లైంగిక వేధింపులతో దేశంలోని మహిళలు ఇప్పటికీ ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈరోజు దేశ అధ్యక్షురాలైన నాకే ఇలా జరిగితే.. మన దేశంలోని యువతుల పరిస్థితి ఏంటి మహిళలవ్యక్తిత్వాన్ని దుర్వినియోగం చేసేహక్కు ఏ వ్యక్తికీ లేదు' అని క్లాడియా పేర్కొన్నారు.

# మమ్దానీ విజయం జీర్ణించుకోలేక పోతున్న ట్రంప్

- ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరిక



**న్యూయార్క్,నవంబర్6:** న్యూయార్క్ మేయర్‌గా మమ్దానీ విజయం సాధించడాన్ని అధ్యక్షుడు ట్రంప్ జీర్ణించుకోలేక పోతున్నారు. ఎందుకంటే మమ్దానీ ఓటమికి శయశక్తుల కృషి చేశారు. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని ట్రంప్ ఆందోళన వ్యక్తంచేశారు. 34 ఏళ్ల జోహ్రాన్ మమ్దానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ను సవాల్ చేసి మరీ విజయం సాధించాడు. విజయం అనంతరం మమ్దానీ చేసిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని, ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని విమర్శించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 2024, నవంబర్ 5న ఏర్పడిన తన ప్రభుత్వం పునరుద్ధరించిందని చెప్పారు. ఇప్పుడు న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయామని అన్నారు. అయితే తాము దానిని జాగ్రత్తగా చూసుకుంటామని చెప్పారు. ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో నిర్వహించిన అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించిందని ట్రంప్ చెప్పుకొచ్చారు. అయితే ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుందని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు.

# ప్రభుత్వం ఆశాలకు ఫిక్స్ వేతనం18 వేలు నిర్ణయించాలి

- ఆశాలకు పనిభారం, టార్గెట్స్ తగ్గించాలి
- సిఐటియు జిల్లా అధ్యక్షులు
- చినపాక లక్ష్మీనారాయణ





నల్గొండ, నవంబర్ 06 : దేశవ్యాప్తంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశా వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిక్స్18 వేల వేతనం నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ( సిఐటియు) నల్గొండ జిల్లా 5వ మహాసభ సుజాత, సునీత ,జయమ్మల అధ్యక్ష వర్గంగా జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్లతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం కనీస వేతనం 26 వేల ఇవ్వాల్సి ఉండగా 9,500/- పారితోషకాలు మాత్రమే ఇస్తూ ఆశాల శ్రమను ప్రభుత్వాలే దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఆశాలకు ఒకే జాబ్ చార్ట్ ఉండాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని, ఎన్ హెచ్ ఎం స్కీము ను బలోపేతం చేయాలని అనేక ఉద్యమాలు ఆశాలు చేశారని, మోడీ ప్రభుత్వం మాత్రం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మిక వర్గాన్ని మరింత దోపిడీ చేయడానికి అవకాశం ఇచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఆశాలు పనిచేయడం లేదని వాళ్ళు పారితోషకాలు తగ్గించాలని చూస్తున్నారని అదే జరిగితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.టీవీ స్పుటం డబ్బాలు,ఏఎన్ సి టార్గెట్స్, సబ్ సెంటర్ డ్యూటీలు,పల్లె దావకాన లో ఊడ్చే పని,టాయిలెట్ లో నీళ్లు పెట్టడం,ఆన్లైన్ వంటి పనులతో వేధింపులు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవి మానుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమవుతామని హెచ్చరించారు.లెప్రసీ పెండింగ్ బిల్లులు, ఎన్నికల డ్యూటీల డబ్బులు వెంటనే ఇప్పించాలని కోరారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం 35 మందితో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డి మహేశ్వరి, కార్యదర్శిగా టి వెంకటమ్మ, కోశాధికారిగా ఎద్దుల సునీత తోపాటు 12 మంది ఆఫీస్ బేరర్స్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న,జిల్లా నాయకులు,పి సైదులు, అవుట రవీందర్,పోలే సత్యనారాయణ,అద్దంకి నరసింహ,ఆశా యూనియన్ నాయకులు రమావత్ కవిత,బి సౌజన్య, స్వర్ణ, వజ్రమ్మ ప్రేమలత,జ్యోతి, భాగ్యమ్మ మణెమ్మ,ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం వహించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేయండి

- బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు ధరణి రాజేష్




భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం
ఆదిలాబాద్ జిల్లా
Dharani Rajesh
Date 06-11-2025

ఉట్నూర్/ ఆదిలాబాద్, నవంబర్ 06 : ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ ఆదేశాల మేరకు గురువారం ఐటీడీఏ కార్యాలయంలో పి ఓ యువరాజ్ మార్మట్ ను ఉట్నూర్ మాజీ ఎంపీపీ, మండల అధ్యక్షులు పంద్రా జైవంత్ రావు బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ నాయకులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ధరణి రాజేష్ మాట్లాడుతూ ఉట్నూర్ మండల కేంద్రంలో స్థానిక కె బి ప్రాంగణంలో ఏకలవ్య మోడల్ స్కూల్ లో నిన్న రాత్రి విద్యార్థులు అందించిన సమాచారం ప్రకారం గత వారం రోజుల నుండి తినే ఆహారంలో పురుగులతో కూడిన ఆహారం వండడం కుళ్ళిపోయిన కూరగాయలు వండడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని అన్నారు అక్కడ పనిచేస్తున్న సిబ్బంది మెనూ ప్రకారం భోజనం అందించకుండా విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్నారని తెలిపారు అక్కడ ఉన్న సిబ్బంది మాత్రం నెయ్యితో పాటు చపాతీలు చేసుకుని తింటూ కాలం గడుపుతు విద్యార్థులకు అన్యాయంచేస్తున్నారనిఅన్నారు.విద్యార్థులకు పౌష్టిక ఆహారంకు దూరం చేయడంతో విద్యార్థులు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు. అక్కడున్న సిబ్బంది విద్యార్థులకు ఏదైతే కాస్మోటిక్ చార్జెస్ డబ్బులను కూడా విద్యార్థులకు అందడం లేదని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారనీ తెలిపారు.ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ఇలాంటి అధికారుల పై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేసి విద్యార్థులకు సరైన పౌష్టికాహారం అందించి న్యాయం చేయాలని బి ఆర్ ఎస్వీ తరుపున పీ ఓ ఉట్నూర్ ఐ టి డి ఏ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కోలా సత్తన్న, దూట మహేందర్, యువజన విభాగం మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ముజీబ్, క్రాంతి కుమార్, అజ్మీరా జయచంద్ర,సాజిద్, సిద్ధికి, పొన్నం సాయికుమార్, కోటేష్, బొడ్డు నరేష్, సోహైల్ తదితరులు పాల్గొన్నారు.

# 42శాతం రిజర్వేషన్లు సాధించేదాకా పోరాటం ఆగదు

- బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉష




పెద్దపల్లి, నవంబర్ 06 : రాజకీయాల్లో బహుజనులకు 42శాతం రిజర్వేషన్లు సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతామని బిసి జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ దాసరి ఉష స్పష్టం చేశారు. 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ గురువారం మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహం ఎదుట బీసీ మౌనదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దాసరి ఉష మాట్లాడుతూ, బీసీలందరూ తమ శక్తిని చాటే సమయం వచ్చిందని, ఐక్యతను చాటి ఢిల్లీ వరకు రిజర్వేషన్ల నినాదాన్ని బలంగా వినిపించాలని పిలుపునిచ్చారు. 42శాతం రిజర్వేషన్ల సాధన కోసం రాజకీయ ఒత్తిడి పెంచాల్సిన ప్రాముఖ్యతను ఉష ఉద్ఘాటించారు. బిసిల హక్కులను కాలరా ంందుకు, ఎన్నికల టిక్కెట్లు లేదా చిన్న ప్రయోజనాల పేరిట ఐక్యతను విచ్ఛిన్నం చేయాలని కొందరు ప్రయతినిస్తున్నారని విమర్శించారు. ఇది ప్రభుత్వాలపై ఉద్యమం కాదని, బహుజనుల జీవన మనుగడ కోసం ఆరాటమని స్పష్టం చేశారు. జిల్లాలో ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో భాగంగా అన్ని వర్గాలతో కలిపి కమిటీని నియమించినట్లు ఆమె తెలిపారు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటుగా నల్లవెల్లి శంకర్, జిల్లా మహిళా కన్వీనరుగా సిరవేన స్వప్న, జిల్లా కన్వీనర్లుగా సలేంద్ర కొమరయ్య యాదవ్, బోల్లం భూమేష్, గుడ్ల సమ్మయ్య, మీడియా ఇన్చార్జిగా అబ్దుల్ మాలిక్ నియమితులయ్యారు. మౌనదీక్షలో వివిధ సంఘాల నాయకులు నల్లవెల్లి శంకర్, శిలారపు పర్వతాలు యాదవ్, సలేంద్ర కొమురయ్య, సిలవేరు స్వప్న, మంద భాస్కర్ యాదవ్, శివంగారి సతీష్, తాండ్ర సదానందం. కావేటి రాజగోపాల్, బొంకూరి సురేందర్ సన్నీ, ఆక్కపాక తిరు పతి, కొంకటి శ్రీనివాస్, భూమేష్, మిట్టపల్లి శ్రీనివాస్, పోసాని శ్రీనివాస్, జ్యోతి, బిజెపి నేత సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


# ఈ ఆహారాలను రోజూ తీసుకుంటే మీ ఊపిరితిత్తులు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాయి



మన శరీర కణాలకు ఆక్సిజన్‌ను అందించడంతోపాటు శరీర భాగాల్లో పేరుకుపోయిన విష, వ్యర్థ వాయులను బయటకు పంపించడంలో ఊపిరితిత్తులు ఎంతో సహాయం చేస్తాయి. వీటి వల్ల శరీరంలోని క్రిములు బయటకు వెళ్లిపోతాయి. దీని వల్ల అనారోగ్యాలు రాకుండా ఉంటాయి. అయితే ప్రస్తుతం చాలా మంది ఊపిరితిత్తుల సమస్యలతో అవస్థలు పడుతున్నారు. ఇందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. ముఖ్యంగా కాలుష్యం వల్ల చాలా మందికి ఊపిరితిత్తుల సమస్యలు వస్తున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ఊపిరితిత్తులు వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయి. అలాగే పొగ తాగడం లేదా పొగ తాగేవారి పక్కన ఉండడం, దీర్ఘకాలికంగా మందులను వాడడం, మరీ చల్లగా ఉండే ఆహారాలను తీసుకోవడం, జంక్ ఫుడ్ అధికంగా తినడం వల్ల కూడా ఊపిరితిత్తుల వ్యాధులు వస్తున్నాయి. అయితే మనం రోజూ తీసుకునే ఆహారంలో పలు మార్పులు చేసుకుంటే దాంతో ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు.మనం రోజువారి ఆహారంలో వివిధ రకాల బెర్రీ పండ్లను తింటుంటే ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు, రాస్ప్బెర్రీలు బెర్రీ పండ్ల జాబితాకు చెందుతాయి. కనుక వీటిని రోజూ తింటుంటే ఎంతగానో మేలు జరుగుతుంది. ఈ పండ్లలో ఫ్లేవనాయిడ్స్, ఆంథోసయనిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. ఇవి ఊపిరితిత్తులను ఆరోగ్యంగా ఉంచడంలో ఎంతో దోహదం చేస్తాయి. అలాగే సిట్రస్ ఫలాలను రోజూ తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది. నారింజ, నిమ్మ, గ్రేప్ ఫ్రూట్ ఈ జాబితాకు చెందుతాయి. ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల్లో ఉండే కణాల వాపులను తగ్గిస్తుంది. దీని వల్ల ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడుతుంది. క్యాప్సికం, యాపిల్..ఎరుపు, పసుపు లేదా నారింజ రంగులో ఉండే క్యాప్సికంలను తింటున్నా ఉపయోగం ఉంటుంది. వీటిల్లో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరుస్తుంది. సీవోపీడీ అనే ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి ఇవి ఎంతగానో ఉపశమనాన్ని అందిస్తాయి. అలాగే రోజూ ఒక యాపిల్‌ను తింటున్నా కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగు పడుతుంది. వీటిల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఊపిరితిత్తుల కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. ఊపిరితిత్తుల పనితీరు మెరుగు పడేలా చేస్తాయి. కనుక ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ ఒక యాపిల్‌ను తప్పనిసరిగా తినాలి.చేపలు, పసుపు..వారంలో కనీసం 2 సార్లు చేపలను తింటున్నా కూడా ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉంటాయి. చేపల్లో ఉండే ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఊపిరితిత్తుల పనితీరును మెరుగు పరచడంలో సహాయం చేస్తాయి. అలాగే రోజూ రాత్రి పూట ఒక గ్లాస్ గోరు వెచ్చని పాలలో కాస్త పసుపు కలిపి తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. ఇక అల్లం లేదా వెల్లుల్లిని రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే మేలు జరుగుతుంది.

రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ కారకాలుగా పనిచేస్తాయి. దీని వల్ల ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ తగ్గుతుంది.

# శరీరంలో కఫం అధికంగా చేరి అవస్థలు పడుతున్నారా



వాతావరణం చల్లగా ఉన్నప్పుడు లేదా సీజన్ మారినప్పుడు, చల్లని ఆహారాలను తీసుకున్నప్పుడు శరీరంలో సహజంగానే కఫం చేరుతుంది. దీన్నే శ్లేష్మం అని కూడా అంటారు. సాధారణంగా చాలా మంది తరచూ చల్లని ద్రవాలను తాగుతుంటారు. దీని వల్ల కఫం అధిక మొత్తంలో తయారవుతుంది. ఇది ఇబ్బందులకు గురి చేస్తుంది. శరీరంలో కఫం అధికంగా చేరడం వల్ల ముక్కు దిబ్బడతోపాటు దగ్గు, జలుబు వస్తాయి. కొందరికి జ్వరం వస్తుంది. చిన్నారులకు అయితే కఫం తరచూ వస్తుంది. కొన్ని రకాల మందులను వాడడం వల్ల కూడా ఈ సమస్య ఉంటుంది. కొందరికి కఫం శరీరంలో ఎల్లప్పుడూ ఉంటుంది. దీంతో వారు దగ్గుతూ ఉంటారు. లేదా తరచూ జలుబు చేస్తుంటుంది. అయితే శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు పలు చిట్కాలను పాటిస్తుంటే ఈ సమస్య నుంచి సులభంగా బయట పడవచ్చు. దీంతో శ్వాసకోశ వ్యవస్థ సైతం ఆరోగ్యంగా ఉంటుంది.శరీరంలో కఫం అధికంగా ఉన్నవారు రోజూ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. అల్లం, కమోమిల్, పెప్పర్‌మింట్ వంటి హెర్బల్ టీలను సేవిస్తున్నా ఫలితం ఉంటుంది. గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం కలిపి తరచూ తాగుతున్నా కూడా ఉపయోగం ఉంటుంది. వీటి వల్ల శరీరంలో కఫం కరిగిపోతుంది. అలాగే చికెన్ సూప్ లేదా కూరగాయల సూప్‌ను తాగుతుండాలి. వీటిల్లో ఉండే ఎలక్ట్రోలైట్స్ వల్ల కఫం కరుగుతుంది. అలాగే కఫాన్ని కరిగించడంలో అల్లం కూడా మేలు చేస్తుంది. ఇందులో యాంటీ హిస్టామైన్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి అధికంగా ఉన్న కఫాన్ని బయటకు పంపించడంలో సహాయం చేస్తాయి. అలాగే ఉల్లిపాయలు, వెల్లుల్లి కూడా ఈ సమస్యను తగ్గిస్తాయి. రోజూ ఉదయాన్నే రెండు పచ్చి వెల్లుల్లి రెబ్బలను తింటుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది.

ఉల్లి, వెల్లుల్లి, పసుపు..రోజూ ఆహారంలో పచ్చి ఉల్లిపాయలను తింటున్నా మేలు జరుగుతుంది. వెల్లుల్లి, ఉల్లిపాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తాయి. దీని వల్ల శరీరంలో అధికంగా కఫం ఉత్పత్తి కాకుండా అడ్డుకోవచ్చు. అలాగే మన వంట ఇంట్లో ఉండే పసుపు కూడా ఈ సమస్య నుంచి మనల్ని బయట పడేలా చేస్తుంది. పసుపులోనూ శక్తివంతమైన యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి ఊపిరితిత్తుల వాపులను తగ్గిస్తాయి. దీంతో శ్వాసకోశ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. పాలలో పసుపు కలుపుకుని రాత్రి పూట తాగుతుంటే ఉపయోగం ఉంటుంది. పసుపును గోరు వెచ్చని నీటిలో వేసి కలిపి కూడా తాగవచ్చు. అలాగే తరచూ కారం తినే వారిలోనూ కఫం చేరదు. ఎండు మిర్చి లేదా ఎండు కారం తింటే క్యాప్సెయిసిన్ అనే సమ్మేళనం అధికంగా లభిస్తుంది. ఇది శరీరంలోని కఫాన్ని కరిగిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులను తొలగిస్తుంది. దీంతో శ్వాసకోశ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది.ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు..ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే ఆహారాలను తింటున్నా కూడా ఉపయోగం ఉంటుంది.

# సింగరేణి కంపెనీ స్థాయి కల్చరర్ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన తాళ్ళపల్లి నారాయణ






రామగిరి/పెద్దపల్లి, నవంబర్ 06 : సింగరేణి కంపెనీ స్థాయి కల్చరర్ పోటీలు మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియా లో ఈనెల 3 తేదీ నుండి 5వ తేదీ వరకు జరిగిన కంపెనీ స్థాయి లెవెల్ కల్చరల్ మీట్ లో తాళ్ళపల్లి నారాయణ సింగిల్ ఫోక్ పర్ఫామెన్స్ లో మొదటి స్థానం మరియు గ్రూప్ పర్ఫామెన్స్ ఫోక్ లో ద్వితీయ స్థానం సాధించడం జరిగింది. ఈ డిసెంబర్ 10 నుండి 12 వరకు నాగపూర్ జరిగే కోల్ ఇండియా కల్చరల్ పోటీలకు ఆర్జి 3 సివిల్ డిపార్ట్మెంట్ లో జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తు సింగరేణి తరుపున ఎంపిక అయిన తాళ్లపల్లి నారాయణ గౌడ్ కు పలువురు అభినందనలు తెలియజేశారు. కోల్ ఇండియాలో కూడా మొదటి స్థానం సాధించి సింగరేణి పేరు ప్రతిష్టలు కోల్ ఇండియా లెవెల్ లో చాటి చెప్పాలని కోరడం జరిగింది.ం

# రామగుండం సి.పి ఆదేశాల మేరకు

- షీ టీం అవగాహన సదస్సు



పెద్దపల్లి. నవంబర్.06: రామగిరి, సెంటినరీ కాలనీ, కల్వచర్ల లోని. జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఎవరైనా చెడు గా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలాని, మరియు వాటి నుంచి ఎలా బయటపడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్ ,హెడ్ మాస్టర్ సరళ. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చోరీ కేసును ఛేదించిన ఎస్సై ప్రవీణ్ కుమార్

- నిందితుడి రిమాండ్




ధర్మారం,నవంబర్ 06 : పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం కటికెనపల్లి గ్రామానికి చెందిన బోనగిరి వెంకటేశం తన ఇంటిలో దొంగ తనం జరిగినది అని స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ నేరస్తుడు గడమల్ల సదన్ కుమార్ అను వ్యక్తి ని పట్టుకుని దొంగలించిన వస్తువులు ఒక జత బంగారు మాటీలు బరువు అందాద పావు తులం , ఒక బంగారు రింగు బరువు అందాజా పావు తులం, ఒక వెండి బ్రాస్లెట్ బరువు అందాజా 2 తులాలు , రెండు వెండి గొలుసులు బరువు అందాజా 4 తులాలు , ఒక జత వెండి పట్టీలు బరువు అందాజా 2 తులాలు , 20 వెండి లక్ష్మి దేవి బిళ్ళలు బరువు అందాజా 2 తులాలు మరియు ఒక లాప్ టాప్ ను సీజ్ చేసి నిందితుడిని రిమాండ్ కు తరలించారు.

# రోడ్ సేఫ్టీ పనులను పరిశీలించిన అధికారులు



పెద్దపల్లి. నవంబర్. 06 : పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ అయ్యప్ప టెంపుల్ వద్ద రోడ్ డెవలప్మెంట్ పనులను మున్సిపల్,ఆర్టీసీ మరియు ట్రాఫిక్ పోలీస్ అధికారులతో కలిసి బస్టాండ్ స్థలంను పరిశీలించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ. జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డీసీపీ అధ్యక్షతన గత నెల 30వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జరిగిన రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశం సందర్భంగా. పట్టణంలోని బస్టాండ్ మరియు అయ్యప్ప టెంపుల్ వద్ద ఆర్టీసీ బస్సులు ఫ్రీ లెఫ్ట్ వెళ్లే విధంగా కార్లు మోటార్ సైకిల్ వాహనదారులు ఎలాంటి ప్రమాదాల బారిన పడకుండా వెళ్లే విధంగా రోడ్ వెడల్పు చేయుటకు అధికారులతో స్థల పరిశీలన చేయడం జరిగిందని అన్నారు.త్వరలోనే ఆర్ టీ సి.ఉన్నత అధికారులతో మాట్లాడి పనులు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ ,ఏఈ సతీష్,టౌన్ ప్లానింగ్ అధికారులు నరేష్,వినయ్ కిరణ్,గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం,పెద్దపల్లి స్టేషన్ మాస్టర్ కె ఆర్ రెడ్డి,ట్రాఫిక్ సిఐ అనిల్ కుమార్, ఎలక్ట్రికల్ ఏఈ జగదీష్ మరియు లైన్మెన్లు పాల్గొన్నారు.ం

# తృటిలో తప్పిన ప్రమాదం



వెంకటాపూర్, నవంబర్ 06 : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం కేంద్రం లోని తాళ్ల పాడు క్రాస్ వద్ద లక్ష్మీదేవి పేట గ్రామానికి మద్యం షాపుకు బొలెరో వాహనంలో మద్యం పెట్టెల తో పెట్టెల తో వెళు తున్న వాహనం అధిక లోడు కావడం తో ఎక్సెల్ రాడ్ విరిగి తృటిలో ప్రమాదం తప్పింది.ఇప్పటికి మూడు సార్లు రాడ్ విరిగినట్టు సమాచారం.. అయినా పట్టింపు లేని యాజమాన్యం అని పలువురు అంటున్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన

**మెదక్ నవంబర్ 6**

గురువారం మెదక్ టౌన్‌లోని ఇందిరా గాంధీ స్టేడియంలో "సైబర్ జాగృత దివస్" సందర్భంగా జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు సైబర్ డియస్పి. శ్రీ. సుభాష్ చంద్ర బోస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్టేడియంకు వచ్చే వాకర్స్ అసోసియేషన్ వారు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఐ అమర్ మాట్లాడుతూ, రోజురోజుకీ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా వేగంగా పెరుగుతున్నాయని, చిన్న పొరపాట్లు కూడా పెద్ద నష్టాలకు దారితీసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఇంటర్నెట్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ ట్రేడింగ్ మరియు బ్యాంకింగ్ సేవలను వినియోగించే సమయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ప్రజలు ఎక్కువగా మోసపోతున్న ముఖ్యమైన మూడు రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు:ఫేక్ ట్రేడింగ్ ప్లాట్ఫార్మ్స్ తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పెట్టుబడులు దోచుకునే



నకిలీ ట్రేడింగ్ యాప్‌లు, వెబ్‌సైట్‌ల గురించి వివరించారు.ఫేక్ ఐపిఓ స్కామ్స్ ప్రసిద్ధ కంపెనీల పేరుతో నకిలీ ఐపిఓఐపిఓలు చూపించి ప్రజలను మోసం చేసే పద్ధతులు వివరించారు. ఆన్‌లైన్‌లో పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో మొదట చిన్న మొత్తంలో పెట్టుబడి అడిగి, అధిక లాభలను వస్తాయని నమ్మబలికి తరువాత పెద్ద మొత్తాలు వసూలు చేసే మోసాలగురించి వివరించారు.ప్రజలు ఇలాంటి మోసాల బారిన పడకుండా ఉండటానికి కింది జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు:గుర్తు తెలియని లింకులు లేదా యాప్‌లను డౌన్‌లోడ్ చేయకూడదు.బ్యాంక్ ఓటీపీ లు, వ్యక్తిగత వివరాలు ఎవరికీ ఇవ్వకూడదు.నమ్మదగని ఆఫర్లు లేదా ఉద్యోగ ప్రకటనలను నమ్మకూడదు.సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కి కాల్ చేయాలి లేదా డబ్ల్యూ డబ్ల్యూ సైబరక్రైమ్.గవర్నమెంట్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలి.ఈ కార్యక్రమంలో సైబర్ వారియర్ సిబ్బంది శ్రీ .సయ్యద్ మరియు సతీష్ మరియు సాయిబాబా పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీల్లో పాపన్నపేటకు ప్రోత్సాహక బహుమతి



**పాపన్నపేట,నవంబర్,6 :** హైదరాబాదులో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కళా ఉత్సవ్ జానపద నృత్య పోటీల్లో పాపన్నపేట ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి దక్కింది, ఈ పోటీల్లో రాష్ట్రవ్యాప్తంగా 28 జిల్లా జట్లు పాల్గొన్నాయి, బహుమతి పొందిన పాపన్నపేట జట్టుకు హైదరాబాద్లో గురువారం సాయంత్రం జరిగిన ఒక కార్యక్రమంలో ఏఎస్పీడి రాజీవ్ ప్రశంస పత్రాలు, మెడల్స్ అందించారు, పాపన్నపేట ఉన్నత పాఠశాలకు రాష్ట్రస్థాయిలో ప్రోత్సాహక అందడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ సంతోషం వ్యక్తం చేశారు.

# విద్యా రంగంలో మరో మైలురాయిని చేరుకున్న సంగని రాజు



**సంగారెడ్డి,నవంబర్,6, :** ది మాస్టర్ మైండ్స్ స్కూల్స్, ఓక్రీ ఇంటర్నేషనల్ స్కూల్స్ మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ చైర్మన్ సంగని రాజు విశిష్ట గౌరవాన్ని అందుకున్నారు. అమెరికాలోని మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ నుండి డాక్టరేట్ ఇన్ మాథమెటిక్స్ మరియు "విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ ఆఫ్ ది



ఇయర్" అవార్డు లభించాయి.విద్యా రంగంలో నాలుగు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న రాజు కృషికి ఈ గౌరవం లభించింది. గణిత బోధనలో తన ప్రస్థానం ప్రారంభించి, విద్యార్థుల మేధస్సును మలచడంలో, సమగ్ర విద్యా విధానాన్ని ప్రోత్సహించడంలో ఆయన చూపిన కృషి అపారమైనది.ఈ ప్రతిష్టాత్మక గుర్తింపుల సందర్భంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాజును అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజు , "విద్య అనేది కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాదు. అది బాధ్యతగల, ధైర్యవంతమైన భవిష్యత్ పౌరులను తీర్చిదిద్దే ప్రక్రియ," అని తెలిపారు.మేరిలాండ్ స్టేట్ యూనివర్శిటీ డాక్టరేట్ మరియు విజనరీ ఎడ్యుకేషన్ లీడర్ అవార్డు లభించడం ద్వారా ఆయన జీవిత లక్ష్యం అయిన ప్రతీ విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడం అనే సంకల్పం మరింత బలపడిందని పేర్కొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సంస్థల సేవలు ప్రశంసనీయం



**హైదరాబాద్,నవంబర్,6,** శాంతి భద్రతల పరిరక్షణలో స్వచ్ఛంద సేవా సంస్థల సేవలు ప్రశంసనీయమని సుల్తాన్ బజార్ ఎస్.హెచ్.ఓ. నరసింహ అన్నారు. బజరంగ్ సేన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఆర్. లక్ష్మణ్ రావు, సమాజ సేవకులు రవియాదవ్ లో గురువారం ఇన్స్పెక్టర్ నరసింహను కలిసి ఘనంగా సత్కరించారు. పండుగలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా కృషి చేస్తున్న ఇన్స్పెక్టర్ కు సమాజిక సేవా కార్యక్రమాల్లో బజరంగ్ సేన అండగా ఉంటుందని ఎన్.ఆర్. లక్ష్మణ్ రావు తెలిపారు.

# జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో ఓటు ఫర్ నోటా కార్యక్రమం నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించిన , గొర్లపల్లి సురేష్, సూరన్న

**-ఇది ఒక స్ఫూర్తిదాయకమైన ఉద్యమం**

**- ఓటు ఫర్ నోటా ఉద్యమం**

**-పూర్తిగా చదవండి.**

**హైదరాబాద్ నవంబర్ 6**

స్వతంత్ర భారతదేశంలో పార్టీలు గెలుస్తున్నాయి కానీ ప్రజలు గెలవడం లేదు.నాయకత్వపు లక్షణాలు లేని చరాజకీయ నాయకులు అసెంబ్లీలో పార్లమెంటులో వెళ్తున్నారు.

డబ్బుతో గెలిచిన నాయకులు సమాజంలో ఉన్న అవినీతిపై యుద్ధం చెయ్యగలరాఓటుకు నోటును ప్రోత్సహించే నాయకులు సమాజాన్ని మార్చగలరా?నాయకుల ప్రచారం పదవులకోసం మాత్రమే కానీ సమాజాన్ని మార్చాలనే ఉద్దేశం వారికి ఏమాత్రం లేదు.ఒకవైపు అవినీతి చేస్తున్న నాయకులు మరోవైపు రాజకీయ నాయకుల అవినీతిని చూస్తూ నోరుమూసుకుని గమ్మున ఉన్న ప్రజలఇంకొక వైపు కనీసం ఓటువేయడానికి కూడా సమయం కేటాయించనీ జనాలు ఓటు అడిగేవాడు దొంగ ఓటు వేసేవాడు ఇద్దరు దొంగలే అన్నట్టే ఉంది సమాజం తనవల్ల మారదు అని నాయకుడికి తెలుసు సమాజాన్ని మార్చలేడు అని ఓటర్లకు తెలుసు అయిన ఎన్నికలు వచ్చిన ప్రతిసారి రాజకీయ నాయకుడు రావడం దండం పెట్టడం గెలిస్తే ఏదో చేస్తాను అని చెప్పడం దానిని ఓటర్లు నమ్మడం నమ్మి మోసపోవడం తీర పార్టీలు మారడం అనేది వ్యసనంలా నేటి యువతలో అంటుకు పోయింది కాబట్టి ఓటర్లకు నోటా గురించి తెలుసుకోవాలి.

ఎవరు నచ్చకపోతే నోటా కైన వెయ్యండి కానీ ఇంట్లో కూర్చొని ఓటును దుర్వినియోగం వేయకండి రాజకీయ నాయకులు ఎందుకు నచ్చడం లేదో.రాజకీయ నాయకుల విధానం భారతదేశంలో ఎలా ఉందో నోటితో చెప్పకున్నా కానీ ఓటుతో చెప్పుకోవచ్చు అందుకే నోటా అనే ఆప్షన్ ఇచ్చారు.

దేశం గురించి కావచ్చు, దేశ రాజకీయాల గురించి బహిరంగంగా చర్చిస్తే దుమ్మెత్తిపోస్తారు అదే ఓటు ద్వార తెలియ జేస్తే చట్టసభల్లో ఓటు మీద నోటా మీద చర్చ జరుగుతుంది.కొందరికి కొన్ని సందేహాలు ఉంటాయి.నోటా కు ఓటు వేస్తే ఓటు వృధా అవుతుంది కదా వెయ్యడం ఎందుకు అని ప్రశ్నలు రావచ్చు...బరిలో మూడు బలమైన పార్టీలు ఉన్నప్పుడు గెలిచేది ఒక్కరని మనకు తెలిసినప్పటికీ కూడా మనం ఓటు వేస్తాముఓడిపోయినా పార్టీలకు మనం వేసిన ఓటు వృధా పోయినట్ల మరి?ప్రశ్నకు ప్రశ్నే సమాధానం ..నోటా కు జనాలు ఎక్కువగా ఓట్లు వేస్తే దేశం మొత్తం చర్చనీయంగా మారుతుంది నోటా కు ఓటు వేసేవారికి రాజకీయ నాయకులు ఎవరు నచ్చడం లేదా? ఎందుకు నచ్చడం లేదు? చాలామంది నిలబడిన పృటికీ నచ్చకపోవడానికి గల కారణాలు ఏంటి? అనే చర్చ ప్రారంభం అవుతుంది.ఓడిపోయినా పార్టీలు ఓడిపోయిన నాయకులు ఓటమికి గల కారణాలు ఏమిటో అని దీర్ఘలోచనలో




పడిపోయి నిజాలు తెలుసుకుంటారు.నోటా కు ఓటు వేస్తున్న ఓటర్లు కూడా ఎందుకు వేస్తున్నారో వారిని అడిగితే వారు కూడా నిప్పులాంటి నిజాలు చెప్తారు.సమాజంలో మార్పు కనిపించడం లేదంటే రాజకీయ నాయకులకు వేసిన ఓటు వృధా అవుతుంది అని స్పష్టం అవుతుంది.అదే ఓటు నోటా కు వేస్తే నాయకులమీద నాయకుల తీరుతెన్నులమీద పోరాటం చేసినవారం అవుతాము.నోటా కు ఓటు వేసినంత మాత్రన ఎవరో ఒకరు గెలిచి తీరాల్సిందే, కానీ నోటా కు ఎక్కువ ఓట్లు పడడం ద్వార సుప్రీం కోర్టులో కూడా చర్చ జరుగుతుంది.ఓటు వేయకుండా మౌనంగా ఉండకండి కనీసం నోటా కైన వెయ్యండి అని చెప్తున్నాం.నోటా అనే ఆప్షన్ ఎన్నికల సంఘం కూడా పెట్టింది అంటే దానికి ఎంతోకొంత గౌరవం ఉందని అర్థం చేసుకోవాలి.అసలు ఓటు వేయకుండా ఇంట్లో ఉండకండి కనీసం నోటా కైన వేసుకోవచ్చు అనే వెసులుబాటు ఎన్నికల సంఘం కలిపించినప్పుడు ఓటు వేయకుండా ఇంట్లో ఉంటే ప్రయోజనం ఏంటి?ఓటు హక్కును వినియోగించనివారి రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, ప్రభుత్వ పథకాలు, రద్దు చెయ్యాలి అంతమాత్రమే కాకుండా వారిని దేశం నుండి బహిస్కరించాలి.ఎవరికైనా ఓటు వెయ్యండి కానీ ఇంట్లో కూర్చొని ఓటు వేయకుండా ఉండకండి దశాబ్దా రాజకీయాలను పరిశీలిస్తే ఓటు ద్వార గెలిచిన రాజకీయ నాయకుల ఆస్తులు పెరిగాయి కానీ సమాజంలో మార్పులు జరగలేదు కాబట్టి ఓటు వేసేవారు వేటిరేఖత చూపడానికి నోటా నోటా కు ఓటు వెయ్యండి.దేశంలో కొత్త చర్చను ప్రారంభించండి - చర్చ కొత్తగా ప్రారంభం అయితే చట్టసభల్లో వెళ్ళేది ఖచ్చితంగా యువకులే. ఓటు ఫర్ నోట

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టని వారికి వారం రోజులు గడువు : వీపీ గౌతమ్



**నర్సాపూర్, నవంబర్ 06 :** ఇంకా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపట్టని వారికి వారం రోజులు గడువు ఇస్తున్నామని, వారం రోజుల తర్వాత కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టని యెడల లబ్ధిదారుల స్థానంలో వేరే లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించే విధంగా చూడాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని పెద్దచింత



కుంట గ్రామంతోపాటు కొల్చారం, కౌడిపల్లి మండలాలలో గల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పురోగతిని క్షేత్రస్థాయిలో రాష్ట్ర ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వీపీ గౌతమ్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో లబ్ధిదారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మేస్త్రీలు ఎక్కువ ఇండ్లు కాంట్రాక్ట్ తీసుకోవడం మూలంగా పనులు ఆలస్యంగా జరుగుతున్నాయని ఈ సందర్భంగా లబ్ధిదారులు వెల్లడించారు.

**– నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు..**

ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కార్యదర్శి వీపీ గౌతమ్ మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మార్క్ అవుట్ పనులు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. ఇంజనీరింగ్ అధికారులు, గృహనిర్మాణ శాఖ, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.మార్క్ అవుట్ పనుల్లో ఎటువంటి నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారులు ఇండ్లు నిర్మించుకునే సమయంలో ఇబ్బందులు తలెత్తితే నిర్మాణానికి అవసరమైన నిధులను మహిళ సంఘాల (స్వయం సహాయక సంఘాలు) ద్వారా లోన్ రూపంలో లబ్ధిదారులకు అందించాలని, లబ్ధిదారులు ఇండ్లు సమయానికి పూర్తి చేసుకునే అవకాశం లభిస్తుందని వెల్లడించారు.జీపీ, వార్డుల వారిగా సమావేశాలు నిర్వహించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులలో పురోగతిని తీసుకురావాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, హౌసింగ్ పీడీ మాణిక్యం, జెడ్పీ సీఈవో ఎల్లయ్య, డీఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్డీవో మహిపాల్ రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

**- -టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**

**హైదరాబాద్,నవంబర్,6, :** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది.లి గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రెడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.లి ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా



ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. లి ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటురాష్ట్రకార్యవర్గసభ్యులు,30జిల్లాలకార్యదర్శులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**- ఏన్కూర్ ఎస్సై సంధ్య**




**ఖమ్మం నవంబర్ 06:** టి జి ఆర్ జె సి రెసిడెన్షియల్ కాలేజ్ విద్యార్థులకు సైబర్ నేరాలపై ఏన్కూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై సంధ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరం జరిగిన గంటలోపు1930 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేసి ఫిర్యాదు చేయాలని, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని ఏన్కూర్ ఎస్సై సంధ్య తెలిపారు. అపరిచితులు లేదా అనుమానాస్పద కాల్స్ , సందేశాలకు మీ బ్యాంకు వివరాలు, వ్యక్తిగత వివరాలు తెలియజేయవద్దన్నారు. ఫోన్‌లో ఓటీపీ, అలాగే ఓఎల్ఎక్స్, పేటీఎం, ఫోన్ పే, గూగుల్ పే, ఈ–కేవైసీ అప్‌డేట్ వివరాలు అడిగితే ఎట్టిపరిస్థితుల్లోనూ చెప్పకూడదన్నారు. అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని,బలమైన పాస్‌వర్డ్‌లను తరచుగా మార్చాలన్నారు.

# వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు

**- అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం, నవంబర్ -6:** వెట్ ల్యాండ్ పరిరక్షణతో పర్యావరణానికి మేలు జరుగుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం నిర్వహించిన వెట్ ల్యాండ్ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ తో కలిసి పాల్గొన్నారు. వెట్ ల్యాండ్ కమిటీ బాధ్యతలు, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను కమిటీ సభ్యులకు జిల్లా అటవీ శాఖ అధికారి వివరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. వెట్ ల్యాండ్ గుర్తింపు, సంరక్షణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని కలెక్టర్ చైర్మన్ గా ఏర్పాటు చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రాథమికంగా నోటిఫై చేసేందుకు రాష్ట్రంలో 11 వేల 468 వెట్ ల్యాండ్ లను గుర్తించడం జరిగిందని, ఖమ్మం జిల్లాలో 467 వెట్ ల్యాండ్ లు 8 వేల 911 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్నట్లు తేలిందని అదనపు కలెక్టర్ తెలిపారు. చెరువులు, రిజర్వాయర్, కాల్వల ఫీడర్ చానెల్స్, మత్స్య శాఖ పరిధిలో ఉన్న ప్రణాళిక, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరిధిలో ఉన్న సమాచారం పరిగణలోకి తీసుకుంటూ జిల్లాలో ఉన్న చిత్తడి నేలలు ధృవీకరిం చాలని అన్నారు. చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం



ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూయాజమాన్యులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో కొన్ని పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు. చెన్నై మహానగరంలో ఇటీవల వచ్చిన భారీ వరదలకు చిత్తడి నేలలు సంరక్షించకపోవడం ప్రధాన కారణమని తేలిందని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావం మార్పుచేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు. రాష్ట్రం నుంచి మనకు వచ్చిన సమాచారం మేరకు క్షేత్రస్థాయిలో చిత్తడి నేలల్లో పర్యటించి స్థానిక పరిస్థితులపై నివేదిక సిద్ధం చేసి జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలను 6 నెలల లోపు నోటిఫై చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు, జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. చింతకాని మండలం పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తించాలని అన్నారు. రాబోయే మంగళవారం నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా వ్యవసాయ శాఖ డి.పుల్లయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా మత్స్య శాఖ అధికారి శివ ప్రసాద్, జిల్లా ఇరిగేషన్ అధికారి టి. వెంకట్రాం, డిప్యూటీ సిఇఓ కె. నాగపద్మజ, జిల్లా ఉద్యానవన అధికారి ఎం.వి. మధుసూదన్, ఇరిగేషన్ ఇఇ అనన్య, మధిర, వైరా మునిసిపల్ కమిషనర్లు ఏ. సంపత్ కుమార్, యు. గురులింగం, ఖమ్మం నగరపాలక సంస్థ హార్టికల్చర్ అధికారిణి బి.. రాధిక, అధికారులు, పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఫ్లవర్ మర్చంట్ యూనియన్



**ఖమ్మం నవంబర్ 06:** పేదింటి పూల వ్యాపారి కూతురు పెళ్లికి ఆర్థిక సహాయం నిత్యావసర వస్తువులు అందించిన ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కమిటీ సభ్యులు. గురువారం యూనియన్ ఖమ్మం టౌన్ కార్యాలయం నందు డి.శ్రీనివాస్ నాయక్ (లేటు) డి.మంగమ్మ కూమార్తె పెళ్ళి జరగనున్న సందర్భంగా రూ.15 వేల రూపాయలు నగదు, అరక్వింటా బియ్యం నిత్యావసర వస్తువులు అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు షేక్. మోయిన్, షేక్. ఖాజా మాట్లాడుతూ. గత 40 సంవత్సరాల నుండి కమాన్ బజార్ రావి చెట్టు దగ్గర పూల వ్యాపారం చేస్తున్న డి. శ్రీనివాస్ నాయక్ (లేటు) డి. మంగమ్మ నిరుపేద కుటుంబం పూల వ్యాపారంతో జీవనం కొనస్తున్నారని వారి కుమార్తె వివాహానికి ఆర్థిక సహాయం అందించామని ఈవిధమైన సాయ సహకారలు ఖమ్మం నగరంలో పూలవ్యారం చెస్తున్న వారికి అనేక విధాలుగా అందిస్తూ ఖమ్మం ఫ్లవర్ మర్చంట్ యూనియన్ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం టౌన్ ఫ్లవర్ మర్చంట్ యూనియన్ కోశాధికారి షేక్ షాబాజ్ అహ్మద్, జాయింట్ సెక్రెటరీ ఆర్.వెంకన్న, కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్, ఇంచార్జ్ షేక్ ఇస్మాయిల్, సిపిఐ నాయకులు దుంగ్రోతు. శేఖర్ నాయక్, షేక్. లాల్ బి తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ ర్యాగింగ్ పై మెడికల్ కాలేజ్ విద్యార్థులకు అవగాహన

**- టౌన్ ఏసీపీ రమణమూర్తి**






**ఖమ్మం నవంబర్ 6** ర్యాగింగ్ కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని అంధకారం చేసుకోవద్దని ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు. కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు యాంటీ ర్యాగింగ్ చట్టంపై అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మమత మెడికల్ కాలేజ్ విద్యార్థులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ విద్య వ్యవస్థలో ర్యాగింగ్ పై నిషేధం ఉందని, సీనియర్స్, జూనియర్స్ పట్ల ర్యాగింగ్‌కు పాల్పడం చట్టాన్ని అతిక్రమించినట్లే అవుతుందని అన్నారు. ఎవరైన విద్యార్థులు ర్యాగింగ్ లాంటి వికృత చేష్టలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని, ఈ చర్యల ద్వారా విద్యార్థుల భవిష్యత్తును ప్రమాదంలో పడే విధంగా వుంటుందని అన్నారు. విద్యార్థులు సహ విద్యార్థులపై ఎటువంటి వేధింపులు, దౌర్జన్యాలు, అసభ్య కార్యకలాపాలకు పాల్పడవద్దని ఎవరైన ర్యాగింగ్‌కు గురైతే తక్షణమే ప్రిన్సిపాల్, యాజమాన్యం లేదా పోలీసులకు సమచారం అందించాలని సూచించారు. ర్యాగింగ్ అనేది విద్యార్థుల భవిష్యత్తును మాత్రమే కాకుండా సమాజంపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతుందని కావున విద్యా సంస్థల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పోలీసులు కలిసి పనిచేసిప్పుడే ర్యాగింగ్ సంస్కృతిని పూర్తిగా నిర్మూలించగలుతామని పేర్కొన్నారు. చట్టాన్ని తెలుసుకొని భవిష్యత్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యాభ్యాసంపై దృష్టిని నిలిపి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని మీ తల్లితండ్రులకు మంచి పేరు తీసుకోరావాలన్నారు. తోటి విద్యార్థినుల పట్ల సోదరభావంతో కలిసిమెలిసి విద్యనుఅభ్యసించాలని, అత్యుత్సాహానికిపోయి జీవితాలను అంధకారం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ, ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ఖమ్మం నవంబర్ 06:** గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ ప్రాంతంలో వ్యక్తి మధ్యాహ్నం 3గంటలకు ప్రియదర్శిని డిగ్రీ కాలేజీ సమీపంలో ఎఫ్ సి ఐ బైపాస్ రోడ్డు, ఖమ్మం నందు మృతి చెంది ఉండగా, మృత దేహన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మార్చురి నందు భద్రపరచడం జరిగింది. అతని వయసు సుమారు 50–55 సం. ల మధ్య ఉండవచ్చు. ఎత్తు, సుమారు 5.8 అడుగులు, ఎరుపు రంగు కలిగి ఉన్నాడు. దీని గురించి ఎవరికి ఎలాంటి తెలిసినా ఈ క్రింది నెంబర్లకు ఖమ్మం త్రీ టౌన్ పోలీసులకు తెలియ చేయగలరు.

# విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కరించకుంటే ఆందోళనలు చేపడతాం

**- టి.జీ.యు.ఈ.ఈ.యు.**

**- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్.**

**ఖమ్మం : నవంబర్ 06:** విద్యుత్ శాఖ లో అనేక సమస్యలు ఉన్నాయని వీటి ద్వారా ఉద్యోగులు , కార్మికులు క్రింది స్థాయి కార్మికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని వీటిని తక్షణం పరిష్కరించుకుంటే ఆందోళన చేయనున్నట్లు తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధ కార్మిక సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఒక ప్రకటనలో తెలియపరిచినది . బి.పుష్ప రాణి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం లో ఖమ్మం జిల్లాలో క్రింది స్థాయి జూనియర్ లైన్మెన్ , జూనియర్ అసిస్టెంట్ పోస్టులు , సబ్ స్టేషన్ లలో ఆపరేటర్ ఖాళీగా ఉన్నాయని దీనిద్వారా పని భారం మిగతా వారిపై పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యూనియన్ తెలిపింది . కొత్త గా సబ్ స్టేషన్ నిర్మించే వాటిలో ఉద్యోగులను నియమించలేదని దీని ద్వారా కార్మికులు ఉద్యోగులు అధిక శ్రమ పడాల్సి వస్తుందని అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని , సెలవులు ఇవ్వకుండా కార్మికుల్ని , ఇబ్బందులకు గురి చేస్తున్నారని కమిటీ ఆరోపించినది . వెంటనే వీటి స్థానంలో నియామకాలు చేపట్టకపోతే ఖమ్మం స్.ఈ ఆఫీస్ ముందు ఆందోళనలు చేయనున్నట్లు కమిటీ తెలిపింది . సంస్థల్లో



వెంటనే అన్ని క్యాడర్ల ప్రమోషన్ ఇవ్వాలని కమిటీ డిమాండ్ చేసింది . కిందిస్థాయి కార్మికులకు కనీస వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని , అనేక సంవత్సరాలుగా వీరు పని చేస్తున్నారని , గత ప్రభుత్వాలు , యాజమాన్యాలు వీరికి తీవ్ర అన్యాయం చేశాయని కావున తక్షణం వీరి సమస్యల పరిష్కరించి , ఉపాధి కల్పించాలని , వారు విద్యుత్తు బిల్ కలెక్టర్లు , అన్మాన్ కార్మికులు , మీటర్ రీడర్లు , ఎస్పీఎం , స్టోర్ , కార్మికుల ఉన్నారని , వీరికి కనీస వేతనాలు 26 వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు . ఆర్టిజన్లనే గ్రేడ్ చేంజ్ చేసి వీరిని కన్వర్షన్ చేయాలని , తక్షణం ఖాళీ పోస్టర్లలో వీరిని భర్తీ చేయాలని ఆర్టిజన్ అనే పదం లేకుండా అందరిని సంస్థల్లో విలీనం చేసుకోవాలని కమిటీ విజ్ఞప్తి చేశారు . కొత్తగా సెక్షన్ ఆఫీసులు డివిజన్ ఆఫీసులు , రెవెన్యూ ఆఫీసులు వచ్చాయని వీటికి అనుగుణంగా క్షేత్రస్థాయి సిబ్బందిని , అదనపు పోస్టులు మంజూరు చేయలేదని , కాళీ పోస్టులే భర్తీ చేయకుండా కార్మికులని ఇబ్బందులుపెట్టి శ్రమ దోపిడికి గురి చేస్తున్నారని , తక్షణం అదనపు పోస్టులు సాంక్షన్ ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేశారు . భారీ చేరికలు , యూనియన్ పట్ల పోరాటాల పట్ల ఆకర్షితులై జూనియర్ లైన్మెన్లు మీటర్ రీడర్లు అన్ మేన్ కార్మికులు . బిల్లు కలెక్టర్లు , అనేకమంది యూని యన్ లో చేరారు . వీరికి జిల్లా నాయకులు అధ్యక్షులు పుష్ప రాణి , కార్యదర్శి కామినేని నాగేశ్వరరావు , వర్కింగ్ ప్రెసిడెంట్ దొడ్డా. వెంకటేశ్వరరావు , ఆర్టిజన్ల నాయకులు గంటా శ్రీనివాసరావు సత్తుపల్లి నాయకులు ఉగ్గం వెంకటేశ్వర్లు , శ్రీనివాసరావు , వైరా నాయకులు రాజేష్ , ఖమ్మం నాయకులు సీతయ్య , సత్యనారాయణ రెడ్డి , కమలాకర్ లు వీరికి యూనియన్ కండవా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు . వీరి కోసం యూనియన్ బలంగా పోరాడుతుందని రాబోయే రోజులలో శాఖ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల సమస్యల పరిష్కరించే వరకు నిరంతరం పోరాడుతుందని భవిష్యత్తులో జిల్లాలో ఉన్న ఉద్యోగులందర్నీ సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు పోరాటాలు చేయనున్నట్లు కమిటీ తెలిపింది . ఈ సమావేశంలో, రామయ్య , లాలయ్య , మధు , రామకృష్ణ , వీరయ్య , నరేష్ , మహిళా ప్రతినిధులు , రాధ , సంధ్య తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా సర్ధార్ వళ్ళబాయ్ పటేల్ జయంతి వేడుకలు

**రన్ పర్ యూనిటీలో పాల్గొన్న పోలీసులు**



**తనకల్లు నవంబర్ 06**

జాతీయ ఏకతా దివస్ (నేషనల్ యూనిటీ డే) సందర్భంగా,భారత ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని,తనకల్లు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం"రన్ ఫర్ యూనిటీ"కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు ఎస్సై గోపి నాథ్,హెడ్ కానిస్టేబుల్,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం ఉద్దేశ్యం–దేశ ఐక్యత,సమగ్రత,సోదరభావం గురించి ప్రజల్లో చైతన్యం కలిగించడం. ఈ సందర్భంగా ఎస్సైగోపినాథ్ మాట్లాడుతూ:–"మన దేశం యొక్క బలం ఐక్యతలోనే ఉంది. ప్రతి పౌరుడు సర్దార్ పటేల్ అడుగుజాడల్లో నడిచి దేశ సమగ్రతను కాపాడే బాధ్యత తీసుకోవాలి"అని పేర్కొన్నారు.

# దాతృత్వం చాటుకున్న బలరామ్ యాదవ్

**కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి 50 కుర్చీల వితరణ.**





**శేరిలింగంపల్లి:**కొండాపూర్ శ్రీరామ్ నగర్ కాలనీకి చెందిన బలరామ్ యాదవ్ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీ లో గల కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో కుర్చీలు లేక రోగులు వారి సహాయకులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి తన వంతుగా సహాయం చేసేందుకు ముందుకు వచ్చారు. బలరామ్ యాదవ్ అధ్వర్యంలో సమకూర్చిన 50 కుర్చీలను సన్నీయాదవ్ ,నాగరాజు యాదవ్ లు హాస్పిటల్ సూపరిండెంట్ చంద్రకృష్ణకు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రమేష్ యాదవ్,రాజమోహన్ రావు, కృష్ణ యాదవ్, అశోక్ పాల్గొన్నారు.

# భారత్ ఆల్‌రౌండ్ షో- నాలుగో టీ20లో ఘన విజయం




ఆస్ట్రేలియా టీ20 సిరీస్?లో భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఓవల్ వేదికగా తాజాగా జరిగిన నాలుగో టీ20లో టీమ్ఇండియా 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. భారత్ నిర్దేశించిన 168 పరుగుల లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా 18.2 ఓవర్లలో 119 రన్స్?కు ఆలౌటైంది. మిచెల్ మార్ష్ (30) టాప్ స్కోరర్. భారత్ బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 3, శివమ్ దూబె, అక్షర్ పటేల్ చెరో 2, బుమ్రా 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 8 వికెట్లకు 167 పరుగులు చేసింది. గిల్ (46 పరుగులు) టాప్ స్కోరర్. అభిషేక శర్మ (28 పరుగులు), శివమ్ దూబె (22 పరుగులు), సూర్యకుమార్ (20 పరుగులు), తిలక్ వర్మ (5 పరుగులు), జితేశ్ శర్మ (3 పరుగులు), సుందర్ (12 పరుగులు) విఫలమయ్యారు. చివర్లో అక్షర్ పటేల్ (21 పరుగులు) మెరుపులు మెరిపించాడు. ఆసీస్ బౌలర్లలో జంపా, ఎల్లిస్ తలో 3, జేవియర్, స్టొయినిస్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. కాగా, ఈ విజయంతో 5 టీ20ల సిరీస్?లో భారత్ 2–1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇరుజట్ల మధ్య ఐదో టీ20 మ్యాచ్ ఆదివారం జరగనుంది. తొలి టీ20 వర్షం కారణంగా రద్దైంది.

# జీసీసీ సెంటర్లలో హైదరాబాద్, బెంగళూర్లదే హవా




గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల అడ్డాగా హైదరాబాద్, బెంగళూర్ల హవా కొనసాగుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రతీ 10 జీసీసీల్లో 7 సెంటర్ల నాయకత్వం ఈ రెండు నగరాల ఆధారంగానే పనిచేస్తున్నది మరి. ఈ మేరకు బుధవారం క్వెస్ కార్ప్స్ 'ఇండియాస్ జీసీసీ–ఐటీ టాలెంట్ ట్రెండ్స్ 2025: న్యూ ఎంట్రెంట్స్ షేపింగ్ ఇండియాస్ క్యాపబిలిటీ ఎవల్యూషన్' పేరిట విడుదలైన నివేదిక తెలియజేసింది. నాయకత్వం దృష్టి ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరు వ్యాప్తంగానే ఉంటున్నదని స్పష్టం చేసింది. సంస్థాగతంగా కొత్త ఉద్యోగులు, సేవలు, సైప్లైల కోసం గత ఏడాదితో పోల్చితే 42 శాతం ఎక్కువగా అభ్యర్థనలు ఈసారి హైదరాబాద్ నుంచి పెరిగినట్టు ఈ నివేదిక తెలిపింది. 6–8 శాతం పోటీతత్వ ప్రీమియం ఇక్కడ ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. నిజానికి దేశవ్యాప్తంగా జీసీసీలను ఆకట్టుకుంటున్న నగరాల్లో హైదరాబాద్‌తోపాటు బెంగళూరు ముందు వరుసలో ఉంటున్నాయని ఎప్పట్నుంచే అనేక సర్వేలు చెప్తూనే ఉన్నాయి. ఈ క్రమంలో తాజా సర్వే అందుకు మరోసారి అద్దం పట్టింది. ఇదిలావుంటే బెంగళూరు ప్రతిభావంతులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తున్నది. ఈ క్రమంలోనే మార్కెట్ సగటును మించి ఇక్కడి వ్యయ సూచీ 8–10 శాతం పలుకుతున్నది. చెన్నై కూడా ఫైనాన్స్, రిస్క్, కంట్రోల్–ఓరియెంటెడ్ వర్క్ కోసం జీసీసీలకు ఓ చక్కని ఎంపికగా ఎదుగుతుండటం గమనార్హం. ఈ కోణంలో దాదాపు 94 శాతం రిటెన్షన్ లెవల్స్‌ను చెన్నై సొంతం చేసుకున్నది. దేశంలోని ప్రథమ శ్రేణి నగరాల్లో ఇదే అత్యధికం. అనలిటిక్స్, క్వాలిటీ అస్యూరెన్స్‌ల్లో పుణె బలపడుతుండగా.. ద్వితీయ శ్రేణి నగరాల్లో కొచ్చి, కోయంబత్తూర్, అహ్మదాబాద్, ఇండోర్ ముందు వరుసలో ఉన్నాయి. ఇదిలావుంటే 'ఇండియా న్యూ జీసీసీ టాలెంట్ ట్రెండ్స్ 2025: ఫ్రం కెపాసిటీ టు క్యాపబిలిటీ' ఆధారంగా మరో రిసెర్చ్ రిపోర్టును కూడా క్వెస్ కార్ప్స్ విడుదల చేసింది. ఇందులో టెక్నాలజీ వంటి కీలక రంగాల్లో నైపుణ్యం కొరత కనిపిస్తున్నట్టు తేలింది.

# దీప్తి శర్మ 'హనుమాన్ టట్టూ' గురించి అడిగిన ప్రధాని మోదీ



న్యూఢిల్లీ: మహిళల వన్డే వరల్డ్‌కప్ గెలిచిన హర్మన్‌ప్రీత్ నేతృత్వంలోని భారత బృందం బుధవారం ప్రధాని మోదీని ఆయన నివాసంలో కలిసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా అమ్మాయిలతో ప్రధాని మోదీ ముచ్చటించారు. వారి వద్ద నుంచి అనేక విషయాలను ఆయన రాబట్టారు. ప్లేయర్ ఆఫ్ ద టోర్నమెంట్ అవార్డు గెలిచిన దీప్తి శర్మకు మోదీ ఓ ప్రశ్న వేశారు. సోషల్ మీడియాలో వైరల్ అయిన 'హనుమాన్ టట్టూ' గురించి ఆయన అడిగారు. దానికి దీప్తి శర్మ బదులిస్తూ.. కష్టకాలంలో హనుమాన్‌ను స్మరించనున్నట్లు చెప్పింది. నా మీద నా కన్నా హనుమంతుడి మీద నమ్మకం ఉందని దీప్తి పేర్కొన్నది. కష్టాలు వచ్చినప్పుడు హనుమంతుడిని స్మరిస్తానని చెప్పింది. ఆ టైంలో ఆ సమస్య నుంచి బయటకు వచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపింది. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో జై శ్రీరామ్ అని రాసుకున్నావా అని మోదీ అడిగిన ప్రశ్నకు అవును అని ఆమె బదులిచ్చింది. వరల్డ్ కప్ టోర్నీలో ఓపెనర్ ప్రతీక రావల్ గాయపడ్డ విషయం తెలిసిందే. అయితే మోదీని కలిసేందుకు ఆమె వీల్‌చైర్‌పై వచ్చింది. ఇక జట్టును కలిసిన సమయంలో మోదీ ఆమె వద్దకు వెళ్లి మాట్లాడారు. కోన్ ఐస్‌క్రీం తీసుకువెళ్లి ఆమెకు అందజేశారు.

# నెలకు రూ.1 లక్ష సంపాదనే మీ టార్గెటా కాస్త ఇన్వెస్ట్‌మెంట్ ఉంటే



పట్టణ ప్రజలు తమ ఆరోగ్యం గురించి ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నారు. అందువల్ల స్పాలు, సెలూన్లు, మసాజ్ పార్లర్లకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. పెరుగుతున్న ఒత్తిడి కారణంగా, ప్రజలు విశ్రాంతి తీసుకోవడానికి 'స్పా'కు వెళతారు. ఈ వ్యాపారంలో ఫేషియల్స్, అరోమాథెరపీ, మసాజ్, మానిక్యూర్, పెడిక్యూర్, హైడ్రోథెరపీ అనేక ఇతర సేవలు ఉన్నాయి. మీ బడ్జెట్ పరిమితంగా ఉంటే, మీరు ఈ వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. 'స్పా' అనేది బాడీ మసాజ్, అరోమాథెరపీ, స్టీమ్ బాత్, ఫుట్ మసాజ్, ఫేషియల్స్ వంటి సేవలను అందించే వెల్నెస్ సెంటర్. వీటి ఉద్దేశం అందాన్ని పెంచడమే కాకుండా శారీరక అలసట నుండి ఉపశమనం పొందడం, రక్త ప్రసరణను మెరుగుపరచడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం కూడా. ఈ బిజినెస్ కోసం అనువైన ప్రదేశాన్ని నిర్ణయించుకోవడం ముఖ్యం. వాణిజ్య ప్రాంతం, జిమ్, యోగా సెంటర్ లేదా బ్యూటీ సెలూన్ దగ్గర 'స్పా' వ్యాపారాన్ని ప్రారంభించవచ్చు. పెట్టుబడి విషయానికి వస్తే.. మీరు ఈ వ్యాపారాన్ని చిన్న స్థాయిలో ప్రారంభించాలనుకుంటే, దాని ఖర్చు దాదాపు రూ. 1.2 లక్షల నుండి రూ. 3.5 లక్షల వరకు ఉంటుంది. మరోవైపు మిడ్–రేంజ్ స్పా ధర రూ. 4 నుండి 10 లక్షల వరకు, ప్రీమియం స్పా ధర రూ. 15 లక్షల నుండి 45 లక్షల వరకు ఉంటుంది. ఇందులో అద్దె, ఇంటీరియర్లు, బెడ్లు, టవల్స్, మసాజ్ ఆయిల్, సిబ్బంది జీతాలు, పెర్ఫ్యూమ్‌ల నుండి లైటింగ్ వరకు ప్రతిదీ ఉంటుంది. చిన్న పట్టణాల్లో మసాజ్ ఖర్చు సగటున రూ. 500 నుండి 1000 వరకు ఉంటుంది, పెద్ద నగరాల్లో అదే సేవ ఖర్చు రూ. 1200 నుండి 2800 వరకు ఉంటుంది. మీ స్పాకు రోజుకు 8 మంది కస్టమర్లు మాత్రమే వస్తే, మీరు రోజుకు ఒక్కో కస్టమర్‌కు దాదాపు రూ. 2,000 సంపాదించవచ్చు. ఈ మొత్తం నెలకు దాదాపు రూ. 4 లక్షలకు చేరుకుంటుంది. వ్యాపార ఖర్చులన్నీ చేసిన తర్వాత కూడా మీరు నెలకు రూ. 80,000 నుండి రూ. 1.2 లక్షల వరకు సంపాదించవచ్చు. పెద్ద స్పాలలో లాభాలు రూ. 2 నుండి 6 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ చేరుకోవచ్చు. స్పా నడపడానికి మీరు ట్రేడ్ లైసెన్స్, %+ూ% రిజిస్ట్రేషన్, అవసరమైతే ఫైర్ సేఫ్టీ %చీూజ% పొందాలి. సిబ్బంది పోలీసు ధృవీకరణ కూడా తప్పనిసరి.

# అమ్మకానికి ఆర్సీబీ మార్చి 31 వరకు కొత్త ఓనర్



న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్‌తో పాటు వుమెన్స్ ప్రీమియర్ లీగ్ విజేతలైన రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు ఫ్రాంచైజీని అమ్మకానికి పెట్టినట్లు తెలుస్తోంది. ఆ రెండు ఫ్రాంచైజీలకు చెందిన ఓనర్ కంపెనీ డియాజియో.. అమ్మకానికి చెందిన ప్రాసెస్‌ను మొదలుపెట్టింది. వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకు ఆ ప్రక్రియ పూర్తి అవుతుందని కూడా ఆ కంపెనీ విశ్వాసాన్ని వ్యక్తం చేసింది. ఐపీఎల్, డబ్ల్యూపీఎల్ ఫ్రాంచైజీల అమ్మకానికి చెందిన విషయాన్ని బుధవారం బాంబే స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు వెల్లించారు. రాయల్ ఛాలెంజర్స్ స్పోర్ట్స్ సంస్థలో వ్యూహాత్మక పెట్టుబడులకు చెందిన సమీక్ష జరుగుతున్నట్లు డియాజియో సంస్థ పేర్కొన్నది. ఆర్సీబీ లో ప్రస్తుతం యునైటెడ్ స్పిరిట్స్ కంపెనీ పెట్టుబడులు ఉన్నాయి. పెట్టుబడుల కోసం ఆర్సీబీని అమ్మే ప్రక్రియ మొత్తం 2026, మార్చి 31వ తేదీ వరకు ముగుస్తుందని అధికారులు చెబుతున్నారు. సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాలోని రెగ్యులేషన్ 30 ప్రకారం స్టాక్ ఎక్స్‌చేంజ్‌కు లేఖ రాసినట్లు డియాజియో, యూఎస్ఎల్ పేర్కొన్నాయి. ఆర్సీబీ ఫ్రాంచైజీని కొనుగోలు చేసేందుకు పలు కంపెనీలు ఆసక్తిగా ఉన్నట్లు కూడా తెలుస్తోంది. ప్రైవేట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీలైన అదానీ గ్రూపు, జీఎస్‌డబ్ల్యూ జిందాల్ గ్రూపు, ఆదార్ పూనావాలాకు చెందిన సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, ఢిల్లీలోని రవి జైపురియాకు చెందిన దేవయాని ఇంటర్నేషనల్ గ్రూపు ఆసక్తిగా ఉన్నట్లు తెలుస్తోంది.

# వెండి కొండల దేశాలు సిల్వర్‌ను అత్యధికంగా ఉత్పత్తి చేసే టాప్



వెండి ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న లోహం. ఆభరణాలతో పాటు ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, వైద్య పరికరాలలో కీలకం. 2025 డేటా ప్రకారం, వెండి ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన టాప్ 10 దేశాలను ఈ కథనం వివరిస్తుంది. ఈ దేశాలు తమ విస్తారమైన నిల్వలు, మైనింగ్ కార్యకలాపాలతో ప్రపంచ సరఫరాలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న వాటిల్లో వెండి ఒకటి. ఆభరణాలు, నాణేల తయారీకి మాత్రమే కాకుండా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, బ్యాటరీలు, వైద్య పరికరాలలో కూడా వెండి కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ టెక్నాలజీలు, పారిశ్రామిక అనువర్తనాలు విస్తరిస్తున్నం దున పెద్ద మొత్తంలో వెండిని ఉత్పత్తి చేసే దేశాలకు ఇది ఒక ప్రధాన ఆర్థిక వృద్ధి అవకాశంగా మారింది. 2025 తాజా డేటా ఆధారంగా వెండి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న ప్రపంచంలోని టాప్ 10 దేశాల జాబితా గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న వాటిల్లో వెండి ఒకటి. ఆభరణాలు, నాణేల తయారీకి మాత్రమే కాకుండా ఎలక్ట్రానిక్స్, సోలార్ ప్యానెల్స్, బ్యాటరీలు, వైద్య పరికరాలలో కూడా వెండి కీలక పాత్ర పోషిస్తుంది. గ్రీన్ టెక్నాల జీలు, పారిశ్రామిక అనువర్తనాలు విస్తరిస్తున్నందున పెద్ద మొత్తంలో వెండిని ఉత్పత్తి చేసే దేశాలకు ఇది ఒక ప్రధాన ఆర్థిక వృద్ధి అవకాశంగా మారింది. 2025 తాజా డేటా ఆధారంగా వెండి ఉత్పత్తిలో అగ్రగామిగా ఉన్న ప్రపంచంలోని టాప్ 10 దేశాల జాబితా గురించి ఇప్పుడు తెలుసుకునే ప్రయత్నం చేద్దాం..మెక్సికో 6,300 మెట్రిక్ టన్నులు: ప్రపంచంలోనే అతిపెద్ద వెండి ఉత్పత్తిదారుగా మెక్సికో ఉంది. విస్తారమైన వెండి నిల్వలు, మైనింగ్‌కు అనుకూలమైన నియంత్రణ వాతావరణంతో మెక్సికో ప్రపంచంలోనే అగ్రగామి వెండి ఉత్పత్తిదారుగా, ఆ దేశ వెండి ఉత్పత్తి ప్రపంచ సరఫరాలో ఆధిపత్యం చెలాయిస్తోంది. మెక్సికో వెండిలో ఎక్కువ భాగం బంగారం, జింక్ వంటి ఇతర లోహాలను తవ్వడం వల్ల ఉప ఉత్పత్తిగా దొరుకుతుంది. రెండో ప్లేస్‌లో చైనా 3,300 మెట్రిక్ టన్నులతో చైనా ఉంది. చైనా దాని పెద్ద పారిశ్రామిక స్థావరం, సమగ్ర మైనింగ్ కార్యకలాపాల కారణంగా రెండవ స్థానంలో ఉంది. ఇక్కడ వెండి ఎక్కువగా రాగి, సీసంతో ఉత్పత్తి చేస్తారు. ఎలక్ట్రానిక్స్, సౌర ఫలకాలకు దేశీయ డిమాండ్ కారణంగా దేశీయ వినియోగం, ఎగుమతులలో వెండి ప్రధాన పాత్ర పోషిస్తుంది. మెక్సికో 6,300 మెట్రిక్ టన్నులు: ప్రపంచంలోనే అతిపెద్ద వెండి ఉత్పత్తిదారుగా మెక్సికో ఉంది. విస్తారమైన వెండి నిల్వలు, మైనింగ్‌కు అనుకూలమైన నియంత్రణ వాతావరణంతో మెక్సికో ప్రపంచంలోనే అగ్రగామి వెండి ఉత్పత్తిదారుగా, ఆ దేశ వెండి ఉత్పత్తి ప్రపంచ సరఫరాలో ఆధిపత్యం చెలాయిస్తోంది. మెక్సికో వెండిలో ఎక్కువ భాగం బంగారం, జింక్ వంటి ఇతర లోహాలను తవ్వడం వల్ల ఉప ఉత్పత్తిగా దొరుకుతుంది. రెండో ప్లేస్‌లో చైనా 3,300 మెట్రిక్ టన్నులతో చైనా ఉంది. చైనా దాని పెద్ద పారిశ్రామిక స్థావరం, సమగ్ర మైనింగ్ కార్యకలాపాల కారణంగా రెండవ స్థానంలో ఉంది. ఇక్కడ వెండి ఎక్కువగా రాగి, సీసంతో ఉత్పత్తి చేస్తారు. ఎలక్ట్రానిక్స్, సౌర ఫలకాలకు దేశీయ డిమాండ్ కారణంగా దేశీయ వినియోగం, ఎగుమతులలో వెండి ప్రధాన పాత్ర పోషిస్తుంది. పెరూ 3,100 మెట్రిక్ టన్నులు.. పెరూ ఆర్థిక వ్యవస్థలో మైనింగ్ ఒక ప్రధాన భాగం. దాని స్థూల దేశీయ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతుంది. వెండి ప్రధాన ఎగుమతి. పెరూ దేశంలోని వెండి గనులు, ముఖ్యంగా ఆండీస్ ప్రాంతంలో ప్రపంచంలోనే అత్యంత ఉత్పాదకత కలిగిన గనులలో ఒకటి. వెండిని తరచుగా జింక్, సీసంతో కలిపి తవ్వుతారు. పెరూలో వెండిని తరచుగా రాగి గనులలో ఉప ఉత్పత్తిగా తీస్తారు. పోలాండ్ 1,300 మెట్రిక్ టన్నులు.. పోలాండ్ వెండి ఉత్పత్తి ఎక్కువగా %ఖ+ఎవీ% పోల్స్కా మిడ్జ్ మైనింగ్ కంపెనీ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రాగి, వెండి గనులలో ఒకదాన్ని నిర్వహిస్తుంది. పెరూ 3,100 మెట్రిక్ టన్నులు.. పెరూ ఆర్థిక వ్యవస్థలో మైనింగ్ ఒక ప్రధాన భాగం. దాని స్థూల దేశీయ ఉత్పత్తికి గణనీయంగా దోహదపడుతుంది. వెండి ప్రధాన ఎగుమతి. పెరూ దేశంలోని వెండి గనులు, ముఖ్యంగా ఆండీస్ ప్రాంతంలో ప్రపంచంలోనే అత్యంత ఉత్పాదకత కలిగిన గనులలో ఒకటి. వెండిని తరచుగా జింక్, సీసంతో కలిపి తవ్వుతారు. పెరూలో వెండిని తరచుగా రాగి గనులలో ఉప ఉత్పత్తిగా తీస్తారు. పోలాండ్ 1,300 మెట్రిక్ టన్నులు.. పోలాండ్ వెండి ఒకదాన్ని నిర్వహిస్తుంది. బొలీవియా 1,300 మెట్రిక్ టన్నులు.. బొలీవియా వెండి ఉత్పత్తిలో పోలాండ్‌తో సమానంగా ఉంది. ప్రధానంగా వెండి దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భాగం. దేశంలో అతిపెద్ద వెండి ఉత్పత్తి కేంద్రమైన డుకాట్ గని వంటి పెద్ద గనులు ఇక్కడ ఉన్నాయి. భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రపంచ వెండి మార్కెట్‌లో ఆ దేశం బలమైన స్థానాన్ని కలిగి ఉంది. చిలీ 1,200 మెట్రిక్ టన్నులు.. రాగి ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన చిలీ, ఉప ఉత్పత్తిగా దేశంలో సమర్థవంతమైన మైనింగ్ కార్యకలాపాలు, బంగారం, రాగి, సీసం, జింక్ తవ్వకాల నుండి ఉప ఉత్పత్తిగా గణనీయమైన మొత్తంలో వెండి ఉండటం వల్ల ఆస్ట్రేలియా ఈ జాబితాలో చేర్చబడింది. కజకిస్తాన్ 1,000 మెట్రిక్ టన్నులు.. ఈ దేశంలోని మధ్య, తూర్పు ప్రాంతాలలో ఆధునికీకరించిన మైనింగ్ పద్ధతులను ఉపయోగించి వెండిని గణనీయమైన పరిమాణంలో తవ్వుతారు, దేశం దాని వెండి ఉత్పత్తిని క్రమంగా పెంచుతోంది.

# పనికిరాడనోడిని నెత్తిన తెచ్చిపెట్టుకున్నారు కట్ చేస్తే టీ20ల్లోనే వరస్ట్ ఫెలోగా రికార్డ్




గిల్ ప్రదర్శన గురించి చర్చించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే, అతను పరుగుల వర్షం కురిపిస్తూనే ఉంటాడు. కానీ, పొట్టి ఫార్మాట్‌లో మాత్రం తీవ్రంగా విఫలమవుతూనే ఉన్నాడు. ఈ పర్యటనలో అతను 3 మ్యాచ్‌ల్లో కేవలం 57 పరుగులు మాత్రమే చేశాడు. ఇది టీ20 జట్టులో అతని ఎంపిక, ఓపెనర్‌గా అతని స్థానం గురించి ప్రశ్నలను లేవనెత్తుతోంది. భారత్–ఆస్ట్రేలియా టీ20 సిరీస్ ఇప్పటివరకు ఉత్కంఠభరితంగా సాగింది. 3 మ్యాచ్‌ల తర్వాత సిరీస్ 1–1తో సమంగా నిలిచింది. రెండు జట్లలోని కొంతమం ది ఆటగాళ్ల ప్రదర్శన అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే, టీమిండియా తరపున ఓపెనర్ శుభ్‌మాన్ గిల్ నిరంతరంగా విఫలమవుతూనే ఉన్నాడు. గిల్ ప్రదర్శన గురించి చర్చించడం లేదు. ఎందుకంటే, అతను పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. కానీ, అతని ఈ పేలవ బ్యాటింగ్ కారణంగా.. ఈ పర్యటనలో అతను మూడు మ్యాచ్‌ల్లో కేవలం 57 పరుగులు మాత్రమే చేశాడు. ఇది టీ20 జట్టులో అతని ఎంపిక, ఓపెనర్‌గా అతని స్థానం గురించి ప్రశ్నలను లేవనెత్తుతోంది. వింటేజ్‌లోనూ పవర్ తగ్గని 'ఓజీ' బ్యాటర్2025 ఆసియా కప్ సందర్భంగా శుభ్‌మాన్ గిల్ జట్టు ఓపెనింగ్ బ్యాట్స్‌మన్‌గా ఎంపికయ్యాడు. కానీ, అప్పటి నుంచి అతని బ్యాటింగ్ పేలవంగా ఉంది. ఒక్క హాఫ్ సెంచరీ కూడా సాధించలేకపోయాడు. గత మూడు సంవత్సరాలలో అతను భారతదేశపు చెత్త టీ20 ఓపెనర్ అని గణాంకాలు సూచిస్తున్నాయిగిల్ 30 ఇన్నింగ్స్‌లలో సగటున 28.73, 141.20 స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. జనవరి 2023 తర్వాత భారత టీ20 ఓపెనర్లలో ఇది అత్యధికం. ఈ కాలంలో అతను 747 పరుగులు చేశాడు. కేవలం మూడు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ మాత్రమే చేశాడు. ఈ కాలంలో సగటు, స్ట్రైక్ రేట్ పరంగా గిల్ ఐదవ స్థానంలో ఉన్నాడు. ఇతర యాక్టివ్ ఇండియన్ ఓపెనర్లు అభిషేక్ శర్మ (39, 196.55), సంజు శాంసన్ (34.75, 182.89), యశస్వి జైస్వాల్ (36.15, 164.31), రుతురాజ్ గైక్వాడ్ (60.83, 147.17) కంటే వెనుకబడి ఉన్నాడు.

# మళ్లీ హారర్ హంగామా కాంచన 4 రైట్స్ ధర ఓ రేంజ్‌లోనే!





హారర్ కామెడీ సినిమాలకు కొత్త జోరు తెచ్చిన రాఘవ లారెన్స్ మరోసారి తన సూపర్‌హిట్ ఫ్రాంచైజీ 'కాంచన'తో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవుతున్నాడు. హీరోగానే కాకుండా దర్శకుడిగా కూడా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించిన లారెన్స్, ఇప్పుడు 'కాంచన 4' ని అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కిస్తున్నాడు. 'ముని'తో మొదలైన ఈ హారర్ సిరీస్ ఇప్పటివరకు మూడు భాగాలు విడుదలై బాక్సాఫీస్ వద్ద ఘనవిజయం సాధించాయి. ఇప్పుడు నాలుగో భాగం సెట్స్‌పైకి వెళ్లి షూటింగ్ ప్రారంభమైంది. ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ నోరా ఫతేహీ కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా ద్వారా నోరా తమిళ్ చిత్ర పరిశ్రమలో అడుగు పెడుతోంది.ఈసారి లారెన్స్ దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెట్‌తో 'కాంచన 4'ను తెరకెక్కిస్తున్నాడు. మొదటి మూడు భాగాలతో పోలిస్తే విజువల్స్, టెక్నికల్ స్టాండర్డ్స్, స్కేల్ అన్నీ మరింత గ్రాండ్‌గా ఉండనున్నాయి. ఈ సినిమా పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో రూపొందుతోంది.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సాటిలైట్, డిజిటల్ రైట్స్ రికార్డు స్థాయిలో అమ్ముడయ్యాయి. సమాచారం ప్రకారం, డిజిటల్ రైట్స్ రూ.60 కోట్లు, శాటిలైట్ రైట్స్ రూ.50 కోట్లుకి విక్రయమయ్యాయి. ఈ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫార్మ్ సన్ నెక్స్ట్ సొంతం చేసుకున్నట్లు చెన్నై సినీ వర్గాలు వెల్లడించాయి. అంటే, సినిమా థియేటర్లకు రాకముందే మేకర్స్ దాదాపు బడ్జెట్ మొత్తాన్ని నాన్–థియేట్రికల్ రైట్స్ ద్వారా తిరిగి సాధించేశారు.సినిమా విడుదలైన ఎనిమిది వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ అవ్వనున్నట్టు సమాచారం. అంతేకాక, హిందీ వెర్షన్‌ను భారీ స్థాయిలో రిలీజ్ చేసేందుకు కూడా టీమ్ ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కథ వివరాలు గోప్యంగా ఉంచినప్పటికీ, 'కాంచన 4'లో మునుపటి భాగాల కంటే ఎక్కువ హారర్, కామె డీ,ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని టాక్. లారెన్స్ కూడా ఈ సినిమా ద్వారా వచ్చే రెమ్యునరేషన్‌తో తన మొదటి ఇంటిని పాఠశాలగా మారుస్తానని తెలిపారు. సక్సెస్‌ఫుల్ హారర్ ఫ్రాంచైజీగా పేరుగాంచిన 'కాంచన' సిరీస్‌లో భాగంగా వస్తున్న 'కాంచన 4'పై భారీ అంచనాలు నెలకొన్నాయి. లారెన్స్ హారర్ మ్యాజిక్ మరోసారి రిపీట్ అవుతుందో లేదో చూడాలి!

# పెద్ది నుంచి మెగా మాస్ అప్‌డేట్




మెగా అభిమానుల కోసం 'పెద్ది' మూవీ టీమ్ మాంచి మాస్ ట్రీట్ అందించింది. రామ్ చరణ్ హీరోగా వస్తున్న ఈ పాన్ ఇండియా చిత్రంలో తొలి పాట 'చికిరి' రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. నవంబర్ 7న ఈ సాంగ్ విడుదల కానుందని చిత్రబృందం అధికారికంగా వెల్లడించింది. పాట ప్రోమోను కూడా రిలీజ్ చేశారు. అందులో రామ్ చరణ్ వేసిన హుక్ స్టెప్ చూసి అభిమానులు పులకరించిపోయారు.. సింపుల్ అవుట్‌ఫిట్‌లో, షర్ట్, ప్యాంట్, మెడలో కర్చీఫ్ కట్టుకొని కొండ అంచున నిలబడి వేసిన స్టెప్ ఇప్పుడు సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతోంది.'చికిరి చికిరి ట్యూన్ కంటే ఆ హుక్ స్టెప్‌లో చరణ్ చూపిన గ్రేస్, ఎనర్జీ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అభిమానులు "బాసూ చరణ్ డ్యాన్సులో ఏంటి ఆ గ్రేస్!" అంటూ సోషల్ మీడియాలో ఫుల్ జోష్‌లో రియాక్షన్లు ఇస్తున్నారు. ఈ స్టెప్‌ను చూసిన అభిమానులు ఊహాశక్తిని ఉపయోగించి, ఏఐ టెక్నాలజీ ద్వారా మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూడా అదే హుక్ స్టెప్ వేస్తున్నట్లుగా ఒక వీడియో సృష్టించారు. ఆ వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వైరల్ అవుతోంది. ఇక సినిమా విషయానికి వస్తే..రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తున్న ఈ భారీ చిత్రానికి 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వృద్ధి సినిమాస్ పతాకంపై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు.సినిమాకు సంగీతం అందిస్తున్నది ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్. ఇందులో శివరాజ్ కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. 'పెద్ది' చిత్రం రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మార్చి 27, 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. 'చికిరి' సాంగ్ రాబోతుండటంతో సోషల్ మీడియా ఇప్పటికే హీటెక్కింది చరణ్ మాస్ డ్యాన్స్ మళ్లీ రికార్డులు సృష్టించేలా ఉందనే అంచనాలు ఉన్నాయి!

# అందాలతో గత్తర లేపుతున్న అనసూయ



బుల్లితెర బ్యూటీ అనసూయ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా చీరలో తన అందంతో గత్తరలేపుతుంది. మెరూన్ కలర్ చీరలో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ఈ ఫొటోస్ ఈ అమ్మడు తన ఇన్ స్టాలో షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ యాంకర్‌గా బుల్లితెరపైకి అడుగు పెట్టి ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, అందరిచే ప్రశంసలు అందుకుంది. జబర్దస్త్ షో ద్వారా మంచి పాపులారిటీ సంపాదించుకొని, సిల్వర్ స్క్రీన్ పై సందడి చేస్తుంది.అందాల ముద్దుగుమ్మ అనసూయ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ బ్యూటీ యాంకర్‌గా బుల్లితెరపైకి అడుగు పెట్టి ప్రస్తుతం పాన్ ఇండియా సినిమాల్లో కీలక పాత్రల్లో నటిస్తూ, అందరిచే ప్రశంసలు అందుకుంది. జబర్దస్త్ షో ద్వారా మంచి పాపులారిటీ సంపాదించుకొని, సిల్వర్ స్క్రీన్ పై సందడి చేస్తుంది.యాంకర్ అనసూయ అందం గురించి ఎంత పొగిడినా తక్కవే. ఈ బ్యూటీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ఇక జబర్దస్త్‌లో సందడి చేసిన ఈ చిన్నది సోగ్గాడే చిన్నినాయనతో సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చింది.యాంకర్ అనసూయ అందం గురించి ఎంత పొగిడినా తక్కవే. ఈ బ్యూటీ అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన గ్లామర్‌తో అందరినీ ఆకట్టుకుంటుంది. ఇక జబర్దస్త్‌లో సందడి చేసిన ఈ చిన్నది సోగ్గాడే చిన్నినాయనతో సిల్వర్ స్క్రీన్ పైకి ఎంట్రీ ఇచ్చింది.ఈ మూవీలో చిన్న రోల్ లో కనిపించి, తన అందం, నటనతో అందరినీ ఆకట్టుకుంది. దీంతో ఏకంగా రామ్ చరణ్ సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది. ఈ బ్యూటీ సుకుమార్, రామ్ చరణ్ కాంబోలో వచ్చిన, రంగస్థలం సినిమాలో నటించి, రంగమ్మత్తగా తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.ఈ మూవీలో చిన్న రోల్ లో కనిపించి, తన అందం, నటనతో అందరినీ ఆకట్టుకుంది. దీంతో ఏకంగా రామ్ చరణ్ సినిమాలోనే ఛాన్స్ కొట్టేసింది. ఈ బ్యూటీ సుకుమార్, రామ్ చరణ్ కాంబోలో వచ్చిన, రంగస్థలం సినిమాలో నటించి, రంగమ్మత్తగా తన నటనతో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంది.అంతే కాకుండా ఈ మూవీలో రంగమ్మత్త పాత్రకు అనేక అవార్డ్స్ కూడా అందుకుంది. ఇక తర్వాత పుష్ప, పుష్ప2 వంటి భారీ చిత్రాలే కాకుండా చాలా సినిమాల్లో నటించి, మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి, మెప్పించి, ప్రస్తుతం ఈ బ్యూటీ పలు షోలకు జడ్జ్‌గా వ్యవహరిస్తుంది.అంతే కాకుండా ఈ మూవీలో రంగమ్మత్త పాత్రకు అనేక అవార్డ్స్ కూడా అందుకుంది. ఇక తర్వాత పుష్ప, పుష్ప2 వంటి భారీ చిత్రాలే కాకుండా చాలా సినిమాల్లో నటించి, మంచి ఫేమ్ సంపాదించుకుంది. చాలా సినిమాల్లో కీలక పాత్రల్లో నటించి, మెప్పించి, ప్రస్తుతం ఈ బ్యూటీ పలు షోలకు జడ్జ్‌గా వ్యవహరిస్తుంది.ఇక ఎప్పుడూ సోసల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, మెరూన్ కలర్ చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఇక ఎప్పుడూ సోసల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ ముద్దుగుమ్మ తాజాగా, మెరూన్ కలర్ చీరలో తన అంద చందాలతో అందరినీ ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

# క్యూట్ క్యూట్‌గా అందరినీ ఆకట్టుకుంటున్న రష్మిక



అందాల ముద్దుగుమ్మ రష్మిక మందన్న గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ బ్యూటీ తన క్యూట్‌నెస్‌తో ప్రతి ఒక్కరినీ ఆకట్టుకుంటుంది. తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా చుడీదార్‌లో ఉన్న క్యూట్ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.అందాల చిన్నది క్యూట్ బ్యూటీ రష్మిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నేషనల్ క్రష్‌గా ఈ బ్యూటీ తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ స్టార్ హీరోలకు సైతం గట్టి పోటీని ఇస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్యూట్ ఫొటోస్ షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ సందడి చేస్తున్నాయి.అందాల చిన్నది క్యూట్ బ్యూటీ రష్మిక గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. నేషనల్ క్రష్‌గా ఈ బ్యూటీ తన కంటూ ఓ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. వరసగా సినిమాలు చేస్తూ స్టార్ హీరోలకు సైతం గట్టి పోటీని ఇస్తుంది. తాజాగా ఈ ముద్దుగుమ్మ కొన్ని క్యూట్ ఫొటోస్ షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ సందడి చేస్తున్నాయి.ఛలో సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన ఈ బ్యూటీ త్వరలో దిగర్ల్ ఫ్రెండ్ మూవీతో అభిమానుల ముందుకు రానుంది. దీంతో ఈ బ్యూటీ వరసగా మూవీ ప్రమోషన్స్ లో సందడి చేస్తుంది.ఛలో సినిమాతో తెలుగు చిత్ర పరిశ్రమకు పరిచయమైన ఈ బ్యూటీ త్వరలో దిగర్ల్ ఫ్రెండ్ మూవీతో అభిమానుల ముందుకు రానుంది. దీంతో ఈ బ్యూటీ వరసగా మూవీ ప్రమోషన్స్ లో సందడి చేస్తుంది.ఛలో సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక అనతి కాలంలో తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఛలో తర్వాత గీతా గోవిదం మూవీలో నటించి స్టార్ హీరోయిన్‌లో సత్తా చాటింది. తర్వాత వరసగా స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసింది ఈబ్యూటీ.ఛలో సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రష్మిక అనతి కాలంలో తనకంటూ మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఛలో తర్వాత గీతా గోవిదం మూవీలో నటించి స్టార్ హీరోయిన్‌లో సత్తా చాటింది. తర్వాత వరసగా స్టార్ హీరోల సరసన ఛాన్స్‌లు కొట్టేసింది ఈబ్యూటీ.చాలా తక్కువ సమయంలోనే టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా దూసకెళ్తుంది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్‌లో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాలన్నీ చాలా వరకు భారీ ప్రాజెక్ట్సనే.చాలా తక్కువ సమయంలోనే టాలీవుడ్ క్రేజీ హీరోయిన్‌గా దూసకెళ్తుంది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్‌లో భారీ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఈ మూవీ తర్వాత ఈ ముద్దుగుమ్మ చేసిన సినిమాలన్నీ చాలా వరకు భారీ ప్రాజెక్ట్సనే.రష్మిక వరసగా సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటుంది. యానిమల్ ,ఛావా, పుష్ప, పుష్ప2, కుబేర, ఇలా చాలా సినిమాల్లో నటించి తన కంటూ ఈ ముద్దుగుమ్మ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ పంజాబీ డ్రెస్‌లో తన అందంతో అందరినీ కట్టిపడేస్తుంది.రష్మిక వరసగా సినిమాలు చేస్తూ బ్లాక్ బస్టర్ హిట్స్ అందుకుంటుంది. యానిమల్ ,ఛావా, పుష్ప, పుష్ప2, కుబేర, ఇలా చాలా సినిమాల్లో నటించి తన కంటూ ఈ ముద్దుగుమ్మ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ బ్యూటీ పంజాబీ డ్రెస్‌లో తన అందంతో అందరినీ కట్టిపడేస్తుంది.

# సీక్రెట్ టాస్క్‌లతో హౌస్‌లో హడావిడి



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9లో ఈ వారం సీక్రెట్ టాస్క్‌ల సంఖ్య పెరగడంతో హౌస్‌లో అల్లకల్లోలం నెలకొంది. హౌస్‌లో ఎవరు రెబల్స్ అనే విషయం గుర్తించలేక మిగతా కంటెస్టెంట్స్ తలలు పట్టుకుంటున్నారు. ఈ వారం దివ్య, సుమన్ శెట్టి రెబల్స్‌గా వ్యవహరిస్తుండగా, వీరి టాస్క్‌లు హౌస్ వాతావరణాన్ని కాస్త హీటెక్కించాయి. మంగళవారం ఎపిసోడ్‌లో దివ్య, సుమన్ ఇద్దరూ కిచెన్‌లో ఉన్న పాల ప్యాకెట్స్‌ని ఎవరికీ తెలియకుండా దాచిపెట్టారు. బుధవారం ఉదయం రేషన్ మేనేజర్ రీతూ పాలు మిస్సింగ్ అయినట్టు గుర్తించడంతో హౌస్‌లో కాసేపు గందరగోళం నెలకొంది.కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న గౌరవ్ సమయానికి ఆమ్లెట్ ఇవ్వలేదని కెప్టెన్ దివ్య, రీతూ ఫైర్ అయ్యారు. గౌరవ్ మాత్రం "స్నానం చేసి రావడం వల్ల కేవలం ఐదు నిమిషాలు లేట్ అయ్యాను" అని చెప్పాడు. కానీ దివ్య, రీతూ అతని వివరణను పట్టించుకోకుండా "ఇకపై కుకింగ్ డిపార్ట్‌మెంట్‌లో ఉండకు" అని నిర్ణయించారు. దీనిపై గౌరవ్ ..రీతూ, దివ్యలకి కౌంటర్ ఇస్తూ "పాలు పోయినా కూడా నన్ను అంటారు ఎందుకు? నేను 24 గంటలు కిచెన్‌లో ఉండలేను. నేను నీ సర్వెంట్ కాదు" అంటూ విరుచుకుపడ్డాడు. హౌస్‌లో ఈ వాగ్వాదం చర్చనీయాంశమైంది.పాలు దాచిన దివ్య మహానటిలా నటించి ఏమీ తెలియనట్టు వ్యవహరించింది. ఆమె టాస్క్‌ను విజయవంతంగా పూర్తి చేయడంతో బిగ్ బాస్ ఫోన్‌లో సీక్రెట్‌గా అభినందించారు. హౌస్ సభ్యులు మాత్రం డిమాన్ లేదా సంజన రెబల్స్ అయి ఉండొచ్చని గెస్ చేస్తూ పొరబడ్డారు.తరువాత బిగ్ బాస్ ఇచ్చిన కొత్త టాస్క్‌లో పింక్, ఆరెంజ్, బ్లూ టీంలు పోటీ పడ్డాయి. చీకటిగా ఉన్న యాక్టివిటీ ఏరియాలో వస్తువులను టచ్ చేసి, స్మెల్ చేసి వాటి పేర్లు చెప్పాలి. భయపెట్టడానికి అక్కడ గోస్ట్ ఎఫెక్ట్స్ కూడా ఉంచారు. చివరికి ఆరెంజ్ టీం విజేతగా నిలిచింది. మొత్తానికి బుధవారం ఎపిసోడ్ మాత్రం ప్రేక్షకులని రంజింపజేసింది అనే చెప్పాలి. బిగ్ బాస్ హౌస్ ఈ వారం సీక్రెట్ టాస్క్‌లతో హీట్ అవుతోంది. రెబల్స్ ఎవరో తెలుసుకునే క్రమంలో కంటెస్టెంట్స్ మధ్య మరిన్ని ఘర్షణలు జరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

# అన్ని ఎమోషన్స్ కుదిరిన సినిమా బిగ్ స్క్రీన్ మీద చూడదగ్గ మూవీ




నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్–ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోధ్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో సుధీర్ బాబు అరోరా విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.తండ్రి తోపు హీరో.. కూతురు మాత్రం మూడు సినిమాలకే కనిపించకుండా పోయింది.. ఆమె ఎవరంటేజటాధర కథ ఫస్ట్ టైం మీ దగ్గరికి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యారు అన్న ప్రశ్నకు సుధీర్ బాబుసమాధానం ఇస్తూ.. చిన్నప్పుడు మనం జానపద, చందమామ కథలు వినుంటాం.' బ్యాంకులో లేని సమయంలో ధనాన్ని భూమిలో పాతి ఒక బంధనం వేసి దానికి ఒక పిశాచి కాపలాగా ఉంటుంది' అని ప్రచారంలో ఒక కథ ఉండేది. ఈ కథకు అలాంటి ఒక జానపదం ఆధారం. అలాంటి కథని ప్రజెంట్ టైంలోకి వచ్చి తీసుకొచ్చి చాలా ఇంట్రెస్టింగ్గా ప్రజెంట్ చేశారు అని చెప్పారు సుధీర్ బాబు.నలుగురు అమ్మాయిలు, ఇద్దరు అబ్బాయిలు..!! బాబోయ్..ఒంటరిగా చూడకూడని సినిమా.. ఏకంగా మూడు ఓటీటీలో..అలాగే సినిమాలో డిఫరెంట్ ప్లేయర్స్ ఉంటాయి. బాలీవుడ్ స్త్రీ సినిమా వచ్చింది. నిజానికి అది మన సౌత్ ఇండియాలో 'ఓ స్త్రీ రేపు రా' అన్న జానపదంలాంటి కథ. ఈ కథ విన్నప్పుడు కూడా నాకు ఇంట్రస్టింగ్ గా అనిపించింది. బిగ్ స్క్రీన్ మీద చూడదగ్గ కథ అనిపించింది. ఘోస్ట్ హంటింగ్, ఫ్యామిలీ ఎమోషన్, డివోషనల్, శివుడు గురించి కథలు. ఇలా చాలా లేయర్స్ వున్నాయి. అరుణాచల ప్రస్తావన కూడా వుంది. సినిమాలో ఉన్న కాన్ఫ్లిక్ట్ కి కి మన పురాణాల్లో ఉన్న కొన్ని కథలు సొల్యూషన్ గా ఈ కథను చేయడం జరిగింది.ఈ సినిమా చేయడానికి ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ నాకు చాలా ఎక్సైట్ చేసింది. యాక్షన్, ఫ్యామిలీ, మైథలాజి అన్ని ఎమోషన్స్ కుదిరిన సినిమా ఇది అని చెప్పుకొచ్చారు సుధీర్ బాబు.. అలాగే సోనాక్షి చాలా అద్భుతమైన నటి. తన లుక్స్ సౌత్ ఇండియన్ లాగే ఉంటాయి. తన నటన అందరినీ ఆకట్టుకుంటుంది. ధనపిశాచి క్యారెక్టర్ కి చాలా వాల్యు యాడ్ చేశారు అని అన్నారు సుధీర్ బాబు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com